
అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 26-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 8 సంచిక : 332 | Published from Karimnagar , Rangareddy, Hyderabad, Khammam | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50

మువ్వన్నెల కాంతులు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా చార్మినార్‌కు వెలుగులు

సర్కారు బడుల్లో జోష్

కరోనా తర్వాత ప్రభుత్వ స్కూళ్లకు పిల్లలు

- దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇవే పరిస్థితులు
- 2022లో నమోదు 72.9 శాతానికి పెరుగుదల : నివేదిక

కరోనా తర్వాత పేద,మధ్యతరగతి బతుకులు చెల్లాచెదురయ్యాయి. ఉపాధికి దూరమై..పనికోసం తంటాలు పడేస్థితికి చేరుకున్నాయి. తమ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించి...అప్పో సొప్పో చేసి ప్రయివేటు బడులకు పంపేవారు. కానీ ఇపుడు వారి చదువు కోసం పైసల్లేక ..ప్రభుత్వ బడులకు పంపక తప్పటంలేదు. ఇదే ప్రథమ్ సర్వేలో వెల్లడైంది.



న్యూఢిల్లీ : భారత్‌లో కరోనా మహమ్మారి రాక తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా గ్రామీణ భారతంలో ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక్కడ అనేక మంది చిన్నారులు ప్రయివేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడులకు మారారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఇవే పరిస్థితులు కనిపించాయి. 17వ దేశవ్యాప్త వార్షిక విద్యాస్థితి (ఏఎస్ఈఆర్) నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. దేశవ్యాప్తంగా 616 జిల్లాల్లోని దాదాపు ఏడు లక్షల మంది చిన్నారులను కవర్ చేస్తూ ఈ నివేదికను రూపొందించారు. ఈ సర్వేను ప్రథమ్ ఎన్జీవో నిర్వహించింది. ఈ నివేదిక సమాచారం ...5లో

జేఎన్‌యూలో రణరంగం

విద్యార్థులపై రాళ్లు..గాజు ముక్కలతో హిందూత్వ మూకల దాడి

- బీబీసీ డాక్యుమెంటరీ ప్రదర్శన అడ్డుకునేందుకు రాత్రంగా కరెంట్ కట్..
- జామియా మిలియాలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు అరెస్టు



న్యూఢిల్లీ : గుజరాత్ 2002నాటి అల్లర్లపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీ ప్రదర్శించకుండా మోడీ సర్కార్ అణచివేత చర్యలకు దిగుతోంది. వివిధ వర్సిటీల్లో ఈ డాక్యుమెంటరీ ప్రదర్శనలను జీర్ణించుకోలేకపోతోంది. మంగళవారం రాత్రి ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో డాక్యుమెంటరీ చూస్తున్న వందలాది మంది విద్యార్థులపైకి రాళ్లు, గాజు ముక్కలతో దాడి జరిగింది. ఏబీవీపీ కార్యకర్తలు ఈదాడికి తెగబడ్డారని ఆరోపణలు వెలువడ్డాయి. బుధవారం ఢిల్లీ జామియా మిలియా వర్సిటీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన డాక్యుమెంటరీ ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో డాక్యుమెంటరీ ప్రదర్శన చేపట్టగా, డాక్యుమెంటరీ ప్రసారమవుతుండగా...మధ్యలో పోలీసులు రంగంలోకి దిగి కార్యక్రమాన్ని నిలిపివేశారు

మంగళవారం రాత్రి డాక్యుమెంటరీ ప్రదర్శనకు జేఎన్‌యూ విద్యార్థి సంఘం పిలుపునివ్వగా, ఈ కార్యక్రమాన్ని రద్దు చేసుకోవాలని వర్సిటీ యాజమాన్యం, పోలీసులు బెదిరింపులకు దిగారు. ప్రదర్శన ముగిసిన తర్వాత రాత్రి 10.40 గంటల సమయంలో కమ్యూనిటీ సెంటర్ వద్ద గుమికూడిన విద్యార్థులపై రాళ్లదాడి జరిగింది. హాజరైనవారి పైకి పగిలిన అద్దాల్ని విసిరేశారని మీడియాలో వార్తా కథనాలు ప్రసారమయ్యాయి. వర్సిటీ యాజమాన్యం మంగళవారం రాత్రంతా విద్యుత్ సరఫరాను నిలిపివేసింది. ప్రధాన గేట్లతో సహా అనేక చోట్ల దారుల్ని పోలీసులు మూసేశారు. అయినప్పటికీ వర్సిటీలో క్యాంపస్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన డాక్యుమెంటరీ ప్రదర్శనకు వందలాది మంది విద్యార్థులు హాజరుకావటం విశేషం.

తమ మొబైల్ ఫోన్లలో, ల్యాప్‌ట్యాప్స్‌లో డాక్యుమెంటరీని విద్యార్థులంతా చూశారు. డాక్యుమెంటరీ ప్రదర్శనకు ముందు జేఎన్‌యూఎస్‌యూ అధ్యక్షురాలు ఆయిషీ ఘోష్ ప్రసంగించారు. "డాక్యుమెంటరీ ...5లో

పద్మపురస్కారాల ప్రకటన

- బి. రామకృష్ణారెడ్డి, చినజీయర్, కీరవాణి తో పాటు మరో 9 మందికి అవార్డులు



- మొత్తం 106 పురస్కారాలు..
  91 మందికి పద్మశ్రీ పురస్కారాలు
- ఆరు పద్మ విభూషణ్, 9 పద్మ భూషణ్
  25 పద్మశ్రీ అవార్డుల గ్రహీతల జాబితా విడుదల

వివరాలు 2లో..

పౌష్టికాహారంలో కామారెడ్డి వెనుకబాటు

అర్థగణాంకశాఖ నివేదికలో వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న కార్యక్రమాలు, పథకాలను బలోపేతం చేస్తూ కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నది. ఈ కార్యక్రమాలు, పథకాలు ఇస్తున్న ఫలితాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ వాటిని మెరుగుపరుస్తున్నది. ఈ నేపథ్యంలో గతేడాది జిల్లాల వారీగా ఆయా కార్యక్రమాల అమలు, పథకాల నుంచి లబ్దిపొందిన వారికి సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో 19,79,139 మంది పిల్లలుండగా అందులో 1,20,447 మంది (6.09 శాతం) పౌష్టికాహార ...5లో

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా

ఎమ్మెల్యే వేధిస్తున్నారంటూ కన్నీరు

- ఈనెల 23న చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా కౌన్సిలర్ల సంతకాలు



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి తన పదవికి రాజీనామా చేశారు. కౌన్సిలర్లను అడ్డుపెట్టుకుని తనను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వేధిస్తున్నారంటూ ...5లో

నారా లోకేశ్ యువగళం

పాదయాత్ర కోలాహలం

- జూబ్లీహిల్స్ నుంచి ఎన్టీఆర్ ఘాట్ వరకు బైక్ ర్యాలీ



నవతెలంగాణ - హైదరాబాద్

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ "యువగళం" పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టనున్న 400 రోజులు, 4,000 కి.మీ.ల పాదయాత్రకు హైదరాబాద్ నుంచి బుధవారం బయలుదేరారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసం వద్ద, టీడీపీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద, ఎన్టీఆర్ ఘాట్ పరిసరాల్లో కోలాహలం నెలకొంది. కాగా నారా లోకేశ్ ఇంటి నుంచి ఎన్టీఆర్ ఘాట్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు టీటీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నేతత్వంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీని నిర్వహించారు. తప్పెట్ల మోతలు, టపాసులు, జానపద కోలాటాలతో సందడిగా బైక్ ర్యాలీ చేశారు. లోకేశ్ తన నివాసం వద్ద హాజరైన నాయకులు, కార్యకర్తలతో కరచాలనం ...5లో

నవతెలంగాణ

ఇల్లు వాకిలి లేదని పెద్దోనికి పిల్లనిస్తలేరాయే..

'మన పెద్దోని పెండ్లి ఎప్పుడు చేద్దాం.. చిన్న కొడుకులిద్దరికీ పెండ్లి వయసు వచ్చింది. పెద్దోని పెండ్లి కాకపోతే పరువు పోతుంది. పైసలు రాకపోయే.. ఉన్న ఇల్లు నీళ్లల్లో మునిగిపోతుంది. కొత్త ఇల్లు ఎప్పుడు కట్టుకోవాలి. పిల్లగాడు నచ్చినా ఇల్లు లేదని పిల్లని ఇస్తలేరు. 50 రోజుల పైన దీక్షలు చేసినా.. 48 గంటలు కలెక్టరేట్ దగ్గర ధర్నా చేసినా నష్టపరిహారం రాకపోయే.. పిల్లలు ఆగమవుతున్నరు.. ఆటో నడిపితే ఇల్లు గడవదాయే.. మనలాగా.. ఊళ్లో ఎంతమంది బాధ పడుతున్నారో.. ఉన్న ఇల్లును తీసుకుంటామని అధికారులు నోటీసులు ఇచ్చే.." అంటూ భార్యతో మాట్లాడుతూ నెత్తీనోరూ కొట్టుకున్న బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసిత రైతు తెల్లవారేసరికి గుండెపోటుతో ప్రాణం విడిచాడు.

బస్వాపురం నిర్వాసిత రైతు ఆవేదన

- తెల్లాసరికే గుండెపోటుతో మృతి
- అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమంటూ రైతుల రాస్తారోకో
- భువనగిరి మండలం బీఎన్‌తిమ్మాపురంలో ఘటన



నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రిభువనగిరి జిల్లా బస్వాపురం రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న బీఎన్‌తిమ్మాపురం గ్రామ నిర్వాసితుడు బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. ప్రాజెక్టులో సర్వం కోల్పోతున్నా.. ప్రభుత్వం నష్టపరిహారం పూర్తి స్థాయిలో ఇవ్వకపోవడంతో నిర్వాసితులు నెలరోజులకుపైగా ఆందోళనలు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలోనే కలెక్టరేట్ ఎదుట మహాధర్నా కూడా చేశారు. అయితే, నష్టపరిహారం రాకపోగా.. అధికారుల ఒత్తిడి భరించలేక మనోవేదనకు గురై రైతు గుండెపోటతో ప్రాణం కోల్పోయాడు. కుటుంబసభ్యులు, నిర్వాసితులు తెలిపిన వివరాల ప్రకారం..

భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన జూపల్లి నరసింహ(48)కు ఎకరం పొలం ఉంది. బస్వాపురం రిజర్వాయర్‌లో భూమిని కోల్పోతున్నాడు. అందులో అర ఎకరానికి నష్టపరిహారం డబ్బులు వచ్చాయి. మరో అర ఎకరం ప్రభుత్వ భూమి కావడంతో డబ్బులు ఇవ్వడం లేదు. పెళ్లీడుకొచ్చిన ముగ్గురిలో పెద్దవానికి పెండ్లి చేద్దామంటే ఇల్లు.. వాకిలి లేదని వచ్చిన సంబంధాలు తిరిగి వెళ్లిపోతున్నాయి. అరకొరగా వచ్చిన డబ్బులతో ఇల్లు కట్టుకుందామంటే నేటికీ స్థలం కేటాయించలేదు. ఈ క్రమంలోనే మంగళవారం ఇల్లు ఖాళీ చేయాలంటూ రెవెన్యూ అధికారులు నోటీసులు అందజేశారు. దాంతో రాత్రి కుటుంబీకులతో మాట్లాడుతూ ఆందోళనకు గురయ్యాడు. బుధవారం ఉదయం నరసింహ గుండెపోటుతో మృతిచెందాడు. రైతుకు భార్య, ముగ్గురు కొడుకులు ఉన్నారు. ఈ విషయంపై రైతు భార్య స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహానికి పోలీసులు పంచనామా చేసి జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

మృతదేహంతో రాస్తారోకో

కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులంతా రైతు మృతదేహాన్ని తీసుకెళ్లి బస్వాపురం రిజర్వాయర్ క్యాంపు కార్యాలయం వద్ద పెట్టారు. అక్కడే ధర్నా నిర్వహించారు. అక్కడ ఎవరూ సరైన సమాధానం చెప్పకపోవడంతో మృతదేహంతో కలెక్టరేట్‌కు బయలుదేరగా.. మధ్యలో పోలీసులు అడ్డుకున్నారు. దాంతో భువనగిరి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని మాస్కుంట గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి వరంగల్ రహదారి వద్ద రాస్తారోకో చేశారు. సుమారు రెండుగంటల పాటు బైటాయించారు. రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకొని వారికి నచ్చజెప్పినా ఒప్పుకోలేదు. ఇరిగేషన్ అధికారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు గ్రామస్తులు, సీపీఐ(ఎం), సీపీఐ నాయకులతో చర్చలు జరిపారు.

రైతు కుటుంబానికి రూ.2 లక్షలు అందిస్తామని తెలిపారు. నిర్వాసితులకు త్వరితగతిన ఇండ్ల స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన గ్రామస్తులు రాస్తారోకో విరమించారు. అందులో భాగంగా లక్ష రూపాయలు నగదు వెంటనే ఇచ్చారు. మరో 10 రోజుల్లో మిగతా లక్ష రూపాయలు ఇస్తామని హామీనిచ్చారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సింగిల్ విండో మాజీ చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి, సర్పంచ్ పిన్నం లత, ఎంపీటీసీ ఉడుత రాధిక ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల అనురాధ నందు, మాజీ ఎంపీటీసీ జిన్న మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, మండల కార్యదర్శి బోల్లేపల్లి కిషన్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, రావుల రాజు, పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం కావాలి

బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం నిర్వాసితు లకు తాత్కాలిక ఉపశమనం కాకుండా శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలి. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి. 250 గజా ల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు, భూమి నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందించాలి. నష్ట పరి హారం అందించే వరకు క్యాంపు కార్యాలయం ఎత్తేయాలి.

వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

పద్మ పురస్కారాల ప్రకటన

న్యూఢిల్లీ : తెలంగాణకు చెందిన బి. రామకృష్ణారెడ్డి (80)కి పద్మశ్రీ అవార్డు వరించింది. సాహిత్యం, విద్య (భాషాశాస్త్రం) విభాగంలో ఆయనకు ఈ అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ అవార్డులను ప్రకటించింది. పురస్కారాలకు ఎంపికైన వారి జాబితాను బుధవారం రాత్రి విడుదల చేసింది. ఆరు పద్మ విభూషణ్, 9 పద్మ భూషణ్, 25 పద్మశ్రీ అవార్డుల గ్రహీతల జాబితాను విడుదల చేసింది. పలు రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులను ఈ అత్యున్నత పురస్కారాలకు ఎంపిక చేసింది. ఈ అవార్డులకు గాను కేంద్ర ప్రభుత్వం గతేడాది మే 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు నామినేషన్లు స్వీకరించింది. కళలు, సాహిత్యం, విద్య, వైద్యం, క్రీడా, సామాజిక, విజ్ఞాన, ఇంజినీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పారిశ్రామిక, తదితర రంగాల్లో విశిష్ట సేవలందించిన వారిని గుర్తించి వారి పురస్కారాలు ప్రకటించింది. ఓఆర్ఎస్‌తో ముందుకు వచ్చిన దిలీప్ మహలనాబిస్‌కు మరణానంతరం మెడిసిన్ (పీడియాట్రిక్స్) విభాగంలో పద్మవిభూషణ్ ను ప్రకటించారు.

గిరిజన, దక్షిణాది భాషలకు అనేక సేవలందించిన తెలంగాణకు చెందిన బి. రామకృష్ణారెడ్డి పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన లింగ్విస్టిక్స్ ప్రొఫెసర్. తన దశాబ్దాల పట్టుదలతో, అతను కువి, మందా, కుయ్ వంటి గిరిజన, దక్షిణాది భాషల పరిరక్షణకు అపారమైన కృషి చేశారు. గిరిజన భాషలను ఇతర భాషలతో కలుపుతూ సాంస్కృతిక వారధిని నిర్మించడం చేశారు. మాండా-ఇంగ్లీష్ డిక్షనరీ, కువి- ఒరియా-ఇంగ్లీష్ డిక్షనరీని రూపొందించారు. అదే సమయంలో ఈ ఉద్దేశంతో ఐదు పుస్తకాలను కూడా రచించారు. ఈ నేపథ్యంలో సాహిత్యం, విద్య (భాషాశాస్త్రం) విభాగంలో ఆయనకు పద్మశ్రీ అవార్డు వరించింది.

ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన సామాజిక సేవకుడు సంకురాత్రి చంద్రశేఖర్ (79) పేద ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలను అందించడానికి తన జీవితాన్ని అంకితం చేశాడు. ఎయిర్ ఇండియా కనిష్క బాంబు దాడిలో ఆయన భార్య, ఇద్దరు పిల్లలను కోల్పోయిన తరువాత, అతని దుఃఖాన్ని సమాజాభివృద్ధికి జీవితకాల నిబద్ధతగా మార్చారు. మూడు లక్షల మందికి పైగా కంటి రోగుల చికిత్సలో సేవలు, 90 శాతం శస్త్రచికిత్సలు ఉచితంగా అందించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన 3,500 మందికి పైగా పిల్లలకు ఉచిత విద్యను అందించారు.

రిపబ్లిక్ డేను నిర్వహించాలి

- పరేడ్‌ను కూడా ఏర్పాటు చేయాలి
- హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గణతంత్ర వేడుకల్ని ఘనంగా, అధికారికంగా, వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇదొక జాతీయ జెండా పండుగనీ, దేశభక్తిని చాటేదని స్పష్టం చేసింది. కరోనా కారణంగా బహిరంగంగా కాకుండా రాజ్‌భవన్‌లో నిర్వహిస్తున్నామన్న ప్రభుత్వ వాదనను తిరస్కరించింది. గతంలో మాదిరిగానే నిర్వహించాలని ఆదేశించింది. పరేడ్ కూడా నిర్వహించాలంది. అయితే, ఎక్కడ నిర్వహించాలనే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. రిపబ్లిక్ డే వేడుకలకు ప్రజలను కూడా అనుమతించాలని సూచించింది. వేడుకలకు ఒక్కరోజే సమయం ఉన్నందున కోర్టు ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని ఏజీని ఆదేశించింది. కేంద్రం ఈ నెల 19న విడుదల చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపీ) గైడ్‌లైన్స్‌ను విధిగా అమలు చేయాలని సూచించింది. ఈ నెల 18న కేంద్రం ఇచ్చిన గైడ్‌లైన్స్ ఢిల్లీలో నిర్వహించే వేడుకలకు చెందినదని గుర్తు చేసింది. ఈ మేరకు జస్టిస్ మాధవీదేవి బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండేండ్ల మాదిరిగా (కరోనా సమయంలో) ఈసారి కూడా రాజ్‌భవన్‌లో రిపబ్లిక్‌డే నిర్వహించేందుకు వీలుగా ప్రభుత్వం ఈ నెల 19న ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను సవాల్ చేస్తూ హైదరాబాద్‌కు చెందిన కె.శ్రీనివాస్ వేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను భోజన విరామ సమయం తర్వాత న్యాయమూర్తి విచారించి ఉత్తర్వులు జారీ చేశారు.

రిపబ్లిక్ డే నిర్వహించేందుకు సాధారణ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి ఎలాంటి ఏర్పాట్లు చేయలేదనే విషయాన్ని పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది సూర్యకిరణ్ రెడ్డి కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ నెల 19న కేంద్రం (నెం22/2023) జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం రిపబ్లిక్‌డే నిర్వహించకపోవడం రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రకటించాలని కోరారు. దేశంలో రిపబ్లిక్‌డే నిర్వహించకుండా ఏ రాష్ట్ర ప్రభుత్వమూ లేదన్నారు. దేశంలోనే తొలిసారి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్ఫూర్తిని పెంపొందింప చేయడమే రిపబ్లిక్‌డే లక్ష్యమనీ, దీన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చడం అన్యాయమన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున రిపబ్లిక్ డే ను నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం సమరయోధులు సాధించిన విజయాల్లో భాగమే రిపబ్లిక్ డే అని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పోలీసులకు, ప్రభుత్వ ఉద్యోగుల సేవల్ని గుర్తించి గవర్నర్ ద్వారా అవార్డులు ఇవ్వడం కూడా జరుగుతూ వచ్చిందన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో ఏటా జరిగే రిపబ్లిక్ డే వేడుకలకు ఎంతోమంది కుటుంబాలతో హాజరవుతారని, ఇదొక వేడుకగా చేస్తారనీ, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఏవిధమైన ఏర్పాట్లు చేయకపోవడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు. రిపబ్లిక్‌డే అంటే హాలిడే కాదనీ, ఇంట్లో కూర్చునే రోజు కాదనీ, జాతీయతను చాటి చెప్పే రోజంటూ సూర్య ముత్తు వర్సెస్ కేరళ కేసులో రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పిందని గుర్తు చేశారు.

మన పూర్వీకులు దేశం కోసం పాటుపడిన తీరుతెన్నులు, ప్రజాస్వామ్య దేశంలో ప్రజల హక్కుల రక్షణకు రాసుకున్న గొప్ప రాజ్యాంగం గురించి నెమరవేసుకోవడం ద్వారా నేటి తరానికి ఆనాటి త్యాగాలను చాటి చెప్పడమే రిపబ్లిక్‌డే ఉద్దేశమని చెప్పారు. పెద్ద సంఖ్యలో స్కూల్ పిల్లలు హాజరయ్యేలా చేసి వారిలో జాతీయ స్ఫూర్తిని పెంపుదలకు కృషి జరిగేదన్నారు.

రిపబ్లిక్‌డేకు హాజరయ్యే వారికి మంచినీళ్లు, ఆహారం వంటికి కూడా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని వివరించారు. ఈ ఏర్పాట్లన్నీ చేసేలా కూడా ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన రిపబ్లిక్‌డే వేడుకల్ని రాజ్‌భవన్‌లో నిర్వహించుకోవాలంటూ గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయడం దారుణమన్నారు. రాష్ట్ర తొలి పౌరురాలికి ఆ విధమైన సమాచారం ఇవ్వడం శోచనీయమన్నారు. ఈ మేరకు పత్రికల్లో వార్తలు చూసి పిటిషనర్ విస్తుపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెరేడ్‌గ్రౌండ్‌లో రిహార్సల్స్ జరిగేవనీ, ఈ ఏడాది మాత్రమే జరగలేదన్నారు. దేశ స్వాతంత్ర్య/గణతంత్ర వేడుకల్లో పిల్లలు పాల్గొనేలా చేయడం ద్వారా జాతీయత ఇనుమడింపజేయడమనే ప్రధాన ఆశయాన్ని నీరుగార్చేలా ప్రభుత్వ తీరు ఉందన్నారు. ప్రభుత్వ చర్య రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలని కోరారు. తుది తీర్పు వెలువరించేలోగా గురువారం రిపబ్లిక్‌డే నిర్వహించేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. లక్షల మందితో సభలు నిర్వహించేప్పుడు కరోనా అడ్డురాలేదన్నారు. రిపబ్లిక్‌డే జరిపేందుకు మాత్రం కరోనాను సాకు చూపడం అన్యాయమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపిస్తూ, కోవిడ్ కారణంగా ఏర్పాట్లు చేయలేదన్నారు. ఇప్పటికిప్పుడు ఏర్పాట్లు చేయాలని ఆదేశిస్తే అందుకు అనుగుణంగా చేసేందుకు సమయం సరిపోదన్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ నిర్వహించేందుకు వీలుగా ప్రభుత్వం తెలియజేసిందని వివరించారు. రాష్ట్రంలో కరోనా ప్రభావం ఉన్నందున ఈ నెల 13న రాజ్‌భవన్‌కు లేఖ రాశామని.. రాజ్‌భవన్‌లోనే వేడుకలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. వెబ్ కాస్టింగ్ విధానంలో జనం చూసేలా ఏర్పాట్లు కూడా చేశామన్నారు.

ఏసీడీ పేరుతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగదు

పోలీస్ లైసెన్సుల పేరుతో వేధింపులు సరికాదు

- సీఎం కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏసీడీ పేరుతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాలను మోపటం, పోలీసు లైసెన్స్ పేరుతో వ్యాపారులను వేధించడం సరికాదని టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. ఆయా నిర్ణయాలను తక్షణం ఉపసంహరించుకోవాలని కోరారు. కేసీఆర్ తొమ్మిదేండ్ల అసమర్థ పాలనలో, అప్పుల భారం, ఆర్థిక సంక్షోభం తప్ప తెలంగాణకు ఒరిగింది శూన్యమనీ, ఆయన కుటుంబ అవినీతి, కమిషన్ల కక్కుర్తితో ప్రభుత్వ సంస్థలు దివాళా తీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలన అసమర్థత ను, వ్యవస్థల పతనాన్ని కప్పిపుచ్చు కోవడానికి విద్యుత్ ఏసీడీ ఛార్జీల పేరుతో ప్రజల నెత్తిన అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. గతంలో అభివృద్ధి ఛార్జీలు, ఎడ్యుకేషన్ సెస్సులు, గ్రీన్ సెస్సుల పేరుతో భారం మోపారని గుర్తుచేశారు. మళ్లీ రెండు నెలల విద్యుత్ బిల్లుల డిపాజిట్ పేరుతో పేదల జేబుకు చిల్లుపెట్టడానికి రంగం సిద్ధం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వైపు కరోనా, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసరాల పెరుగుదలకు తోడు ఉపాధి కరువై, ఉద్యోగాలు కోల్పోయి యువత రోడ్డున పడుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో విద్యుత్ డిపాజిట్ల పేరుతో ప్రభుత్వమే పేద, మధ్య తరగతి వారిపై దోపిడీకి తెగబడటం క్షమించరాని విషయమని పేర్కొన్నారు.

విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి ఎందుకెళ్లాయి?

దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా విద్యుత్ రంగంలో తెలంగాణ ప్రగతి సాధించామన్నది నిజమైతే... విద్యుత్ సంస్థలు రూ.60 వేల కోట్ల నష్టాల్లోకి ఎందుకెళ్లాయి? అని రేవంత్‌ఈ సందర్భంగా సీఎంను ప్రశ్నించారు. విద్యుత్ సంస్థలకు ప్రభుత్వమే రూ.20 వేల కోట్ల మేర బాకాయి పడిందని తెలిపారు. చత్తీస్‌ఘడ్‌తో వెయ్యి మెగా వాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందం లోపభూయిష్టంగా ఉండి ప్రజలపై భారాలకు కారణమవుతున్నదంటూ నిపుణులు హెచ్చరించినా పెడ చెవిన పెట్టారని విమర్శించారు. యాదాద్రి-భద్రాద్రి లాంటి ప్లాంట్ల నిర్మాణంలో వినియోగిస్తున్న కాలం చెల్లిన సాంకేతికతతోనూ భారం తప్ప ప్రయోజనం లేదని స్పష్టం చేశారు. కమిషన్లు, కుంభకోణాల కోసమే ఈ ఒప్పందాలు, కాలం చెల్లిన నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం సొంతంగా నిర్మాణం ప్రారంభించి... పూర్తి చేసిన ఒక్క విద్యుత్ ప్రాజెక్టు కూడా లేదని తెలిపారు. కరోనాతో దెబ్బతిని, అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్న వీధి వ్యాపారులపై పోలీస్ లైసెన్సులను తప్పనిసరి చేస్తూ కనీసం రూ.1,000 నుంచి రూ.15 వేల వరకు ఫీజు చెల్లించాలంటూ హుకూం జారీ చేయడం తగదని పేర్కొన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గిరిజన విద్యార్థులకు మంత్రి సత్యవతి రాథోడ్ అభినందనలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని డీఎస్ఎస భవన్‌లో గ్రూప్-1 మెయిన్స్‌కు సెలెక్ట్ అయిన 123 మంది ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ విద్యార్థులను రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజేంద్రనగర్ స్టడీ సర్కిల్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర ఎస్టీ స్టడీ సెంటర్లలో కోంచింగ్ తీసుకుని మెయిన్స్‌కు సెలెక్ట్ అయిన విద్యార్థులకు మాత్రమే ట్యాబ్‌లు, ప్రతినెల రూ.5 వేలు స్టైఫండ్‌ను ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీసీసీ జీఎమ్ సీతారాంనాయక్, జేడీ సబుజ్వల, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు ముహూర్తం ఖరారు

- మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బీసీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు ముహూర్తాలు ఖరారు చేసినట్టు మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఫిబ్రవరి 5న కొకాపేట్‌లో, 6న ఉప్పల్ భగాయత్‌లో సామూహిక భూమిపూజలు నిర్వహించనున్నట్టు వివరించారు. 16 భవన నిర్మాణాలు ప్రభుత్వ ఆధ్వర్యంలో, 18 బీసీ ఏక సంఘాల సారథ్యంలో నిర్మాణాలు చేపడుతున్నామని బుధవారం 32 బీసీ కుల సంఘాల నేతలతో జరిగిన సమీక్షా సమావేశంలో తెలిపారు. 41 బీసీ ఆత్మగౌరవ భవనాల కోసం ప్రభుత్వం 87.3 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. మార్చి 31వ తేదీ లోగా ఆయా భవనాల శ్లాబుల నిర్మాణం పూర్తి కావాలనీ, లేనిపక్షంలో ప్రభుత్వమే వాటిని తీసుకొని నిర్మిస్తుందని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పన కోసం అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే సంఘాలు నిర్మించుకునే ఆత్మగౌరవ భవనాలకు లైజనింగ్ ఆఫీసర్లను నియమించి సహకారాన్ని అందిస్తామన్నారు. సమావేశ మందిరాలు, కళ్యాణ వేదికలు, హాస్టళ్లు, రిక్రియేషన్ తదితర సకల సదుపాయాలతో నిర్మాణాలు చేపడుతున్నామనీ, దసరా లోపు ఆత్మగౌరవ భవనాలు ప్రారంభమవ్వాలని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్సీ బండాప్రకాశ్, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఎస్ తిరుపతిరావు, మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారీ ఎత్తున ఐపీఎస్‌ల బదిలీలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో భారీ ఎత్తున ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకేసారి 60 మంది వరకు ఐపీఎస్ అధికారులను బదిలీ చేయటం ఇదే మొదటి సారి. బదిలీ అయినవారిలో ఎస్పీ స్థాయి నుంచి ఐజీ స్థాయి అధికారుల వరకు ఉన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించాలి

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలి
- మూసీని ప్రక్షాళన చేయాలి
- ప్రజాసమస్యలపై బీఆర్ఎస్‌తో రాజీపడబోం..: సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-సూర్యాపేట

ఫిబ్రవరి ఒకటి నుంచి కేంద్ర బడ్జెట్, ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతా క్రమంలో బడ్జెట్ కేటాయింపులు చేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన ప్రాంతాలకు బడ్జెట్‌లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సంక్షేమ రంగానికి నిధులు పెంచాలని కోరారు. బడ్జెట్‌లో కేటాయింపులు పెరుగుతున్నాయి తప్ప ఖర్చు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లోనైనా గతేడాది ఖర్చు చేయని నిధులను కలిపి కొత్తగా కేటాయించాలని కోరారు. బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని, ఈ ప్రాజెక్టుకు జాతీయహోదా కల్పించాలని డిమాండ్ చేశారు. మూసీని ప్రక్షాళన చేసి వెంటనే ఆధునీకరణ చేయాలన్నారు. మిర్యాలగూడెం నుంచి సూర్యాపేట మీదుగా ఖాజీపేట వరకు రైలుమార్గం ఏర్పాటు చేయాలని అనేక ఏండ్లుగా ఉద్యమాలు నిర్వహిస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రతిపాదనలు చేస్తున్నారు తప్ప సూర్యాపేటకు రైలుమార్గం ఏర్పాటు చేయడం లేదని విమర్శించారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి రైలు మార్గం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బీజేపీని ఓడించడమే సీపీఐ(ఎం) రాజకీయ కర్తవ్యమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. బీఆర్ఎస్‌తో కలిసి పని చేసినంత మాత్రాన ప్రజాసమస్యలపై పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలయ్యే వరకు ఉద్యమిస్తూనే ఉంటామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, నాయకులు మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోటగోపి, మేక అశోక్‌రెడ్డి, ఎల్గూరి గోవింద్, జె.నర్సింహారావు, మేకనబోయిన శేఖర్, మద్దెల జ్యోతి, మేకనబోయిన సైదమ్మ, చిన్నపంగ నర్సయ్య పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ఉద్యోగుల రూ.33.78 లక్షల విరాళం



హైదరాబాద్ : ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సర్కిల్ ఉద్యోగులు రూ.33,78,200 నిధులను విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తం విలువ చేసే చెక్కును బుధవారం ఆ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ అమిత్ జింగ్రాన్ బృందం గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్‌కు అందజేశారు. బ్యాంక్ సిబ్బంది చొరవను గవర్నర్ ప్రశంసించారు. ఈ సంస్థకు ఇచ్చిన నిధులను సైన్యంలో పని చేసిన మాజీ సైనికులు, భర్తలను కోల్పోయిన వారి సంక్షేమానికి ఉపయోగిస్తారు.

యూబీఐడీఈఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సురేష్ చంద్ర



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (యూబీఐడీఈఎఫ్) క్యాలెండర్‌ను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ సురేష్ చంద్ర తెల్లి, హెచ్ఆర్ విభాగం చీఫ్ మేనేజనర్ ఎ విజయ్‌కుమార్ బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ చంద్ర తెల్లి మాట్లాడుతూ వైకల్యం శరీరానికే కానీ మానసిక సామర్థ్యానికి కాదని చెప్పారు. కదల్లేని స్థితిలో వీల్ చైర్‌లో కూర్చుని కేవలం అంతరిక్షంలోని బ్లాక్ హోల్స్‌పై పరిశోధన చేసి రహస్యాలు ఛేదించిన స్టీఫెన్ హాకింగ్ అందరికీ ఆదర్శమని అన్నారు. లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన ఆరు చుక్కల లిపి ఇప్పటికీ అనేక దేశాలు, భాషలు అంధుల కోసం వాడుతున్నాయని వివరించారు. ఇలాంటి మేధావులు ఈ ప్రపంచానికి ఆదర్శమనీ, భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశకులని అభిప్రాయపడ్డారు. దృష్టి లోపం ఉన్న వారందరి అవసరాలను పరిగణనలోకి తీసుకుని వారి కోసం ప్రత్యేకంగా స్పర్శ్ బ్రెయిలీ డెబిట్ కార్డును రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో యూబీఐడీఈఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పి రాజశేఖర్, నాయకులు ఆర్ స్వామినాయక్, పి కృష్ణయ్య, దివ్యశ్రీ, విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.

30తో ముగియనున్న భారత్ జోడో యాత్ర

- 26 నుంచి ఆరు లక్షల గ్రామాల్లో రాహుల్ సందేశం : పవన్ ఖేరా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఈ నెల 30తో ముగుస్తుందని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పవన్ ఖేరా తెలిపారు. ఈ నేపథ్యంలో ఆరు లక్షల గ్రామాల్లో యాత్రలు నిర్వహించటం ద్వారా పార్టీ శ్రేణులు రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజలకు చేరవేస్తాయని వెల్లడించారు. బుధవారం గాంధీభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ హయాంలో నిత్యావసరాల ధరలు పెరిగాయనీ, చిన్న, మధ్య తరహా వ్యాపారులు రోడ్డున పడ్డారని విమర్శించారు. బీజేపీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల కారణంగా 100 మంది బడా పారిశ్రామికవేత్తల వద్ద రూ.13 లక్షల కోట్ల సంపద పోగుపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టటం ద్వారా ఆ పార్టీ తన పబ్బం గడుపుకుంటున్నదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చారనీ, వాస్తవంగా అది వీఆర్ఎస్ (వాలంటరీ రిటైర్మెంట్ సర్వీస్) అని ఎద్దేవా చేశారు.

షెడ్యూల్ పరిశ్రమల కనీసవేతన జీవోలు సవరించాలి

- విడుదల చేసిన ఐదు జీవోలను గెజిట్ చేయాలి : సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని 73 షెడ్యూల్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జీవోలను సవరించాలనీ, గతేడాది విడుదల చేసిన ఐదు రంగాల కనీస వేతనాల జీవోలను గెజిట్ చేసి అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పారిశ్రామిక కార్మికుల రాష్ట్రస్థాయి వర్క్‌షాపును సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కరాములు మాట్లాడుతూ..1948 కనీస వేతనాల చట్టం ప్రకారం ఐదేండ్లకోసారి వేతనాలు పెంచాలన్నారు. కానీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదున్నరేండ్ల కాలంలో ఒక్కసారి కూడా పెంచలేదని విమర్శించారు. దీంతో కార్మికులు వేల కోట్ల రూపాయలను వేతనాల రూపంలో నష్టపోతున్న తీరును వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు సవరించాలనీ, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక కార్మికుల సమస్యలపై అధ్యయనం కోసం ఫిబ్రవరి నెలంతా కార్మికులు సర్వేలు చేయాలనీ, వాటి పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి, కార్మిక శాఖ అధికారులకు వినతి పత్రాలు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో క్లస్టర్ కమిటీ కన్వీనర్ భూపాల్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, పి.జయలక్ష్మి, టి.వీరారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు జె. వెంకటేష్, బి. మధు, పి. శ్రీకాంత్, కె. రమేష్, బి. మల్లేశం, కె. గోపాలస్వామి, కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర నాయకులు చంద్రమోహన్, విష్ణు, జగదీష్, సాయిలు, ఆంజనేయులు, శ్రీను, నరసింహ, బ్రహ్మచారి, మీనా, కవిత, రాజు, అజయ్‌బాబు పాల్గొన్నారు.

అడవుల రక్షణ, అగ్నిప్రమాదాల నివారణకే ప్రాధాన్యత

- వచ్చే హరితహారంలో స్థానిక జాతుల మొక్కలు నాటుతాం
- అర్బన్ పార్కుల నిర్వహణ, ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- పీసీసీఎఫ్ ఆర్ఎం. డోబ్రియాల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అడవుల రక్షణ, వేసవిలో అగ్ని ప్రమాదాల నివారణకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ తెలిపారు. వేగంగా పెరిగే స్థానిక జాతుల మొక్కలను రాబోయే హరితహారంలో నాటేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్బన్ పార్కుల నిర్వహణ, ఎకో టూరిజం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నొక్కిచెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని అరణ్యభవన్‌లో చీఫ్ కన్జర్వేటర్లు, జిల్లా, డివిజనల్ ఫారెస్టు అధికారులతో ఆయన సమావేశమయ్యారు. వేసవిలో అగ్ని ప్రమాదాల రూపంలో అడవులకు ముప్పు పొంచి ఉంటుందనీ, వాటి నివారణ కోసం బీట్ల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆయా ప్రమాదాలపై అటవీ సమీప గ్రామాల ప్రజల్లో, అడవుల గుండా వెళ్లే ప్రయాణికుల్లో అవగాహన పెంచాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కూడా వీలైనంత వరకు నివారించాలన్నారు. వేసవిలో వన్యప్రాణుల తాగునీటి కోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న వర్షాకాలంతో ప్రారంభించే హరితహారం సీజన్‌కు నర్సరీలను సిద్ధం చేయాలన్నారు. అర్బన్‌పార్కుల్లో ఔషధ మొక్కలు, హెర్బల్ గార్డెన్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇండ్లలో పెంచుకునేందుకు వీలుగా పంపిణీకి కూడా మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. హరితవనాల్లో వందశాతం పచ్చదనం పెంపుపై సమీక్షించారు. అడవుల్లో నీటి నిల్వల సామర్థ్యం, నేలల్లో తేమ పరిరక్షణ చర్యలు తీసుకోవటం వల్ల వాటి సహజ పునరుద్ధరణ వేగాన్ని పెంచొచ్చని సూచించారు. సమావేశంలో కంపా నిధులు, పనులు, పురోగతి, అటవీ అనుమతుల ప్రక్రియ వేగవంతం, గిరిజన గూడేలలో మౌలిక సదుపాయాల కల్పన, అటవీ నేరాల కేసుల సత్వర పరిష్కారం, తదితర విషయాలపై చర్చించారు. సమావేశంలో పీసీసీఎఫ్ (కంపా) లోకేశ్ జైస్వాల్, పీసీసీఎఫ్ (ఎఫ్‌సీఏ) ఎం.సీ.పర్గెయిన్, పీసీసీఎఫ్ (విజిలెన్స్) ఏలూసింగ్ మేరు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన..

500 మంది నిరుపేదలు



ప్రభుత్వ భూములు పేదలకు పంచాల్సిందే.. : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామంటూ అనేక వాగ్దానాలు ఇచ్చిందని, అయినప్పటికీ నేటి వరకు వాటిని అమలుచేయకపోవడంతో విసిగివేసారిన పేదలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి గుడిసెలు వేసుకున్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చాలీచాలని వేతనాలతో అద్దె భవనాల్లో నివసిస్తున్న 500 మందికి పైగా నిరుపేదలు.. సర్వే నెంబర్-283, 284, 285లో బుధవారం గుడిసెలు వేసి ఇంటి స్థలాల పోరాటం ప్రారంభించారు. విషయం తెలుసుకున్న పోలీసులు, సింగరేణి అధికారులు.. అక్కడికి చేరుకొని నిలువరించే ప్రయత్నం చేయగా.. అక్కడే భీష్మించుకు కూర్చుని.. ప్రభుత్వ భూములను నిరుపేదలకు పంచాల్సిందేనని పట్టుబట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో నిరుపేద కుటుంబాలు అద్దె భవనాలలో తీవ్ర ఇబ్బందులతో జీవనం కొనసాగిస్తున్న నిరుపేద కుటుంబాలు.. ఇంటి స్థలాల పోరాటం ప్రారంభించారని తెలిపారు. ఎనిమిదేండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం పలు హామీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలమైందన్నారు.

తమ పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు ఎమ్మెల్యేలు, కలెక్టర్లకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. దాంతో చేసేదేమీ లేక నిరుపేదలతో భూ పోరాటం ప్రారంభించినట్టు తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంటి స్థలాల పోరాట బాధ్యులకు ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లతో సహా ఇంటి స్థలాలు ఇచ్చి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కంపేటి రాజన్న, చెన్నూరి రమేష్, పొలం రాజేందర్, దామెర కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మోడీ విధానాలు మార్చుకో.. లేకుంటే గద్దె దించుతాం

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

- చాప కింద నీరులా రైతు వ్యతిరేక విధానాలు
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ
- మోడీ పాలనలో అన్నదాతల ఆకలి చావులు
- ప్రముఖ సినీ డాన్సర్ రాకేష్ మాస్టర్
- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో ట్రాక్టర్ల ర్యాలీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు మార్చుకోకుంటే మోడీని గద్దె దించుతామని తెలంగాణ రైతు సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి.సాగర్, పశ్య పద్మ హెచ్చరించారు. మోడీ పాలనలో అన్నదాతలకు ఆకలి చావులు తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఇబ్రహీంపట్నం చౌరస్తా నుంచి బొంగ్లూర్ మీదుగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టి.సాగర్ మాట్లాడుతూ.. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పంట ఉత్పత్తికి 50 శాతం అదనపు మద్దతు ధర అందజేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. కేరళ ప్రభుత్వం మాదిరిగా రుణ విముక్తి చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాలతో చర్చించకుండా విద్యుత్తు సవరణ బిల్లును పార్లమెంటులో ఆమోదానికి పెట్టడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. 500 రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల ఫలితంగా విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకున్నప్పటికీ గుట్టుచప్పుడు కాకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. గృహ వినియోగదారులకు సైతం నెలకు రూ.800 మినిమం బిల్లు చెల్లించే పరిస్థితి తీసుకురానున్నదన్నారు. కౌలు రైతులకు, రైతాంగానికి నెలకు రూ.5000 పింఛన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బడా పారిశ్రామిక నేతలకు చెందిన రూ.11 లక్షల కోట్ల రుణాలు మోడీ ప్రభుత్వం ఎలా మాఫీ చేసిందని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్లు, జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతు న్నాయన్నారు. మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పశ్య పద్మ మాట్లాడుతూ.. 500 సంఘాలతో సంయుక్త కిసాన్ మోర్చా ఏర్పడిందని తెలిపారు. తమ పోరాటాలతోనే మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. కానీ గడిచిన 11 నెలలుగా మోడీ ఇచ్చిన హామీని సైతం అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రముఖ సినీ డాన్సర్ రాకేష్ మాస్టర్ మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెడుతున్న రైతాంగం అన్నమో రామచంద్ర అని చస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు.

కార్మికులు, రైతుల పట్ల అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతుల ఆత్మఘోష మోడీకి వినిపించే విధంగా బలమైన ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచందర్, మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జంగయ్య, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

14 ఏండ్లు గాడిద చాకిరీ చేసినాం

- ఆత్మగౌరవం అడిగితే సస్పెండ్ చేస్తారా..
- న్యాయం కోసం లడాయికైనా సిద్ధం
- ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో చకిలం అనిల్‌కుమార్

నవతెలంగాణ-నల్లగొండ

"తెలంగాణ ఉద్యమంలో లాఠీ దెబ్బలు తిని, కేసులు, జైలు పాలై, ఆస్తులు అమ్మి పార్టీని.. ఉద్యమాన్ని నడిపించిన ఉద్యమకారులకు నేడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆత్మగౌరవం కూడా దగ్గడం లేదు.. ఉద్యమకారులపై కేసులు పెట్టించిన వారికి మాత్రం పదవులు దక్కాయి" అని బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి చకిలం అనిల్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నల్లగొండలోని సర్దార్ చకిలం శ్రీనివాసరావు పంతులు నివాసంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సదస్సులో ఆయన మాట్లాడారు.

2001 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం కోసం ఆస్తులు అమ్ముకొని పనిచేస్తే.. అధికారంలోకి వచ్చాక సీఎం కేసీఆర్ తన వంటి వారిని గుర్తించకపోవడం అన్యాయమన్నారు. ఉద్యమ కాలంలో తాను పార్టీ కోసం అమ్ముకున్న ఆస్తుల విలువ నేడు రూ.100 కోట్ల వరకు ఉంటుందని, ఆస్తులు పోయినా బాధ లేదు కానీ ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసేలా పార్టీ నాయకత్వం వ్యవహరించడం బాధగా ఉందన్నారు. 2018 ఎన్నికల్లో నల్లగొండ టికెట్ కంచర్ల భూపాల్ రెడ్డికి కేటాయించడాన్ని తాను ప్రశ్నించానన్నారు. తనను ప్రగతిభవన్‌కి పిలిచిన సీఎం కేసీఆర్ టికెట్ విష యంలో అన్యాయం జరిగిందని, అయితే భూపాల్ రెడ్డిని గెలిపిస్తే ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఉద్యమకారులకు జరుగు తున్న అన్యాయంపై ప్రశ్నిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటున్నారని, తనను నమ్ముకున్న ఉద్యమ కారులకు, పేదలకు న్యాయం చేసేందుకు దేనికైనా సిద్ధమని చెప్పారు ఆత్మ గౌరవం కోసం తమ లడాయి కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికీ సీఎం కేసీఆర్ నాయకత్వానికి విధేయులుగానే ఉన్నామని, ఇకనైనా తమకు న్యాయం చేయకపోతే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ పోరాటాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఉద్యమకారుడైన చకిలం అనిల్ కుమార్‌కు కేసీఆర్ ఇస్తానన్న మాట మేరకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, లేదంటే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ టికెట్‌ను అనిల్‌కే ప్రకటించాలని సదస్సులో పాల్గొన్న వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు పంకజ్ యాదవ్, పిచ్చయ్య, జమాల్ ఖాద్రి, తలమల్ల యాదగిరి, ఎన్జీవోస్ నాయకులు రమేష్, వెంకట నరసయ్య, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

దేవుడి పగేనా?!

దేవుడు పగపడతాడా? అసలు తన 'సృష్టి'పై తానే పగపట్టగలడా? మరి జోషీమఠ్ కుంగిపోవడం భగవత్ సంకల్పమేనని చెప్పిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిని ఏ కోవలో జమెయ్యాలి? సృష్టి, స్థితి, లయ కారకులని త్రిమూర్తులకు "వర్క్ డివిజన్" ఉంది. స్థితి, లయ కారకులైన విష్ణువుకు, శివుడికి అత్యంత ప్రఖ్యాత ఆలయాలున్న బదిరీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాలను, వాటిని దర్శించేందుకు వచ్చే భక్తకోటినీ ఆ దేవుళ్ళిద్దరూ కల్సి 'లయి'స్తారా? మానవ తప్పిదాలను, 'పాపాల'ను పాపం! ఆనోరులేని దేవుళ్ళపై నెట్టేయడం అన్యాయం కదా!

ప్రకృతి విధ్వంసాన్ని పెట్టుబడి లాభాల కోసం అనుమతించే పాలకులున్నంత కాలం దేవాలయాలు మూసెయ్యాల్సిందే! (2013లో కేదర్‌నాథ్ లాగా) భక్తుల ప్రాణాలకూ రక్షణ ఉండదు. చార్‌ధామ్ పేరుమీద మోడీ సర్కార్‌కు ఓట్లు రావచ్చేమోగాని, పర్యావరణం సర్వనాశనం అవుతుంది. గ్లాస్‌గో (కాప్-26)లో ప్రగల్భాలు మర్చిపోవద్దు మోడీ ప్రభుత్వమా!

ఆంగ్లంలో "హిమాలయన్ బ్లండర్" అనే నానుడి ఉంది. ప్రస్తుతం హిమాలయ పర్వతాల్లో హిమాలయన్ బ్లండర్ జరుగుతోంది. ఇది ఉత్తరాఖండ్‌లోనే కాదు, అటు హిమాచల్ నుండి సిక్కిం వరకు జరుగుతోంది. ప్రస్తుతం ఆర్టికల్ 370 రద్దు పుణ్యమా అని రేపు కాశ్మీర్‌లోనూ జరుగుతుంది. ఎన్ఆర్ఎస్ఏతో సహా 12 శాస్త్రవేత్తల సంఘాలు జోషీమఠ్ ఉన్న ప్రాంతం 99శాతం భూపాతం (ల్యాండ్ స్లైడ్) ఉండే ప్రాంతమేనని ఏనాడో చెప్పాయి. కాని ఇటీవల ఢిల్లీలో జరిగిన శాస్త్రవేత్తల మీటింగులో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి జోషీమఠ్ వ్యవహారమంతా "భగవంతుడి లీలే"నని బల్లగుద్ది మరీ వాదించిన సంఘటన మనల్ని అవాక్కయ్యేలా చేస్తుంది. జోషీమఠ్ అంటే మన శంకరమఠం లాంటి భవనం కాదు. 27వేల మంది ప్రజలు నివశించే ఒక పట్టణం. హిందువులు అత్యంత పవిత్రంగా భావించే బదిరీనాథ్, హేమకుండ్ సాహిబ్ వంటి పుణ్యక్షేత్రాలకు ముఖద్వారం. ప్రపంచ ప్రఖ్యాత మంచు ఆటల కేంద్రం అవులి ఉన్నదక్కడే. ప్రపంచంలోనే అత్యంత పొడవైన 'రోప్‌వే' ఈ పట్టణంపై నుండే పోతుంది. "ఇది ఒక పట్టణమే కాదు సాంస్కృతిక వారసత్వం" అని ఆ ప్రాంతాన్ని పరిశీలించిన సీపీఐ(ఎం), సిఐటియు బృందం చెప్పింది అక్షర సత్యం. మానవ తప్పిదం వల్లా, ఆశ్రిత పెట్టుబడిదార్ల లాభాపేక్ష వల్లా నేడీ పట్టణం కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే సగం పట్టణం నివాసయోగ్యం కాకుండా పోయింది. సునీతా నారాయణ్ రాసినట్లు "అదొక మానవ విషాదం.మనిషి స్వయం కృతం."



1976లోనే ఘర్‌వాల్ కమిషనర్ ఎమ్.సి.మిశ్రా కమిషన్ "ఇదొక మునిగిపోయే పట్టణమని, ఇక్కడ ఏ నిర్మాణాలు చేపట్టవద్దని" నివేదిక ఇచ్చింది. ఏ ప్రభుత్వమూ దాన్ని ఖాతరు చేయలేదు. ప్రత్యేకంగా 2014 తర్వాత భారీ హెూటళ్ల నిర్మాణం సాగిపోతోంది. స్థానికులు అడ్డుపడుతున్నా తపోవన్ - విష్ణుగాడ్ 520 మె.వా. హైడల్ స్టేషన్ నిర్మాణం సాగుతోంది. ఎన్‌టిపిసి వారి ఈ ప్రాజెక్టు జోషీమఠ్ క్రిందికే తవ్వేశారు. నాలుగు పుణ్యక్షేత్రాలను కలిపే 'చార్‌ధామ్' ప్రాజెక్టును 'ఉభయ తారకం'గా ఉండేలా 2016లో మోడీ సర్కార్ ప్రారంభించింది. రూ.12వేల కోట్ల ఈ ప్రాజెక్టుని చిన్న చిన్న ముక్కలుగా చేసి పర్యావరణ అనుమతులు గోల తప్పించేసింది. ఎక్కడికక్కడ 'అస్మదీయుల' హెూటళ్ళు వెలుస్తున్నాయి. నాలుగు లైన్ల రోడ్ నిరాఘాటంగా నిర్మాణం సాగిపోతోంది. అదీ జోషీమఠ్ అంచునే పెద్ద పెద్ద బ్లాస్టింగులు జరగడంతో ఆ పట్టణానికి ప్రమాదం ముంచుకొచ్చింది.

బహుశా ఉత్తరాఖండ్ పెట్టుబడి లాభాపేక్షకి, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి బ్రహ్మాండమైన ఉదాహరణ. వంద డ్యామ్‌లు, 450 జలవిద్యుత్ ప్రాజెక్టులకు ప్లాన్ చేసినట్టు ఒక నివేదిక తెల్పుతోంది. ఈ నిర్మాణంలో వచ్చేరాళ్ళు, రప్పల్ని, అన్ని రూల్స్‌కి భిన్నంగా నదుల్లోనే వేయడంతో, దాన్ని పాలకులు పట్టించుకోకపోవడంతో ఉపద్రవాలు ముంచుకొస్తున్నాయి. భూపాతం వల్ల 1894లో భీకర వరదలు రాగా, ఇష్టాను సారం అడవుల నరికివేత వల్ల 1970లో వరదలొచ్చాయి. 2013లో కేదర్‌నాథ్ పెను ముప్పు, 2021లో తపోవన్ - రైనీ ప్రమాదంలో 200 మంది కార్మికులు జలసమాధి అయినా బుద్ధిరాని పాలకులు పెట్టుబడి లాభాపేక్ష కోసం ఈ ప్రాజెక్టులకు తెరతీశారు. పెద్ద ఎత్తున జల విద్యుదుత్పత్తి జరిగే ఉత్తరాఖాండ్ వాసులు సైతం మనలాగే అధిక విద్యుత్ చార్జీలు చెల్లించాల్సి రావడం విరోధా భాసకు పరాకాష్ట!

ఇంత జరుగుతున్నా మీడియా ముందు నోరిప్పరాదని మొన్ననే శాస్త్రవేత్తలను, ఇస్రో వంటి సంస్థలను శాసించింది మోడీ సర్కార్. 2020, 21లో కరోనా కాలంలోనూ ఈ విధంగా శాస్త్రవేత్తల నోరు నొక్కేసరికి పుక్కటి పురాణాలు యథేచ్ఛగా ప్రచారమైనాయి. స్థానికులు పోరాడుతూనే ఉన్నారు. అవి దేశానికి తెలియ చేయాల్సిన మీడియా కార్పొరేట్ల చేతిలో, పైగా అంబానీ, అదానీ చేతిలో బందీగా ఉంది.

సుప్రీం కోర్టు దీన్ని పరిగణనలోకి తీసుకుని ఒక కమిటీని నియమించింది. ఈ ప్రాజెక్టులు, నిర్మాణాలు తక్షణం ఆపాలంది. ఆ తర్వాత మరో కమిటీని నియమించింది. అది మొదటి కమిటీనే బలపరిచింది. ఆ తర్వాత మరో కమిటీ వేశారు. సదరు కమిటీ పైనివేదికల్ని తిరగేసింది. ప్రకృతి విధ్వంసాన్ని పెట్టుబడి లాభాల కోసం అనుమతించే పాలకులున్నంత కాలం దేవాలయాలు మూసెయ్యాల్సిందే! (2013లో కేదర్‌నాథ్ లాగా) భక్తుల ప్రాణాలకూ రక్షణ ఉండదు. చార్‌ధామ్ పేరుమీద మోడీ సర్కార్‌కు ఓట్లు రావచ్చేమోగాని, పర్యావరణం సర్వనాశనం అవుతుంది. గ్లాస్‌గో (కాప్-26)లో ప్రగల్భాలు మర్చిపోవద్దు మోడీ ప్రభుత్వమా!

రవాణా కార్మికుల సంఘర్ష యాత్ర - అనుభవాలు

రాష్ట్రంలో రవాణా కార్మికుల సంఘర్ష యాత్రకు అనూహ్యమైన స్పందన వచ్చింది. విలువైన అనుభవాలు ఇచ్చింది. సమస్యలతో సతమతమవుతున్న రవాణా కార్మికులలో విశ్వాసం నింపింది. సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలన్న స్ఫూర్తి నింపింది. కార్మికుల సమస్యలు తెలుసుకోవటం, వారిని సంఘటితం చేయటం, పోరాట చైతన్యం నింపటం ఈ యాత్ర లక్ష్యం.



ఎస్. వీరయ్య

'ఇల్లు చూసి నన్ను చూడు' అన్నట్టున్నది రవాణా కార్మికుల బతుకు చిత్రం. యాత్ర బృందం రవాణా కార్మికులిండ్లలోనే బస చేసింది. వారి ఇండ్లలోనే భోజనాలు చేసింది. దీనివల్ల వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడే అవకాశం దొరికింది. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిస్థితులు, సమస్యలు సన్నిహితంగా పరిశీలించేందుకు ఉపయోగపడింది. కుటుంబాలతో మమేకం కావడంతో కుటుంబ సభ్యులు ఎంతో ఆప్యాయత ప్రదర్శించారు. నాయకులు తమ ఇంటికి రావటం, వారు పెట్టింది తినటం, అగ్గిపెట్టెల్లాంటి తమ ఇండ్లలో, మురికి కూపాల పరిసరాలలో, వారితో పాటు బస చేయటం వారికి ఆశ్చర్యం కలిగింది. అందుకే హృదయపూర్వకంగా ఆదరించారు. ఇరుకు గదులు... ఒకరు పడుకుంటే మరొకరు నిలబడేందుకు కూడా చోటులేని ఇండ్లు కూడా ఉన్నాయి. ఇలాంటి ఇండ్లలో కుటుంబాలు బతుకుతున్నాయంటేనే వారి ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి ఇండ్లలో నాయకులు కూడా వారితో పాటు నేలపైన చాప పరుచుకుని నిద్రించటం వారిలో విశ్వాసం పెంచింది. ఈ కుటుంబాలలో దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన వారు, హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరూ ఉన్నారు.

హైదరాబాద్ నడిబొడ్డున, చెత్త సేకరించే వాహనాల డ్రైవర్ ఇంట్లో భోజనం చేసాం. రెండు ఇండ్ల మధ్య ఇద్దరు మనుషులు ఎదురైతే నడవటం కష్టం. ఒక ఆటో డ్రైవర్ ఇంట్లో బస చేయడానికి పోయాం. బృందం పడుకుంటే ఆ కుటుంబ సభ్యులకు స్థలం లేదని అర్థమైంది. ఒక్కరం అక్కడ ఉండి, మిగిలిన నాయకులు మరో ఇంటికి వెళ్ళారు. కారు డ్రైవర్ ఇంట్లో భోజనానికి పోయాం. చెత్త కుప్పలో విసిరేసినట్టున్న ఆ ఇంటికి నాయకులు రావటం, భోజనం చేయటం వారు ఊహించలేదు. మిధాని డిపో పక్కన, ఫుట్‌పాత్ మీద గూడు కట్టుకున్న గిరిజన ఆటో డ్రైవర్ ఇంట్లో టిఫిన్ చేయటం ఆ ఇంటి ఇల్లాలుకు ఎంతో సంతోషం కలిగించింది. చెత్త డంపింగ్ యార్డ్ కార్మికుడి ఇంట్లో భోజనం చేసి, మరో కార్మికుడి రాజీవ్ గృహకల్ప ఇంట్లో బసచేసాం. వీరూ గిరిజనులే. ఒక ఆటో డ్రైవర్ ఇంట్లో గదికీ, వంటగదికీ మధ్య తలుపులు లేవు. ఫ్రిజ్ తలుపు సరిగా పడలేదని సర్దబోయాను. తలుపు ఊడిపడింది. అది పనిచేయదండీ అని అప్పుడు చెప్పాడు ఆ డ్రైవర్. ఇద్దరు డ్రైవర్ల ఇండ్లలో నిద్రించే సమయానికి కుటుంబ సభ్యులు లేరు. స్థలం లేక, పక్కింటిలో సర్దుకున్నారు. కిరాణా దుకాణంతో నష్టపోయి కారు డ్రైవరుగా మారిన చిరు వ్యాపారి, శవాల ఫ్రీజర్ కూడా నిర్వహించటం గమనార్హం. ఒక పూట వారి ఆతిథ్యం స్వీకరించాం. మరో గూడ్స్ ఆటో డ్రైవర్ మా బసకు ఏర్పాటు చేసిన గదిలో మంచి పరుపూ,



మంచం, సోఫా, నిలువుటద్దం ఉన్నాయి. తీరా వారు నివసించే ఇట్లో చూస్తే గాలీ, వెలుతురు ప్రసరించని రేకుల కొట్టం. తమ బతుకు చిత్రం కనిపించకుండా, అతిథులకు మర్యాద చేసి పంపే ప్రయత్నమని అర్థమైంది.

యాత్రకు సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎస్. వీరయ్య, పి. శ్రీకాంత్ సారథ్యం వహించారు. కూరపాటి రమేశ్ సమన్వయకర్తగా వ్యవహరించారు. రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ, ఆర్టీసీని పరిరక్షించాలని, 'మోటారు వాహనాల సవరణ చట్టం-2019'ని సవరించాలని కోరుతూ ఈ యాత్ర సాగింది. ఈ నెల 3న ఖమ్మంలో ప్రారంభమైన యాత్ర 11న సాయంత్రం సంగారెడ్డిలో ముగిసింది. సంఘర్ష్ యాత్ర 24 జిల్లాలలో, 49 కేంద్రాలలో కార్మికులను కలిసింది. 2780 కి.మీ. యాత్ర సాగింది. అన్ని కేంద్రాలలో కార్మికులు యాత్ర బృందానికి ఘనమైన స్వాగతం పలికారు. హైదరాబాద్, వరంగల్ మహానగరాలలోనూ, సంగారెడ్డి, హనుమకొండ, మహబూబాబాద్, మిర్యాలగూడ వంటి పట్టణాలలోనూ వందలాదిగా కదిలిన కార్మికుల స్పందన ప్రత్యేకంగా చెప్పుకోదగింది. నిజామాబాద్, సంగారెడ్డి, మిర్యాలగూడ పట్టణాలలో ప్రత్యేకంగా రవాణా కార్మికులు విరాళాలు ఇచ్చి ఉద్యమనిధిగా యాత్ర బృందానికి అందజేసారు. దీనికి తోడు యాత్ర ఆరంభం నుంచి చివరిదాకా కార్మికులు తమకు తోచిన మేరకు విరాళాలు యాత్ర హుండీలో వేసి సహకరించారు.

కార్మికులు అడ్డాల సమస్యతో సతమతమవుతున్నారు. వీరిని పోలీసులు ఊరవతలకి, బస్‌స్టాండులూ, మార్కెట్లకూ దూరంగా తరుముతున్నారు. ఆర్టీసీ బస్సు దిగిన ప్రయాణీకులు, మార్కెట్లో సరుకులు కొనుగోలు చేసిన జనం, సినిమాహాల్స్ నుంచి బయటకు వచ్చినవారు, దేవస్థానాలు సందర్శించిన భక్తులు బయటకురాగానే ఆటోలు, కార్లు, మాక్సీ క్యాబ్‌లూ అందుబాటులో ఉండాలని కోరుకుంటారు. అందుకే ఇలాంటి చోట్ల అడ్డాలుంటే ప్రయాణీకులకు సౌకర్యంగా ఉంటుంది. డ్రైవర్లకు ఆదాయం కూడా ఉంటుంది. అధికారులకూ, పోలీసులకూ మాత్రం ఈ సోయిలేదు. పోలీసుల వేధింపులకు అవధులు లేవు. యాదగిరిగుట్టమీదకు బస్సులు, కార్లు అనుమతించారు. ఆటోలను మాత్రం అనుమతించటం లేదు. భక్తుల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించటం హర్షించదగిందే. అదే సమయంలో ఖర్చు భరించగలిగే వారికి, తమ ఇంటికి దగ్గర నుంచే కారులో కుటుంబ సమేతంగా బయలుదేరి గుట్టమీదకు వెళ్ళేందుకు అనుమతించారు. కానీ ఆ స్థోమత లేనివారు, ఆటోలలో వెళ్ళడానికి మాత్రం అనుమతించటం లేదు. ఇది పేదల పట్ల, ఆటో డ్రైవర్ల పట్ల వివక్ష. ప్రమాదాలు జరిగినప్పుడు మరణించిన, అంగవికలురైన కార్మికుల కుటుంబాలను, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కుటుంబాలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఆన్‌లైన్ కంపెనీల దోపిడీ కూడా చెప్పారు. ఒకే ఆన్‌లైన్ పోర్టల్‌తో పనిచేస్తున్న కార్మికులను గ్రూపులుగా విడగొట్టి అనైక్యత సృష్టిస్తున్నారు. లారీ కార్మికులను పెద్ద పెద్ద కంపెనీలు బెంగుళూరు, ముంబై, చెన్నై లాంటి సుదూర ప్రాంతాలలో పనిలేదని వదిలేస్తున్నారని గోడు వినిపించారు. స్వరాష్ట్రానికి రావడానికి ఖర్చులు కూడా ఇవ్వరు. స్థానిక కార్మికులను తొలగించి వలస కార్మికులను నియమిస్తున్నారు. వలస కార్మికులు ప్రశ్నిస్తే స్థానికులను నియమిస్తున్నారు. చెత్త రవాణా చేసే వాహనాల రిపేర్లు, డీజిల్ ఖర్చులు కూడా డ్రైవర్లే భరించవల్సి వస్తున్నదని చెప్పారు. ఫైనాన్స్ సంస్థల వేధింపులకు హద్దులు లేవు. హైర్ బస్సు కార్మికులకు పనిగంటలు లేవు. ఆర్టీసీలో యూనియన్లమీద, కార్మికుల మీద అమలు చేస్తున్న ఆంక్షల పట్ల ఆందోళన వ్యక్తం చేసారు. రెండు విడతలు వేతన సవరణ జరుగక పోవటం, డీఏ బకాయిలు పెండింగ్ పెట్టడం లాంటి సమస్యల గురించి ఆవేదన వ్యక్తం చేసారు. మెడికల్ అన్‌ఫిట్ అయిన వారికి సులభతరమైన పనులు ఇవ్వనందువల్ల పెట్రోల్ పంపులో పనిచేస్తున్న ఘటనలు కూడా మా దృష్టికి వచ్చాయి.

రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ, ఆర్టీసీని పరిరక్షించాలని, 'మోటారు వాహనాల సవరణ చట్టం-2019'ని సవరించాలని కోరుతూ ఈ యాత్ర సాగింది. సంఘర్ష్ యాత్ర 24 జిల్లాలలో, 49 కేంద్రాలలో కార్మికులను కలిసింది. 2780 కి.మీ. యాత్ర సాగింది. అన్ని కేంద్రాలలో కార్మికులు యాత్ర బృందానికి ఘనమైన స్వాగతం పలికారు.వందలాదిగా కదిలిన కార్మికుల స్పందన ప్రత్యేకంగా చెప్పుకోదగింది. రవాణా కార్మికులు విరాళాలు ఇచ్చి ఉద్యమనిధిగా యాత్ర బృందానికి అందజేసారు.

యాత్ర బృందానికి అడ్డాలమీద, ఆర్టీసీ డిపోలలో వివిధ యూనియన్ల నుంచి సంఘీభావం తెలిపారు. వీరిలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, అనేక ఇండిపెండెంట్ యూనియన్ల నాయకులున్నారు. ఆర్టీసీ డిపోలలో ఎన్ఎంయూ, ఎంప్లాయీస్ యూనియన్ల నాయకులు, కార్యకర్తలు కూడా సాదరంగా ఆహ్వానించారు.

ఈ కార్మికులంతా అనేక కులాలూ, ప్రాంతాలూ, హిందూ, ముస్లిం, క్రైస్తవ కుటుంబాలలో జన్మించినా, వారంతా రవాణా కార్మికులన్న వాస్తవాన్నే గుర్తిస్తున్నారు. మాకు స్వాగతం పలికిన ఒక యూనియన్ పేరు జై హనుమాన్ ఆటో వర్కర్స్ యూనియన్. దాని అధ్యక్షుడు మన్సూర్ పాషా. తనకు పరిచయస్తులైన హిందూ కుటుంబాలు వచ్చినప్పుడు, గుడిలో తనకున్న పలుకుబడితో గర్భగుడిదాకా తీసుకుపోయి దర్శనం కల్పిస్తాడు. మరో యూనియన్ పేరు జై శ్రీరామ్ ఆటో వర్కర్స్ యూనియన్. దాని ఉపాధ్యక్షుడు రహీంతో సహా మా బృందానికి సాదరంగా స్వాగతం పలికారు. ఆది జాంబవ యూనియన్, శ్రీలక్ష్మీ నరసింహ యూనియన్... ఇట్లా పేరు ఏదైతేనేమి? హిందూ, ముస్లిం, క్రైస్తవులన్న తేడా లేదు. దళితులూ, గిరిజనులూ, బడుగు బలహీన వర్గాలూ, అగ్రవర్ణాలన్న దృష్టిలేదు. అందరూ కలిసే తమ యూనియన్లకు ఐక్యంగా నాయకత్వం వహిస్తున్నారు. కార్మికులంతా సమైక్యంగా నడుస్తున్నారు. అతిథ్యం ఇచ్చిన షౌకత్‌అలీ, పాషాల కుటుంబాలైనా, యేసు భక్తుడు బాబు కుటుంబమైనా, దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల కుటుంబాలైనా, అగ్రవర్ణ కుటుంబాలకు చెందిన కార్మికులైనా ఈ యాత్ర బృందాన్ని తమ ఆప్తులుగానే ఆదరించారు. కులాలూ, మతాలూ వారికి అడ్డురాలేదు. సహజమైన లింగభేదం కూడా వారికి అడ్డుగోడ కాలేదు. కార్మికులన్న ఒకే ఒక్క లక్షణం వారందరినీ ఒకే విధంగా స్పందించేటట్టు చేసింది. అదే వారి ఐక్యతకు మూలం. ఈ ఐక్యతను దెబ్బకొట్టటం కోసమే మోడీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నది. భావోద్వేగాలను రెచ్చగొడుతున్నది. ఈ కుతంత్రాలను అధిగమించి, ఐక్యంగా పోరాడినప్పుడే రవాణా కార్మికులకు, ఆర్టీసీలకూ ఉరితాడుగా మారిన మోటారు వాహన సవరణ చట్టాన్ని వెనక్కి కొట్టగలం. మోడీ ప్రభుత్వం మెడలు వంచి హక్కులు కాపాడుకోగలం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద పోరాడి సంక్షేమ బోర్డులు సాధించుకోగలం.

ఈ కార్మికులంతా అనేక కులాలూ, ప్రాంతాలూ, హిందూ, ముస్లిం, క్రైస్తవ కుటుంబాలలో జన్మించినా, వారంతా రవాణా కార్మికులన్న వాస్తవాన్నే గుర్తిస్తున్నారు. అందరూ కలిసే తమ యూనియన్లకు ఐక్యంగా నాయకత్వం వహిస్తున్నారు. కార్మికులంతా సమైక్యంగా నడుస్తున్నారు. ఈ ఐక్యతను దెబ్బకొట్టటం కోసమే మోడీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నది. భావోద్వేగాలను రెచ్చగొడుతున్నది. ఈ కుతంత్రాలను అధిగమించి, ఐక్యంగా పోరాడినప్పుడే రవాణా కార్మికులకు, ఆర్టీసీలకూ ఉరితాడుగా మారిన మోటారు వాహన సవరణ చట్టాన్ని వెనక్కి కొట్టగలం. మోడీ ప్రభుత్వం మెడలు వంచి హక్కులు కాపాడుకోగలం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద పోరాడి సంక్షేమ బోర్డులు సాధించుకోగలం.



కేజీబివీలలో బోధనేతర సిబ్బంది బాధలు తీరేదెపుడు?

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబివి) పథకాన్ని భారత ప్రభుత్వం 2004 ఆగస్టులో ప్రారంభించింది. ఈ పథకం కింద దేశంలోని విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులు, పట్టణాలు, మైనారిటీ కేంద్రీకృత ప్రాంతాలలో ఉన్నత ప్రాథమిక స్థాయిలో బాలికల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. దాదాపు మండలానికి ఒక కేజీబివి ఏర్పాటు చేయబడింది. ఈ పథకం షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, ఇతర వెనుకబడిన తరగతుల, మైనారిటీ వర్గాల, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల ఆడపిల్లలకు ఆరవ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసారు.

గొప్ప లక్ష్యంతో ఏర్పడ్డ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో బోధనేతర సిబ్బంది తీవ్రమైన శ్రమదోపిడీకి గురైతున్నారు. అతి తక్కువ వేతనాలకు అత్యధిక గంటలు పని చేస్తున్నారు. బోధనేతర సిబ్బంది ఏఎన్ఎం, అకౌంటెంట్, అటెండెంట్, స్వీపర్, డే/నైట్ వాచ్ ఉమన్, కుక్స్, కంప్యూటర్ ఆపరేటర్‌లుగా ఏడు రకాల పనులు చేస్తున్నారు. వీరంతా దళిత, గిరిజన, బాగా వెనుకబడిన కులాలకు చెందిన పేద మహిళలే. బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంలో వీరి తోడ్పాటు కీలకమైనది.



కాసు మాధవి

వీరు మాత్రం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక, కనీస వేతనాలు పొందక పేదరికంలో మగ్గుతూ మరొకవైపు రోజుకు పన్నెండు నుండి పద్నాలుగు గంటల అధికపని భారం మోస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. విద్యార్థినులకు తగినట్లుగా సిబ్బందిని నియమించకపోవడం, తక్కువ సిబ్బందితో ఎక్కువ పనులు చేయించడం, 10+2గా అప్‌గ్రేడ్ అయిన పాఠశాలలో అదనపు సిబ్బందిని నియమించకపోవడం, పండుగలు, ఆదివారాలలో సెలవులు లేకపోవడం వలన అదనపు పని భారం పెరిగి ఒత్తిడికి, ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కుక్స్ అధిక గంటలు పనిచేయడం వలన వంట చేస్తున్న క్రమంలో కండ్ల నుండి నీరుకారడం, లంగ్స్ ఇన్ఫెక్షన్‌కు గురవుతున్నారు. పెద్ద పెద్ద గిన్నెలలో వండిన వంటను కిచెన్ నుండి డైనింగ్ హాల్‌కు మోస్తున్న క్రమంలో కడుపు నొప్పి, డిస్క్ సమస్యలు, బహిష్టు సమయంలో అధిక రక్తస్రావానికి గురవుతున్నారు. పని ఒత్తిడి, మానసిక ఆందోళన వలన అనారోగ్యం పాలవుతూ త్వరగా వృద్ధాప్యంలోకి నెట్టబడుతున్నారు.

దేశంలో ప్రజలకు విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. విద్య, వైద్యం, ఉపాధి పొందడం ప్రజల హక్కు. కాని మన దేశంలో ప్రభుత్వం హక్కుగా ప్రజలకు కల్పించాల్సిన సేవలను తాత్కాలిక చర్యలుగా ఆలోచిస్తూ, ఎప్పుడైనా మూసివేయగల అవకాశం ఉన్న పథకాలను ప్రారంభిస్తున్నది. మరోవైపు ఆ పథకాలకు కూడా తగిన బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదు. విద్యకు దూరంగా ఉన్న బాలికల సమగ్ర అభివృద్ధికి పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, విద్య మొదలైనవి కేజీబివి ద్వారా అందవలసి ఉంది. ఇది దేశంలో ఆడపిల్లలు, పేదరికం, వెనుకబాటుతనం ఉన్నంతకాలం కొనసాగవలసిన చర్య. ఇది శాశ్వతమైన పథకంగా ఉండాలి. ఇందులో పని చేస్తున్న వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలి. కాని ప్రభుత్వం తాత్కాలికమైన పథకంగా కొనసాగిస్తూ, ఇందులో కాంట్రాక్టు కార్మికులను నియమిస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నది. ఉదాహరణకు 2004లో కేజీబివి ప్రారంభించగా గత పందొమ్మిది సంవత్సరాలుగా పథకం కొనసాగుతుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా వేలాది మంది కార్మికులు జీవితకాలం పని చేస్తున్నారు. వీరికి ఎలాంటి రక్షణ, సౌకర్యాలు ఉండవు. క్యాజువల్ లీవులు, మెడికల్ లీవులు ఉండవు. గుర్తింపు కార్డులు, బస్ పాసులు ఉండవు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉండదు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ ఉండదు. వెట్టి చాకిరీ చేయించుకుంటూ కనీస వేతనం ఇవ్వకుండా, కార్మికులుగా గుర్తించకుండా ఫ్యాన్సీ పేర్లతో పిలుస్తూ ఒక రకంగా ప్రభుత్వం వీరిని మోసం చేస్తున్నది.

దేశంలో సంపద సృష్టిస్తున్నది శ్రమజీవులే. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం చెబుతున్నది. శాశ్వత ప్రాతిపదికన, కీలక(కోర్) పనులలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతి పెట్టొద్దని కోర్టులు అనేక తీర్పులిచ్చి ప్రభుత్వాలకు చీవాట్లు పెట్టినా కేంద్ర ప్రభుత్వానికి బుద్ధిరావడం లేదు. పైగా కార్మికులు పోరాడి సాధించుకున్న కొద్ది పాటి హక్కులను కూడా కార్మిక హక్కుల సంస్కరణల పేరిట ఉన్న హక్కులను తొలగించే ప్రయత్నం చేస్తున్నది. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వర్కర్ల ఓట్లతో చట్టసభలకు ఎన్నికైనవారు చట్టసభల్లో వీరి గురించి చర్చించరు. మోడీ బేటీ బచావో బేటీ పఢావో అని ఒకవైపు చెప్తూ మరోవైపు పథకాలకు నిధులలో కోత పెడతున్నారు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అంటున్నారు. మరి సబ్ కా వికాస్ లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వర్కర్లు లేరా. మన్ కీ బాత్‌లో కుక్కల గురించి మాట్లాడే ఔదార్యం ఉన్న ప్రధానికి అర్ధాకలితో అలమటిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా?

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల రాజకీయంగా విమర్శ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్... తాను కార్మిక సంక్షేమం పట్ల శ్రద్ధ వహిస్తేనే తన ప్రత్యామ్నాయ మార్గంపై కార్మికులకు విశ్వాసం ఏర్పడుతుంది. అంగన్ వాడీ, ఆశావర్కర్లకు ఇస్తున్న గౌరవ వేతనం పెంచినట్లుగానే కేజీబివి బోధనేతర సిబ్బంది వేతనాలు కూడా పెంచాలి. 2018లో తెలంగాణ రాష్ట్రంలో బాల కార్మికుల, డ్రాపౌట్ల, వీధి బాలుర కోసం అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇవి జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం 29ఉన్నాయి. బోధనేతర సిబ్బందిగా సుమారు 200మంది పని చేస్తున్నారు. కేజీబివి బోధనేతర సిబ్బందికి వర్తించే విధి విధానాలు, పని పద్ధతులు వీరికీ వర్తిస్తాయి. వీరు కూడా కేజీబివి బోధనేతర సిబ్బందితో పాటుగా కనీస వేతనాలు, పని భద్రత, ఇతర మౌలిక సదుపాయాల కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి.

సెల్:9492585106

రాజ్యాంగ పతనంలో రాజకీయుల పాత్ర

రాజ్యాంగ ముసాయిదాను సమర్పిస్తూ ముసాయిదా కమిటీ అధ్యక్షులు అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాణసభ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ప్రజలను హెచ్చరించారు. "పాలకులు చెడ్డవారైతే మంచి రాజ్యాంగమైనా చెడుగా మారుతుంది. మంచివారైతే రాజ్యాంగం చెడ్డదైనా మంచిగా మారుతుంది. రాజకీయ పక్షాల మీద రాజ్యాంగ వ్యవస్థల పనితీరు ఆధారపడుతుంది. దేశం మతాతీతంగా ఉండాలి. మతం రాజ్యాన్ని అతిక్రమిస్తే స్వాతంత్ర్యం దూరమవుతుంది" అని అంబేద్కర్ అంటే... "పాలకులు యోగ్యులు, సమగ్రతా నిబద్ధులు, గుణవంతులయితే లోప యుక్త రాజ్యాంగాన్ని ఉత్తమంగా మార్చగలరు" అన్నారు రాజేంద్ర ప్రసాద్. భవిష్య ప్రజాప్రతి నిధుల చిత్తశుద్ధి, పాలనా విధానాలపై వీరికి ఆరోజే అనుమానం కలిగింది.



ఎస్. హనుమంత రెడ్డి

"భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోడానికి, పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వాతంత్ర్యం చేకూర్చుటకు, వారి వ్యక్తిగౌరవం, జాతి ఐక్యత, అఖండతలను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్ఠా పూర్వకంగా తీర్మానించి 26 నవంబర్, 1949న రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం." సుప్రీంకోర్టు ఈ పీఠికను రాజ్యాంగ మౌలిక సిద్ధాంతంగా ప్రకటించింది. చట్టాలు, రాజ్యాంగ సవరణలు పీఠికలోని అంశాలకు కట్టుబడి ఉండాలన్నది. రాజ్యాంగ ముసాయిదా, నిర్మాణ సభల్లో మితవాదులు ఆనాడే అంబేద్కర్‌కు అనేక అడ్డంకులు కల్పించారు. ఈనాడు ఏకంగా అధికారమే చేపట్టి రాజ్యాంగానికి హైందవ తత్వాన్ని పులుము తున్నారు.

గత ప్రభుత్వాల రాజ్యాంగ అపసవ్యంలో నేరస్తుల రాజకీయాకరణ, రాజకీయ నేరమయం పెరిగాయి. రాజ్యాంగ పీఠిక అశ్రద్ధ చేయబడింది. సామాజికదృక్పథం, త్యాగంతో నిండ వలసిన రాజకీయాలు లాభసాటి లూటీ వ్యాపారంగా మారాయి. రాజ్యాంగ విలువలు దిగజారాయి. ఇందిర 1975లో రాజ్యాంగ అధికరణ 352(1)తో ఎమర్జెన్సీ విధించారు. దీనితో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం బలహీన పడ్డాయి. నియంతృత్వ పోకడ మొదలైంది. కాని సంఘ్ అంటరానితనం పోయింది. తన భావజాలాన్ని ప్రచారంచేసింది. జనసంఘ్, సంఘ్ పరివార్ సంస్థలు బలపడ్డాయి. జనతా ప్రభుత్వంలో అధికారం దక్కింది. ఆ తర్వాత ఇందిరకు, సంఘ్‌కు క్విడ్ ప్రోకో కుదిరింది. అది ఇందిరకు సహకరించింది. ఆమె సంఘ్ గంగాజల్ యాత్ర ప్రారంభించారు. ప్రభుత్వ కమిటీల్లో, చర్చల్లో జనసంఘ్‌కు ప్రాతినిధ్యం కల్పించారు. రాజీవ్ హిందువులను దువ్వడానికి హిందుత్వ మెతక వైఖరి వహించారు. అయోధ్య ఆలయ తలుపులు తెరిపించారు. అయోధ్య నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించి మందిర్ నిర్మిస్తామన్నారు. షాబానో మనోవర్తి సుప్రీంకోర్టు తీర్పును తిరగతిప్పి ముస్లిం మగాళ్ల కోసం చట్టం చేశారు. ఆ తరువాతి ప్రధాని నరసింహారావు బాబ్రీ మసీదు కూల్చివేతకు మౌనంగా సహకరించారు. అయోధ్య మందిర్ నిర్మాణం, అలౌకిక పాలనకు పునాదివేశారు. వాజపేయి ప్రజల ఆస్తుల అమ్మకాలను చట్టబద్ధంచేశారు. ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా ప్రయివేట్లకు అమ్మారు. విద్యాలయాల్లో అశాస్త్రీయాంశాలను ప్రవేశపెట్టారు. విద్యావ్యవస్థ కాషా యీకరణతో రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథానికి నీళ్ళొదిలారు. దేశాన్ని సాంస్కృతికంగా కలుషితం చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రి నరమేధాన్ని సహించి, రాజకీయ మతోన్మాదాన్ని ప్రోత్సహించారు. మతపాలనకు నాందిపలికారు.

ఆర్.ఎస్.ఎస్. (సంఘ్) రాజ్యాంగ మూల



సిద్ధాంతాలకే వ్యతిరేకం. రాజ్యాంగం స్థానంలో 'మనుస్మృతి' అమలు చేయాలంటుంది. "రాజ్యాంగంలో మనదైన అంశమేలేదు. మనుస్మృతి ప్రపంచ సమ్మతి, ప్రశంస, యాదృచ్ఛిక విధేయత, అనుగుణ్యతలను పొందింది. రాజ్యాంగాన్ని శుభ్రపరచాలి. ఏకీకృత ప్రభుత్వం ఏర్పరచాలి." సంఘ్ రెండవ సర్ సంఘ్ చాలక్ గోల్వాల్కర్ వ్యాఖ్యానం ఇది. "రాజకీయాలను హైందవీకరించండి. హిందుత్వాన్ని సైనికీకరించండి" అన్నారు సావర్కర్. ఇప్పుడు మోడీ సర్కార్ ప్రజా రాజ్యాంగాన్ని పాలక పక్షపాత గ్రంథంగా మారుస్తోంది. సర్వసత్తాక స్థానంలో ఏకసత్తాకం తెస్తోంది. రాజ్యాంగంలో పేర్కొన్న సామ్యవాదం అసమానతలను నిరోధిస్తుంది. లౌకికత్వం రాజ్యాన్ని, మతాన్ని వేరుచేస్తుంది. ప్రజలను సోదరులుగా, మనుషులుగా తీర్చిదిద్దుతుంది. కానీ నేటి ప్రభుత్వం ఈ పదాలను రాజ్యాంగం నుంచే తొలగించాలని ప్రయత్నిస్తోంది. సామ్యవాదం మరిచి అసమానతలను పెంచి కార్పొరేట్ల ప్రభుత్వంగా మారింది. ప్రజాస్వామ్య, గణతంత్ర విలువలకు తిలోదకాలిచ్చింది. హేతు, భౌతిక, మానవ వాదాలను ప్రోత్సహించటం లౌకిక రాజ్య లక్షణం. గత ప్రభుత్వాల్లో లౌకిక భావం నిర్వీర్యమైంది. బీజేపీ సర్కార్ హిందూమత విశ్వాసాన్నే దేశభక్తిగా మారుస్తోంది. లౌకికత్వాన్ని హిందుత్వానికి ముడేసి హిందూత్వనే భారతీయతగా చెపుతోంది. సంస్థలన్నిటినీ సంఘ్ తాత్వికులతో నింపి, బలహీన పర్చింది. నియంతృత్వ ధోరణలతో రాజ్యాంగాన్ని ఎగతాళిచేసింది. పౌరసత్వ సవరణ చట్టంలో రాజ్యాంగ సమానత్వ అధికరణలు 14-18లను తిరస్కరిస్తుంది. సామాజిక సౌభ్రాతృత్వాన్ని మంటగలిపుతోంది. తన నిరంకుశ స్వేచ్ఛను, కార్పొరేట్ల దోపిడీ స్వేచ్ఛను పెంచుకుంటూ ప్రజల స్వేచ్ఛలను హరిస్తోంది. తమ దుశ్చర్యలను, తాత్వికతను ప్రశ్నించినవారిని తప్పుడు కేసులతో అరెస్టు చేయించి, జాతి నిర్మాతల గౌరవాన్ని కించ పరుస్తోంది. లౌకికత్వం, అంతర్జాతీయత, బహుళ సంస్కృతులతో పూర్వ కీర్తిప్రతిష్టలు నశించాయని ఫాసిజం నమ్మకం. దీనికి మతోన్మాదం తోడ్పడింది. భారతీయ సౌభ్రాతృత్వం, అంతర్జా తీయ మానవత్వం లేకుండా దేశ సమగ్రత, సమైక్యతలకు సంపూర్ణత లేదు. రాజ్యాంగ మనుగడ లేదు.

బీజేపీ సర్కార్ లక్షల్లో సంఘ్ కార్యకర్తలను పోలీసులుగా నియమించుకుందని, న్యాయవాదులుగా నమోదుచేసుకుందని మంగళూరు బీజేపీ శాసన సభ్యుడు ఏడేండ్ల క్రితమే వెల్లడించారు. ఇప్పుడు న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తికే తూట్లుపొడుస్తోంది. ఇటీవలి కోర్టు తీర్పులన్నీ బీజేపీ కోరుకున్నట్లే రావడం యాదృచ్ఛికం కాదని బీజేపీ నాయకులే అంటున్నారు. మీడియా పాలకపక్ష కార్పొరేట్ల చేతుల్లో చేరింది. ప్రజాసంపదను కార్పొరేట్లకు దోచిపెట్టే చౌర్యోన్మాదస్వామ్యంగా ప్రజాస్వామ్యాన్ని మార్చింది. మతవాదం ఫాసిజానికి దారితీస్తోంది. జైళ్ళలో ఉండాల్సినవారు కుర్చీలెక్కి రాజ్యాంగ బాధ్యత మరిచారు. ఆ బాధ్యతను తలకెత్తుకొన్న సమాజ నిర్మాతలను జైళ్ళలో కుక్కారు. గతంలోలేని రీతిలో, స్థాయిలో రాజ్యాంగం ప్రమాదంలో పడింది.

అంబేద్కర్ అనుమానాలు నిజాలయాయి. ఆయన చెప్పినట్టు ఇప్పుడు స్వాతంత్ర్యం, రాజ్యాంగాల రక్షణ బాధ్యత ప్రజలదే. ప్రత్యామ్నాయ పార్టీలు సైద్ధాంతిక, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక పద్ధతులతో ఎదగాలి. విద్యార్థులు, యువత, పౌరులు రాజ్యాంగ హక్కులు, బాధ్యతలు, పౌర జ్ఞానం, రాజ్యాంగ వక్రీకరణ నష్టాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్గస్వభావం, సామ్యవాదం, ఫాసిజంలపై అవగాహన పెంచుకోవాలి. ప్రజా స్వామ్యం, రాజ్యాంగాలను సమాజానికి అనుసంధానించి ప్రచారం చేయాలి. బుద్ధిజీవులు రాజ్యాంగరక్షణలో భాగస్వాములు కావాలి.

సెల్:9490204545

అంబేద్కర్ అనుమానాలు నిజాలయాయి. ఆయన చెప్పినట్టు ఇప్పుడు స్వాతంత్ర్యం, రాజ్యాంగాల రక్షణ బాధ్యత ప్రజలదే. ప్రత్యామ్నాయ పార్టీలు సైద్ధాంతిక, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక పద్ధతులతో ఎదగాలి. విద్యార్థులు, యువత, పౌరులు రాజ్యాంగ హక్కులు, బాధ్యతలు, పౌరజ్ఞానం, రాజ్యాంగ వక్రీకరణ నష్టాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్గస్వభావం, సామ్యవాదం, ఫాసిజంలపై అవగాహన పెంచుకోవాలి. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలను సమాజానికి అనుసంధానించి ప్రచారం చేయాలి. బుద్ధిజీవులు రాజ్యాంగరక్షణలో భాగస్వాములు కావాలి.

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పొడవైనది. గణతంత్ర దినోత్సవంగా జరుపుకునే 26 జనవరి 1950న ఇది చట్టబద్ధంగా అమలు చేయబడింది. రాజ్యాంగ అసెంబ్లీలోని 299 మంది సభ్యులలో 15 మంది మహిళలు ఉన్నారు. కాని వీరి గురించి అంతగా బయటి ప్రపంచానికి తెలియదు. వారిలో ప్రతి ఒక్కరు ఆనాడు ఒక్కో చరిత్ర సృష్టించిన వారు. బాల్య వివాహాలపై పోరాడి, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారిని ఉద్ధరించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు. స్వాతంత్ర్య సమరయోధులుగా, న్యాయవాదులుగా, సంస్కరణవాదులుగా, రాజకీయ నాయకులు తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ 15 మంది మహిళల జీవితాలను ఒకసారి చూద్దాం.





రాజ్యాంగ రూపకల్పనలో మహిళలు

దాక్షాయణి వేలాయుధన్

34 ఏండ్ల వయసులో దాక్షాయణి అసెంబ్లీలో అతి పిన్న వయస్కురాలు. కొచ్చిన్‌లోని పులయ కమ్యూనిటీకి చెందిన ఆమె తన కమ్యూనిటీలో చదువుకున్న మొదటి తరం మహిళల్లో ఒకరు. 1945లో కొచ్చిన్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు నామినేట్ అయ్యారు. అసెంబ్లీ మొదటిసారి సమావేశమైన పది రోజుల తర్వాత దాక్షాయణి దాని ముందు నిలబడి తన మొదటి ప్రసంగం చేశారు.

అమ్ము స్వామినాథన్

ప్రారంభం నుండి బలమైన స్వరాన్ని వినిపించేవారు అమ్ము. తను 13 సంవత్సరాల వయసులో వివాహం చేసుకోవలసి వచ్చినప్పుడు కొన్ని షరతులు పెట్టారు. వీటిలో మద్రాసుకు వెళ్లి ఆంగ్ల విద్యను పొందడం లాంటివి కూడా ఉన్నాయి. 1914లో ఆమె రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. మూడేండ్ల తర్వాత 1917లో అన్నీ బిసెంట్, మార్గరెట్ కజిన్స్, మాలతీ పట్వర్ధన్, శ్రీమతి దాదాభోయ్, శ్రీమతి అంబుజమ్మాల్ వంటి ఇతర ప్రముఖులతో కలిసి ఉమెన్స్ ఇండియా అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు. 1934లో మద్రాసు నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అణచివేత, కుల వ్యవస్థ నిర్మూలన కోసం పని చేసిన ఒక దృఢమైన న్యాయవాది అమ్ము.

తహంసా జీవరాజ్ మెహతా

"పురుషులందరూ స్వేచ్ఛగా, సమానంగా జన్మించారు" అన్న దాన్ని "మానవులందరూ స్వేచ్ఛగా, సమానంగా జన్మించారు" అని సవరించబడింది. ఈ మార్పు చిన్నదే అయినప్పటికీ దాని ప్రభావం చాలా విస్తృతమైనది. అయితే దీని క్రెడిట్ పూర్తిగా హంసా జీవరాజ్ మెహతాకే దక్కుతుంది. 1897 జూలై 3న సంపన్నుల కుటుంబంలో జన్మించిన హంసా తండ్రి మనుభాయ్ నందశంకర్ మెహతా, అప్పటి బరోడా దివాన్. ఆమె చిన్నతనంలో ఇంగ్లాండ్ వెళ్లి భారతదేశానికి తిరిగి వచ్చే ముందు సోషియాలజీ, జర్నలిజం పూర్తి చేశారు. హంసా సహాయ నిరాకరణ, స్వదేశీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఆమె 1937లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ స్థానం నుండి మొదటి ప్రావిన్షియల్ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. కౌన్సిల్‌లో రెండు పర్యాయాలు (1937-39, 1840-49) పనిచేశారు. తదనంతరం రాజ్యాంగ సభలో చేరారు.



లీలా రాయ్

అక్టోబరు 1900లో అస్సాంలోని గోల్‌పరాలో జన్మించిన లీలా 1923లో ఢాకా విశ్వవిద్యాలయం నుండి ఎమ్మె పట్టా పొందిన మొదటి మహిళ. అదే సంవత్సరంలో ఆమె సామాజిక, రాజకీయాలను ప్రోత్సహించే, బోధించే మహిళల కోసం 'దీపాలి సంఘ'ను కూడా స్థాపించారు. విద్యకు గొప్ప మద్దతుదారు. ఆమె ఢాకాలో మహిళల కోసం రెండవ పాఠశాలను ఏర్పాటు చేశారు. మార్షల్ ఆర్ట్స్, వృత్తి శిక్షణకు ప్రాధాన్యతనిచ్చారు. ఈమె రచయిత్రి కూడా. 1931లో జయశ్రీని ప్రచురించడం ప్రారంభించారు. ఇది మహిళా రచయితలచే నిర్వహించబడిన మొదటి పత్రిక. లీలా 9 డిసెంబర్ 1946న బెంగాల్ నుండి రాజ్యాంగ పరిషత్ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. బెంగాల్ నుండి ఎన్నికైన ఏకైక మహిళా సభ్యురాలు.

దుర్గాబాయి దేశ్‌ముఖ్

మొదట సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు దుర్గాబాయికి 12 ఏండ్లు. 1936లో ఆమె ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఇది తర్వాత మద్రాసు నగరంలో గొప్ప విద్య, సామాజిక సంక్షేమ సంస్థగా మారింది. "నేను చట్టాన్ని అధ్యయనం చేయాలని నిర్ణయించుకున్నాను. తద్వారా మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందించి, తమను తాము రక్షించుకోవడానికి వారికి సహాయం చేయగలను" అని ఆమె తన ఆత్మకథలో రాసుకున్నారు. అందుకే జైలు శిక్ష తర్వాత ఆమె రాజకీయాల నుండి విద్యపై దృష్టి మళ్లించారు. దుర్గాబాయి న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఉధృతంగా ఉన్నప్పుడు మద్రాసు బార్‌లో చేరారు. ఆమె 1946లో రాజ్యాంగ పరిషత్‌లోకి ప్రవేశించారు.

బేగం ఐజాజ్ రసూల్

రాజ్యాంగ పరిషత్‌లోని ఏకైక ముస్లిం మహిళా సభ్యురాలు ఐజాజ్ రసూల్. 1937లో తన మొదటి ఎన్నికల్లో రిజర్వ్‌డ్ కాని స్థానం నుండి గెలిచి ఉత్తరప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలయ్యారు. అప్పుడే అధికారికంగా పర్దాను వదులుకున్నారు. రాజకీయ కుటుంబం నుండి వచ్చిన రసూల్ చిన్నతనంలోనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆమె తన తండ్రి జుల్ఫికర్ అలీ ఖాన్‌తో పాటు వివిధ సమావేశాలకు వెళ్లేవారు. కొన్నిసార్లు అతని కార్యదర్శిగా నోట్స్ కూడా తీసుకునేవారు. 1952 నుండి 1958 వరకు భారత జాతీయ కాంగ్రెస్‌కు రాజ్యసభ సభ్యురాలిగా సేవలందించారు. పదిహేనేళ్లకు పైగా భారత మహిళా హాకీ సమాఖ్య అధ్యక్షురాలిగా కూడా పనిచేశారు.

కమల చౌదరి

1930లో శాసనోల్లంఘన ఉద్యమంలో అత్యంత చురుకైన మహిళా సభ్యులలో ఒకరుగా పేరుగాంచిన మహిళ కమల. ఆ కాలంలో అనేకసార్లు జైలుకెళ్లారు. 1946లో మీరట్‌లో జరిగిన కాంగ్రెస్ 54వ సదస్సులో ఆమె ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1947 నుండి 1952 వరకు రాజ్యాంగ పరిషత్‌లో సభ్యురాలిగా కొనసాగారు. కమలా నిష్ణాతులైన రచయిత్రి, లింగ వివక్ష, దోపిడీపై విస్తృతంగా రాశారు.

సుచేతా కృపాలానీ

స్వాతంత్ర్య సమరయోధురాలు, రాజ్యాంగ పరిషత్ సభ్యురాలు, ముఖ్యమంత్రి, ప్రతిచోటా మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన సుచేతా కృప్లానీ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో చాలా కీలక పాత్ర పోషించారు. ఆమె 1940లో ఐఎన్‌సీలో మహిళా విభాగాన్ని స్థాపించడానికి బాధ్యత వహించారు. దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తన ప్రసిద్ధ "ట్రిస్ట్ విత్ డెస్టినీ" ప్రసంగం చేయడానికి ముందు వందేమాతరం, సారే జహాన్ సే అచా, జన గణ మన పాటలను పాడటానికి ఆమెపే ఆహ్వానించబడినప్పుడు ఆమె రాజకీయ జీవితంలో గర్వించదగిన క్షణాలలో ఒకటిగా చెప్పుకుంటారు.

మాలతీ చౌదరి

ఒడిశాకు చెందిన రాజ్యాంగ సభ సభ్యురాలు మాలతి సమాజంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి అపారమైన కృషి చేశారు. 16 ఏండ్ల వయసులో ఆమె శాంతినికేతన్ చేరుకుంది. అక్కడ ఆమె విశ్వభారతి విశ్వవిద్యాలయంలో చదువుకుంది. తర్వాత ఒడిషా ముఖ్యమంత్రి అయ్యి 1927లో ఒడిషాకు మారిన నబక్రుష్ణ చౌధురిని వివాహం చేసుకుంది. సత్యాగ్రహ ఉద్యమంలో ఆమె, ఆమె భర్త కీలక పాత్ర పోషించారు. ఒడిశాలోని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాజీరౌత్ ఛత్రవాస్ వంటి అనేక సంస్థలను ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆమెకు ఉంది.

పూర్ణిమా బెనర్జీ

ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా, 1930ల చివరలో, 1940లలో స్వాతంత్ర్య ఉద్యమంలో అగ్రగామిగా నిలిచిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహిళల నెట్‌వర్క్‌లో పూర్ణిమ ఒకరు. సామ్యవాద భావజాలం పట్ల తన నిబద్ధతను ప్రదర్శిస్తూ రాజ్యాంగ సభలో ఆమె చేసిన ఉద్వేగభరితమైన, ఆవేశపూరిత ప్రసంగం ఆమెకు తరచుగా గుర్తుకు వచ్చే వాటిలో ఒకటి. సత్యాగ్రహ, క్విట్ ఇండియా ఉద్యమ నిరసనల సమయంలో జైలు శిక్ష అనుభవించిన ఆమె జైలు నుండి తన బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పూర్తి చేశారని నివేదికలు చెబుతున్నాయి.

సరోజినీ నాయుడు

"నైటింగేల్ ఆఫ్ ఇండియా" అని పిలువబడే సరోజినీ నాయుడు 1925లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేసిన మొదటి భారతీయ మహిళ. ఆమె భారత రాష్ట్ర గవర్నర్‌గా కూడా చేశారు. లండన్‌లోని కింగ్స్ కాలేజీ తర్వాత కేంబ్రిడ్జ్‌లో చదివిన ఆమె సహాయ నిరాకరణ ఉద్యమం వైపు ఆకర్షితురాలయారు. 1924లో ఆఫ్రికా అంతటా పర్యటించి అక్కడి భారతీయుల అభిరుచులను అర్థం చేసుకోవడంలో గడిపారు. 1914లో ఆమె రాయల్ సొసైటీ ఆఫ్ లిటరేచర్‌కి ఫెలోగా ఎన్నికయ్యారు. 1917లో భారతీయ స్త్రీల పరిస్థితిలో సంస్కరణల శ్రేణిని డిమాండ్ చేయడానికి మోంటాగు-చెమ్స్‌ఫోర్డ్ కమిటీని కలిసేందుకు మహిళా ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు.

రాజకుమారి అమృత్ కౌర్

1927లో ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్‌కు సహ వ్యవస్థాపకురాలిగా, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన మానవతావాది రాజకుమారి అమృత్. ఆమె ట్యూబర్‌క్యులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ లెప్రసీ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ని ఏర్పాటు చేశారు. లీగ్ ఆఫ్ రెడ్‌క్రాస్ సొసైటీస్ గవర్నర్ల బోర్డు వైస్-ఛైర్‌గా, సెయింట్ జాన్స్ అంబులెన్స్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీకి అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. బాల్య వివాహాలు, పర్దా వ్యవస్థను నిర్మూలించడానికి కృషి చేశారు. ఈమె దేశానికి మొదటి మహిళా క్యాబినెట్ మంత్రి కూడా.

అన్నీ మస్కరేన్

అన్నీ రాజ్యాంగ పరిషత్‌లో ట్రావెన్‌కోర్, కొచ్చిన్ యూనియన్‌కు ప్రాతినిధ్యం వహించాయి. అసెంబ్లీలో చర్చల సందర్భంగా ఆమె ఫెడరలిజం గురించి చాలా ఉద్వేగంగా మాట్లాడారు. మొదటి లోక్‌సభకు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికయ్యారు. కేరళ నుంచి లోక్‌సభకు ఎన్నికైన తొలి మహిళగా రికార్డు సృష్టించారు.

విజయలక్ష్మి పండిట్

విజయలక్ష్మి పండిట్‌కి జవహర్‌లాల్ నెహ్రూ సోదరిగానే కాకుండా మంచి గుర్తింపు ఉంది. స్వాతంత్ర్య సమరయోధురాలు, క్విట్ ఇండియా ఉద్యమంతో సహా అనేక సందర్భాల్లో జైలుకెళ్లారు. దేశపు మొట్టమొదటి మహిళా క్యాబినెట్ మంత్రి, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి మొదటి ఆసియా అధ్యక్షురాలు

రేణుకా రే

రేణుకా రే భారతదేశ స్వాతంత్ర్యం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. ఐసీఎస్ అధికారి, సామాజిక కార్యకర్త కుమార్తెగా రేణుకా రే లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి బీఏ పూర్తి చేసి భారతదేశానికి తిరిగి వచ్చి ఆల్ ఇండియా ఉమెన్ కాంగ్రెస్‌లో చేరారు. రాజ్యాంగం మహిళల సమానత్వాన్ని గుర్తించడంలో కీలకపాత్ర పోషించారు. 1943 నుండి 1946 వరకు చురుకైన రాజకీయ జీవితాన్ని గడిపారు.

- సలీమ

సర్కారు బడుల్లో జోష్

(మొదటిపేజి తరువాయి)

ప్రకారం.. 2018-2022 మధ్యలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారుల నమోదు పెరిగింది. కోవిడ్ మహమ్మారి అనంతరం దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రయివేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను తీసుకున్న చిన్నారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2018లో ప్రభుత్వ స్కూళ్లలో చేరిన పిల్లల సంఖ్య 65.6 శాతంగా ఉండగా.. 2022లో అది 72.9 శాతానికి పెరిగింది. ఆరు నుంచి 14 ఏండ్ల మధ్య వయసున్న చిన్నారుల్లో 98.4 శాతం మంది ప్రస్తుతం ఒక రకమైన సరైన విద్యలో నమోదు చేయబడ్డారు.

మరోపక్క, అన్ని తరగతుల స్కూల్ చిన్నారుల పఠనాశక్తి 2012కు ముందు స్థాయి వరకు పడిపోయాయి. అలాగే కనీస గణిత నైపుణ్యాలు 2018 స్థాయిలకు పడిపోవటం గమనార్హం. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో బాల,బాలికల గ్రైవ్యాజరు కనిపించింది. రెండో తరగతి స్థాయి పాఠాలను చదవగలిగే మూడో తరగతి పిల్లల శాతం ప్రభుత్వ ప్రయివేటు స్కూళ్లలో 2018లో 27.3 శాతం నుంచి 2022లో 20.5 శాతానికి పడిపోయింది. ఈ తగ్గుదల ప్రతి రాష్ట్రంలోనూ కనిపించింది. 2018లో పఠనా స్థాయి అధికంగా ఉన్న రాష్ట్రాలలో అదే ఏడాది నుంచి పది శాతం కంటే ఎక్కువ పాయింట్లు పడిపోయిన రాష్ట్రాల జాబితాలో హిమాచల్ ప్రదేశ్ (47.7 శాతం నుంచి 28.4 శాతం), హర్యానా (46.4 శాతం నుంచి 31.5 శాతం) లు ఉన్నాయి.

సేఫ్టీ ఆడిట్ నిర్వహించండి : మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లో భారీ, ఎత్తయిన భవనాలు, వ్యాపార, వాణిజ్య భవనాలు, ఆస్పత్రులు, పాఠశాలలు, అపార్టుమెంట్లలో సేఫ్టి ఆడిట్ నిర్వహించాలని రాష్ట్ర ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో మంత్రులు నిర్ణయించారు. సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన ముగ్గురి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందచేయాలని ఆదేశించారు. సికింద్రాబాద్‌లో ఇటీవల జరిగిన భారీ అగ్ని ప్రమాదం నేపథ్యంలో ఫైర్ సేఫ్టీ అనుమతులు లేని భవనాలపై చేపట్టాల్సిన చర్యలపై బీఆర్కే భవన్‌లో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కే తారకరామారావు, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీకుమార్, జీహెచ్ఎంసీ డిప్యూటి మేయర్ మోతే శ్రీలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేశ్ యువగళం

(మొదటిపేజి తరువాయి)

చేశారు. పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలతో సంఘీభావం ప్రకటించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. టీడీపీ వర్ధిల్లాలి, ఎన్టీఆర్ అమర్ రహే, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి, యువగళం ప్రతిధ్వనించాలి, సైకో పోవాలి - సైకిల్ రావాలి తదితర నినాదాలతో ఎన్టీఆర్ ఘాట్ పరిసరాలు మార్మోగాయి. పాదయాత్రకు బయలుదేరే ముందు తల్లిదండ్రులు నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరికి లోకేష్ పాధాభివందనం చేశారు. అత్తమామలు నందమూరి బాలకష్ణ, వసుంధర ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన భార్య బ్రాహ్మణి తిలకం దిద్ది, హారతి ఇచ్చి పాదయాత్రకు సాగనంపారు. ఈ యాత్ర సందర్భంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకం కావాలనీ, స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి మార్గాలను అన్వేషించాలని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, పార్టీ సమన్వయకర్త కంభంపాటి రామమోహన్ రావు, నాయకులు టి. జ్యోత్స్న, కాట్రగడ్డ ప్రసూన, షకీలా రెడ్డి, పొగాకు జయరామ్ చందర్, పర్లపల్లి రవీందర్, పి. సాయిబాబా, బొల్లారపు శ్రీనివాస్, ఏపీ టీడీపీ నాయకులు ఎం.ఎ. షరీఫ్, బుద్దా వెంకన్న, దామరచర్ల జనార్ధన్, కేశినేని చిన్ని జి.వి. రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పొత్తూరు రామరాజు, మర్రి ప్రసాద్, సయ్యద్ మొసిన్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా

(మొదటిపేజి తరువాయి)



చైర్‌పర్సన్ కన్నీరు పెట్టుకుంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. జగిత్యాల పట్టణంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రశ్నిస్తున్నామన్న కోపంతో ఎమ్మెల్యే అడుగడుగునా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "మీకు పిల్లలు ఉన్నారు.. వ్యాపారాలు ఉన్నాయి.. జాగ్రత్త" అంటూ బెదిరించడంతోపాటు డబ్బుల కోసం కూడా డిమాండ్ చేశారని ఆరోపించారు. డబ్బులు ఇచ్చుకునే పరిస్థితుల్లో తాము లేమని చెప్పినా వినిపించుకోకుండా అహంకారపూరితంగా వ్యవహరించారన్నారు. బీసీ బిడ్డ ఎదుగుతుందని ఓర్వలేక తనపై కక్షగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు అడ్డొస్తూ, తనకు చెప్పకుండా ఎలాంటి అభివృద్ధి పనులూ చేయొద్దని హుకుం జారీ చేస్తున్నారని చెప్పారు. తాను నరక ప్రాయంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిలో కొనసాగుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తన స్నేహితుడి పెట్రోల్ బంకు కోసం జంక్షన్ చిన్నగా చేసి కట్టారని, డివైడర్ ఎత్తు తగ్గించారని తాను అధికారులను అడిగితే "నీకు సంబంధం లేని విషయం" అంటూ వారి ముందే ఇష్టారీతిన ఎమ్మెల్యే అవమానించారని ఆమె వాపోయారు. మూడు ఏండ్లుగా నరకం అనుభవిస్తున్నానని, ప్రజాసేవలో నిమగ్నం అయిన తనను నిత్యం వేధింపులకు గురి చేయడమే పనిగా పెట్టుకున్నారని, చివరకు వార్డు సందర్శన కార్యక్రమం చేపట్టినా తప్పేనంటూ మాట్లాడారని ఆరోపించారు. ఆర్డీఓ కన్నా తక్కువ ప్రొటోకాల్ ఉండే మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిలో ఉండి జిల్లా స్థాయి అధికారులను ఎలా కలుస్తున్నావంటూ ఆగ్రహం వ్యక్తం చేశారని చెప్పారు. ఎమ్మెల్యే ఈ విధంగా వ్యవహరించడం సరికాదని, అవిశ్వాసం కూడా ఆయన ఆడిన డ్రామానేనని ఆమె ఆరోపించారు. సస్పెండ్ చేస్తానని కమిషనర్‌ను బెదిరించడంతోనే ఆయన లీవ్‌పై వెళ్లిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కనీసం తనకు మాట్లాడే స్వేచ్ఛ కూడా ఇవ్వలేదని, ఆయన ఇచ్చిన స్క్రిప్టే చదవాలని శాసించారన్నారు. మంత్రి కేటీఆర్‌ను, ఎమ్మెల్సీ కవితను కలవకూడదని ఒత్తిళ్లకు గురి చేశారన్నారు. సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత పేర్లు ప్రస్తావించకూడదని హుకుం జారీ చేశారని ఆరోపించారు. తన రాజీనామా పత్రాన్ని కలెక్టర్‌కు ఇవ్వనున్నట్టు తెలిపారు. అయితే, ఈనెల 23న అధికార పార్టీకి చెందిన 27 మంది కౌన్సిలర్లు మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా సంతకాలు చేసి ఆ పత్రాన్ని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు అందజేశారు. కౌన్సిలర్లు చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమౌతున్న తరుణంలో ఆమె తన పదవికి రాజీనామా చేశారు.

రాష్ట్ర అర్థగణాంక శాఖ నివేదిక విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర అర్థగణాంక శాఖ నివేదికను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. బుధవారం హైదరాబాద్‌లోని గణాంక భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారులు డాక్టర్ జి.ఆర్ రెడ్డి, అర్థగణాంక శాఖ డైరెక్టర్ జి దయానందం, రాష్ట్ర రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టీఎస్ డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామకృష్ణ, కన్సల్టెంట్ రామభద్రం, స్టాటిస్టికల్ అదనపు డైరెక్టర్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పురోగతి, జీడీపీ, అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరాలను ఈ ప్రచురణలో సవివరంగా పేర్కొన్నారు.

నేడు కిసాన్ ట్రాక్టర్స్ మార్చ్

20 రాష్ట్రాల్లో నిర్వహణకు ఏర్పాట్లు

- హర్యానాలోని జింద్‌లో భారీ కిసాన్ మహాపంచాయత్‌కు సన్నాహాలు

న్యూఢిల్లీ : రైతుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు (గురువారం) దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ట్రాక్టర్స్ మార్చ్ నిర్వహించనున్నది. రైతులు జాతీయ జెండాను ఎగురవేసిన తరువాత ట్రాక్టర్ ర్యాలీలు, పాదయాత్రలు, సమావేశాలను నిర్వహించనున్నట్టు ఎస్కేఎం తెలిపింది. దేశవ్యాప్తంగా 300 జిల్లాలను కవర్ చేస్తూ 20 కంటే ఎక్కువ రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొంది. చారిత్రాత్మక రైతు పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులందరికీ నివాళులు అర్పిస్తామని తెలిపింది. జిల్లా కలెక్టర్లకు మెమోరాండం అందజేస్తామని పేర్కొంది. జనవరి 26న

హర్యానాలోని జింద్‌లో రైతుల భారీ కిసాన్ మహాపంచాయత్ జరగనున్నది. ఎస్కేఎం ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు 2021 జనవరి 26న బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను ఎస్కేఎం బట్టబయలు చేస్తుంది. కిసాన్ ఐక్యత బలమైన ప్రదర్శనలో మహాపంచాయత్ సమావేశమై భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొంది. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్న ఫాసిస్ట్, మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా మహాపంచాయత్ ఒక ధృఢమైన సందేశాన్ని పంపుతుందనీ, అదే సమయంలో రైతుల సమస్యలను కూడా లేవనెత్తుతుందని ఎస్కేఎం తెలిపింది.

రైతు హంతకుడైన ఆశిష్ మిశ్రాకు బెయిలా..? ఎస్కేఎం దిగ్భ్రాంతి

లఖింపూర్ ఖేరీ వద్ద పట్టపగలు తన వాహనంతో నలుగురిని హతమార్చిన కేంద్రమంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాకు ఎనిమిది వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం పట్ల సంయుక్త కిసాన్ మోర్చా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.

అయితే ఆశిష్ మిశ్రా విడుదలైన వారంలోపు యూపీ వదిలి వెళ్లాలనీ, ఢిల్లీ, యూపీల్లో ఉండకూడదని ఉత్తర్వు నిర్దేశించడం కొంత ఓదార్పునిస్తుందని పేర్కొంది. ఈ మేరకు బుధవారం ఎస్కేఎం ప్రకటన విడుదల చేసింది. బీజేపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించే రైతులను చంపేస్తానని మంత్రి బెదిరించడంతోపాటు... రైతులను హత్య చేయడం హింసాత్మక చర్య అని పేర్కొంది. మిశ్రా అధికార బీజేపీకి అనుబంధంగా ఉన్న శక్తివంతమైన రాజకీయ నాయకుడు, ఆయన విడుదల సాక్షులను బాగా భయపెడుతున్నదనీ, విచారణను ప్రమాదంలో పడేస్తుందని ఎస్కేఎం ఆందోళన వ్యక్తం చేసింది. బీజేపీ నేతృత్వంలోని యోగి ప్రభుత్వం ఆశిష్ మిశ్రాను అరెస్టు చేయడం, అభియోగాలు మోపడం పట్ల మృదువుగా వ్యవహరిస్తోందనీ, చివరికి సుప్రీంకోర్టు స్వతంత్ర దర్యాప్తు, చర్యకు ఆదేశించాల్సి వచ్చిందని గుర్తుంచుకోవాలని సూచించింది.

మిశ్రా న్యాయాన్ని ఎలా దారి మళ్లిస్తాడో, తప్పుదోవ పట్టిస్తాడో ఊహించవచ్చని పేర్కొంది. లఖింపూర్ ఖేరీ దోషులను త్వరగా శిక్షించాలని, అజయ్ మిశ్రా టేనిని కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని ఎస్కేఎం డిమాండ్ చేస్తునే ఉన్నదనీ, కాని ఈ రెండూ నెరవేరలేదని పేర్కొంది. సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ దానిని మరింత పొడిగించకూడదని కోరింది. ఆశిష్ మిశ్రా, ఆయన తండ్రి అజయ్ మిశ్రా సమాజానికి ముప్పు అని పేర్కొంది. లఖింపూర్ ఖేరీ ఘటనలో జైల్లో మగ్గుతున్న అమాయక రైతులకు శాశ్వత బెయిల్ మంజూరు చేయాలనీ, వారిపై పెట్టిన నకిలీ కేసులను ఉపసంహరించుకోవాలని ఎస్కేఎం డిమాండ్ చేసింది.

జేఎన్‌యూలో రణరంగం

(మొదటిపేజి తరువాయి)

ప్రదర్శనను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. వైఫై, విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. అయినా మన కార్యక్రమం ఆగిపోదు" అని చెప్పారు. "కార్యక్రమం జరగకుండా వర్సిటీ యాజమాన్యం అడ్డంకులు సృష్టించింది. విద్యుత్ సరఫరా నిలిపివేయటం పిరికిచర్య. అన్ని రకాల భావాలపై చర్చించే వేదికగా ఈ వర్సిటీకి పేరుంది. అయితే ఇప్పుడు వర్సిటీ యాజమాన్యం వ్యవహరించిన తీరు విద్యాసంస్థ ప్రతిష్టను దెబ్బతీసింది"అని ఒక విద్యార్థి అన్నారు.

చూడొద్దు..అంటూ నోటీసు

డాక్యుమెంటరీ చూడొద్దు, ప్రదర్శనలో పాల్గొనద్దు..అంటూ సోమవారం నాడు జేఎన్‌యూ యాజమాన్యం విద్యార్థులను బెదిరించింది. జేఎన్‌యూఎస్‌యూ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అనుమతులు లేవని పేర్కొంది. ఇదిలా ఉండగా, మంగళవారం రాత్రి కమ్యూనిటీ సెంటర్ వద్ద జరిగిన రాళ్లదాడి, గాజుపెంకల దాడి..ఏబీవీపీ కార్యకర్తల పనేనని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) ఆరోపించింది. దాడి ఘటనను తీవ్రంగా ఖండించింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు రాజకీయాలకు వ్యతిరేకంగా విద్యార్థులంతా గళమెత్తుతారని, ప్రజాస్వామిక గొంతు వినిపిస్తారని ఒక ప్రకటనలో ఏఐఎస్ఏ తెలిపింది.

జామియా మిలియా

బుధవారం ఢిల్లీ జామియా మిలియా వర్సిటీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన డాక్యుమెంటరీ ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. పదుల సంఖ్యలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం సాయంత్రం వర్సిటీ ప్రధాన గేటును మూసేసిన పోలీసులు, విద్యార్థులను లోపలికి అనుమతించలేదు. దీంతో గేటు వద్ద విద్యార్థులు పెద్ద సంఖ్యలో గుమికూడారు. ఫతేపూర్ బేరిలోని క్యాంపస్‌కు 20 కి.మీ దూరంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థుల్ని పోలీసులు అరెస్టు చేయటం ఏంటని 'ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్' (ఏఐఎస్ఏ) ప్రశ్నించింది. అరెస్టయిన కార్యకర్తల మొబైల్ ఫోన్లను పోలీసులు లాక్కున్నారని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐఎస్ఏ ఒక ప్రకటన జారీచేసింది. అరెస్టు చేసిన విద్యార్థుల్ని పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో బుధవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో డాక్యుమెంటరీ ప్రదర్శన చేపట్టగా, డాక్యుమెంటరీ ప్రసారమవుతుండగా...మధ్యలో పోలీసులు రంగంలోకి దిగి కార్యక్రమాన్ని నిలిపివేశారు.

పౌష్టికాహారంలో కామారెడ్డి వెనుకబాటు

(మొదటిపేజి తరువాయి)

లోపంతో బాధపడుతున్నట్టు అధికారులు గుర్తించారు. 2021-22 లో 21,03,194 మంది చిన్నారులు అదనపు పౌష్టికాహారం కోసం నమోదు చేసుకోగా వారిలో 57.9 శాతం మంది అంటే 12,18,336 మందికి మాత్రమే పౌష్టికాహారం అందుతుండటం గమనార్హం. ఇందులోనూ 78.4 శాతంతో సిద్దిపేట మొదటి స్థానంలో నిలవగా కేవలం 20.9 శాతం మందితో కామారెడ్డి చివరి స్థానంలోకి దిగజారింది. తల్లులకు అదనపు పౌష్టికాహారం అందించే కార్యక్రమానికి 4,82,242 మంది నమోదు చేసుకోగా 2,58,562 (53.6 శాతం) మందికి మాత్రమే అది అందుతున్నది. ఈ కేటగిరీలో 62.9 శాతంతో జగిత్యాల మొదటి స్థానంలో ఉండగా, 26.9 శాతంతో కామారెడ్డి చివరి స్థానంలో నిలిచింది. ప్రసవాల సమయంలో జరిగే మరణాలు 2019లో లక్షకు 56గా ఉండగా 2020 నాటికి 43కు తగ్గాయి. 2021-22 లో కేసీఆర్ కిట్లను 1,05,439 మందికి పంపిణీ చేయగా 2022-23లో ఆగస్టు నాటికే 97,448 మందికి అందజేశారు. 2021-22 లో 1,71,903 మంది ఆరోగ్యశ్రీ ద్వారా లబ్ది పొందారు.

వెయ్యి మంది మగ పిల్లలకు... 934 మంది ఆడ పిల్లలు

నవజాత శిశువు మొదలుకుని ఆరేండ్ల లోపు చిన్నారుల సంఖ్య రాష్ట్రంలో 38,99,166గా ఉంది. వీరిలో మగ శిశువులు 20,17,935 కాగా వారి కన్నా 1,36,704 మంది తక్కువగా ఆడ శిశువుల సంఖ్య 18,81,231కే పరిమితమైంది. అంటే ప్రతి 1,000 మంది మగ శిశువులకు గానూ 934 మంది ఆడ శిశువులే ఉన్నారన్న మాట. జిల్లాలవారీగా చూస్తే ములుగు జిల్లాలో ప్రతి 1,000 మంది మగ శిశువులకుగాను 971 మందితో కొంత మెరుగ్గా ఉండగా, వనపర్తి, మహబూబాబాద్ జిల్లాల్లో ఆ సంఖ్య 903కే పరిమితమైంది.

రేపటి నుంచే టీచర్ల బదిలీ ప్రక్రియ షురూ!



మార్చి చివరి వారంనాటికి టీచర్ల ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లు

- 28 నుంచి 30వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- మార్చి 4నాటికిఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులు
- మార్చి 5 నుంచి 19వరకు అప్పీళ్లకు అవకాశం
- అప్పీళ్లు వచ్చాక 15రోజుల్లో పరిష్కారంద
- ఇప్పటికీ స్పష్టతలేని భాషాపండితులు, పీఈటీల ఉద్యోగోన్నతులు
- పీఎస్‌హెచ్‌ఎం పోస్టుల భర్తీపైనా వీడని సందిగ్ధం
- ప్రమోషన్లలో రిజర్వేషన్లపై అడక్వెసీ పదంతో అనుమానాలు
- ఈసారి ప్రక్రియలోనైనా నకిలీసర్టిఫికెట్లపై చర్యలు ఉండేనా?

అనుకున్నట్టుగానే టీచర్ల ప్రమోషన్లు,బదిలీలు రేపటి నుంచి ప్రక్రియ ప్రారంభం కానుంది. 28 నుంచి 30వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి మార్చి 4నాటికి ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు ప్రభుత్వం ఇవ్వనుంది.అయితే ఈ ప్రక్రియపై అప్పీళ్లకు మార్చి 5 నుంచి 19వరకు అప్పీళ్లను స్వీకరించనున్న సర్కారు వారి పరిష్కారాన్ని 15 రోజుల్లో చూపుతామని చెబుతోంది. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ భాషాపండితులు, పీఈటీల ఉద్యోగోన్నతులపై సందిగ్ధతత వీడలేదు. ఇదే సమయంలో పీఎస్‌హెచ్‌ఎం పోస్టుల భర్తీపైనా క్లారిటీ ఇవ్వలేదు. మరోవైపు గతంలో ఫేక్ సర్టిఫికెట్లతో ప్రమోషన్లు పొందాన్న అపవాదు ఇప్పటికీ కొందరు ఉపాధ్యాయులు వెలిబుచ్చుతున్నారు. ఈసారి ప్రక్రియలోనైనా ఆ నకిలీ సర్టిఫికెట్ల బాగోతాన్ని తేల్చాలనే డిమాండ్ వినిపిస్తోంది. మరోవైపు ప్రమోషన్లలో రిజర్వేషన్ పరిగణనలోకి తీసుకునే క్రమంలో కొత్తగా అడక్వెసీ అనే పదాన్ని చేర్చడంపట్ల కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

భాషాపండితులు, పీఈటీలను వీరిని స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేస్తామని ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన మాట అటకెక్కింది. ఇప్పుడు వారికి ఆ అపగ్రేడ్ విధానం తెచ్చి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ నెలకొంది. మరోవైపు 317 జీవో ప్రకారం బదిలీ అయిన టీచర్లకు జీరో సర్వీస్‌తో బదిలీలకు అవకాశం కల్పించాలనే డిమాండ్ ఉంది. 13 జిల్లాల స్పౌజ్‌లకిచ్చే అవకాశం విషయం తేల్చలేదు.

ప్రమోషన్లలో రిజర్వేషన్లపై అడక్వెసీ పదంతో అనుమానాలు

14ఫిబ్రవరి 2003న విడుదల చేసిన జీవో నెంబర్ 5 ప్రకారం ప్రమోషన్స్‌లో ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 6శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉంది. 2004 జనవరి 9న విడుదల చేసిన జీవో నెంబర్ 2 ప్రకారం ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ అమలు, రోస్టర్ పాయింట్లు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఉంది. ఏదైనా ఒక క్యాడర్ లేదా క్యాటగిరీ పోస్టుల్లో తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీలు నిర్దీత నిష్పత్తిలో ఉండాలి. లేనప్పుడు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా ఆ లోటును భర్తీ చేయాలని ప్రభుత్వ ఉత్తర్వుల సారాంశం చెబుతోంది. ఆ జీఓలోనే అడక్వెసీ పదాన్ని వాడారు. ఒక క్యాడర్ లో మంజూరైన పోస్టులు 5కు మించి ఉన్నప్పుడు మాత్రమే ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ అమలు చేయాలి. 100 పాయింట్ల రోస్టర్ సైకిల్ లో ఓసి, బిసి పాయింట్స్ లో జనరల్ సీనియారిటీ ప్రకారం, ఎస్సీ, ఎస్టీ రోస్టర్ పాయింట్స్ లో సంబంధిత కేటగిరీ ఉద్యోగులలోని సీనియర్స్‌కు ప్రమోషన్ ఇస్తారు. మంజూరైన పోస్టుల్లో పని చేస్తున్న వారిలో (ప్రత్యక్ష నియామకం లేదా ప్రమోషన్, ఓపెన్ కాంపిటీషన్ లేదా రిజర్వేషన్ ఏ విధంగా నియామకం అయినా) ఎస్సీలు 15శాతం, ఎస్టీలు 6శాతానికి తక్కువగా ఉంటే ప్రమోషన్స్ లో రిజర్వేషన్ అమలు చేయాలి. సంబంధిత క్యాడర్ లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఖ్య 15శాతం, 6శాతం మించితే అడక్వెసీ రీచ్ అయినట్లు భావించి తదుపరి ప్రమోషన్స్‌లో జనరల్ సీనియారిటీ ప్రకారమే ప్రమోషన్ ఇస్తారు. ఈ ప్రమోషన్లలో రిజర్వేషన్లు కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేత్తో తీసుకున్నట్లుగా ఉందని, ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందని జీఓ నెంబరు 2 విడుదలైనప్పుడే ఓ ఉపాధ్యాయ సంఘం వ్యాఖ్యానించింది. ఉద్యోగ నియామకాల్లో మెరిట్ కం రోస్టర్ సైకిల్ ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేసి కేవలం మెరిట్ ప్రకారం సీనియారిటీ జాబితాలు రూపొందిస్తున్నారు. ఆ కారణంగా రిజర్వేషన్ లో ఎంపికైన వారందరూ సీనియారిటీ లో దిగువన ఉండిపోతున్నారు. ఇది కూడా వారికి పెద్దనష్టాన్ని కలగజేస్తోంది.

పరిశీలకుల నియామకం

బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా చేపట్టేందుకు ప్రభుత్వం వివిధ జిల్లాలకు విద్యాశాఖ ఉన్నతాధికారులను పరిశీలకులుగా నియమించింది. జగిత్యాలకు పి.రాజీవ్, కరీంనగర్, మెదక్ జిల్లాలకు కలిపి ఎ. కృష్ణారావును నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా పెద్దపల్లి, రాజన్నసిరిసిల్లకు నోడల్ డీఈఓ కింద పరిగణనలోకి తీసుకోకున్నట్టు సమాచారం.

ప్రమోషన్లు సరే... నకిలీల మాటేమిటి?

2002లోనే కొందరు టీచర్లు నకిలీ సర్టిఫికెట్లు (కులం, చదువు, వికలాంగుల కోటాకింద) పెట్టి ప్రమోషన్లు పొందారన్న విమర్శలూ ఉన్నాయి. వాటిపై పెద్దఎత్తున ఆందోళనలూ జరిగాయి. వినాయక మిషన్, మధురై కామరాజు వంటి యూజీసీ గుర్తింపు లేని యూనివర్సిటీల నుంచి ఇలాంటి సర్టిఫికెట్లు పొంది ప్రమోషన్లు తీసుకున్నవారిలో ఉమ్మడి జిల్లాలోనే సుమారు 500మందికిపైగా ఉన్నారనే అపవాదు ఉంది. ఈ క్రమంలో 2009లో అప్పటి ప్రభుత్వం ఏకంగా సీబీఐ ఎంక్వైరీనే వేసింది. అది కొన్నాళ్లకు బంద్‌కావడంతో ఆ ఊసే లేకుండా పోయింది. మరోవైపు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గతంలో వికలాంగుల కోటా కింద నకిలీ సర్టిఫికెట్లు పొంది ప్రమోషన్లు పొందారని విచారణలో తేలడంతో వారిపైనా సస్పెన్షన్ వేటు వేశారు. ప్రస్తుతం వారందరూ మళ్లీ ఉద్యోగాల్లో కొనసాగుతున్నారు. వీరికి తోడు ప్రస్తుతం చేపట్టిన ప్రమోషన్ల ప్రక్రియలోనూ నకిలీ సర్టిఫికెట్లు వచ్చే అవకాశం ఉందని కొందరు ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా.. క్షుణ్ణంగా పరిశీలించి వాటిని నిరోధించాలనే డిమాండ్ కూడా వస్తోంది.

ప్రజలపై విద్యుత్తు భారం మోపడం సరైంది కాదు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-సైదాపూర్: సీపీఎం పార్టీ జోన్ కమిటీ సభ్యుడు గుండేటి వాసుదేవ్ ఎక్లాస్పూర్ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూలిగే నక్క పైన తాటికాయ వేసిన చందం గా ఇప్పటికే పెరిగిన ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇది చాలాదన్నట్టు విద్యుత్తు ఏసీడీ డ్యూ పేరిట విద్యుత్ భారాలు మోపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఊసే లేదని, అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని, ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు కదిరి రమేష్ కొప్పుల శంకర్ సీపీఎం కార్యకర్తలు రాచపల్లి శంకర్, చిరంజీవి, మైసా చేరాలు, లక్ష్మణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు కృషి, పట్టుదలతో ఎదగాలి

కిమ్స్ విద్యా సంస్థల వైస్ చైర్మెన్ సాకేత రామారావు



నవతెలంగాణ-కరీంనగర్: విద్యార్థులు కృషి, పట్టుదలతో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఎదగాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని కిమ్స్ విద్యా సంస్థల వైస్ చైర్మెన్ సాకేత రామారావు అన్నారు. బుధవా రం కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల చైర్మెన్ డాక్టర్ పేర్యాల రవీందర్ రావు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ మాట్లాడుతూ..ఎంతోమంది గొప్పవాళ్లు వారి చిన్నతనంలో ఎన్నో కష్టాలు భరించి పైకి ఎదిగారని గుర్తు చేశారు. దాదాపు 35 మంది విద్యార్థులు రక్తదానం చేసి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ శాలిని, కళాశాల ప్రిన్సిపాల్స్ అర్జున్ రావు, డాక్టర్ శ్వేత, అనూష్ రెడ్డి, అధ్యాపకులు సంపత్ కుమార్, రాజకుమార్, సతీష్, తిరుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో మండి బజార్‌లకు ఆదరణ

నగర మేయర్ యాదగిరి సునీల్ రావు

మండి ఏ26 అరేబియన్ రెస్టారెంట్ ప్రారంభం



నవతెలంగాణ-కరీంనగర్: కరీంనగర్ లో మండి బజార్ లకు రోజు రోజుకు ఆదరణ పెరుగుతోందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ జగిత్యాల రోడ్డులో బుధవారం మండి బజార్ ప్రారంభమయింది. జగిత్యాల రోడ్డు వావిలాలపల్లిలో మండి ఏ26 అరేబియన్ రెస్టారెంట్‌ను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు నాణ్యమై న మంచి వంటకాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లహరి శంకర్, కార్పొరేటర్లు బండారు వేణు, కోటగిరి, భూమా గౌడ్, హోటల్ యజమాని ఏం.మధు గౌడ్ పాల్గొన్నారు.


నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-కొత్తపల్లి: మండలంలోని కమాన్‌పూర్ గ్రామం ఒడ్డపల్లికి చెందిన మహేష్ ఇటీవల రోడ్డు ప్రమా దానికి గురై ఒమేగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ జినుక సంపత్ మహేష్‌ను పరామర్శించా రు. హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి సరైన చికిత్స అందించాలని చెప్పారు. తనకు తెలిసిన వారితో ఆర్థిక సహాయం ఇప్పించడంతో పాటు తాను పదివేల రూ పాయలు మహేష్ తల్లికి అందజేశారు.

జంతు సంరక్షణపై అవగాహన



నవతెలంగాణ-కొత్తపల్లి: జంతు సంరక్ష ణ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి లో జంతు సంరక్షణ మీద విద్యార్థులకు అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ రుద్రరాజు, జాయింట్ డైరెక్టర్ బి.నరేం దర్, అసిస్టెంట్ డైరెక్టర్ వై.జయరాం, కొత్తపల్లి, బొమ్మకల్ డాక్టర్లు రామకృష్ణ, జ్యోత్స్న, పశువైద్య సిబ్బంది, హెడ్మాస్టర్ జలజారాణి, కౌన్సిలర్ ఎస్కే బాబా, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి అవార్డులు



కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో కరీంనగర్ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ ఆర్.వి. కర్ణన్ చేతుల మీదుగా జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్

నవతెలంగాణ-కరీంనగర్: కరీంనగర్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి అత్యుత్తమ సేవలు, రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ అవార్డ్స్ ప్రదానం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ తెలిపారు. కరీంనగర్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ కరీంనగర్ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ ఆర్.వి కర్ణన్‌కు ఈ సేవా అవార్డు, ప్రశంసా పత్రం, మెమెంటోను రాష్ట్ర గవర్నర్ పంపించగా, బుధవారం సొసైటీ కార్యదర్శి ఉట్కూరి రాధాకష్ణారెడ్డికి రెండు సిల్వర్ మెడల్స్‌ను, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ మెంబర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డికి అత్యధిక సభ్యత్వాలు చేయించినందుకు సిల్వర్ మెడల్, కరీంనగర్ ఇండియన్ రెడ్ క్రాస్ కో-ఆర్డినేటర్ ఉట్కూరి యశ్వంత్ రెడ్డికి అత్యుత్తమ సేవలు, అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు గాను రెండు సిల్వర్ మెడల్స్‌ను ప్రదానం చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యత్వాలు చేసినందుకు గాను జిల్లా కోశాధికారి శ్రీహరి రెడ్డి, బోడ సుధాకర్, ఎంఎల్.ఎన్ రెడ్డికి సిల్వర్ మెడల్స్ అందజేశారు.

ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దు

కుక్కలు, కోతుల నియంత్రణకు గర్భ నిరోధక శస్త్రచికిత్సలు నిర్వహించాలి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్

నవతెలంగాణ-కరీంనగర్: జంతు సంక్షేమంతో పాటు, జంతువుల వల్ల ప్రజలకు ఎలాంటి అసౌక ర్యం కలగకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్. వి కర్ణన్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జంతు పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా పశువైద్యశాఖ, ఎస్‌పీసీఏ, జిల్లా జంతు హింస నివారణ సంఘం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుక్కలు, పందులు, కోతులకు గర్భనిరోధక శస్త్ర చికిత్సలు, పునరావాసం గురించి తగిన కార్యచరణ ప్రణాళిక రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పౌల్ట్రీ ఫారాల ద్వారా వ్యాధులు సంక్రమించకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. నగరంలోని ప్రైవేట్ వెటర్నరీ హాస్పిటల్స్ వారు ఎస్ పి సి ఎ(సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ అగెనెస్ట్ ఎనిమల్స్) తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.నరేందర్ జంతువుల చట్టాలు, హక్కుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జంతువుల సంక్షేమానికి సంబంధించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగర్వాల్, జీవి శ్యాం ప్రసాద్ లాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, జిల్లా పరిషత్ సీఈఓ ప్రియాంక, ఆర్డీవోలు ఆనంద్ కుమార్, హరి సింగ్, జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బి.నరేందర్, కమిషనర్ సేవ ఇస్లావత్, డీపీఆర్ఓ అబ్దుల్ కలీం, పోలీస్, అటవీ, పంచాయతీ రాజ్, రవాణాశాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, పశువైద్యాధికారులు పాల్గొన్నారు.

కంటివెలుగు కేంద్రం పరిశీలన



కంటివెలుగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-చొప్పదండి: మండలంలోని కొలిమికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ ఎంహెచ్వో వనిత పరిశీలించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకునేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకు ముందు గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కార్తీక్, అద్నాద్, సిహెచ్ఓ రవి నాయక్, ఉమా మహేశ్వర్, జ్వాల, బొంది గౌడ్, శంకరమ్మ ఆవుల అశోక్ పాల్గొన్నారు.

గుమ్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా నాంపెల్లి

నవతెలంగాణ-చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా కోలాపురి నాంపెల్లి సంఘం సభ్యులందరినీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కోలాపురి శ్రీనివాస్ (కరీంనగర్), కోశాధికారిగా కోలాపురి వినయ్, కార్యదర్శిగా కొత్తూరి సురేష్, ప్రచార కార్యదర్శిగా చిలుక ప్రశాంత్, ఏజెంట్స్ గజ్జల నరసయ్య, కోలాపూరి సాగర్ (మోహన్), గౌరవ సలహాదారులుగా కోలాపురి హనుమంతు (వార్డు సభ్యులు), కోలాపురి అంజయ్య, కోలాపూరి మల్లేశం, లింగాల ఆనంద్, గౌరవ కార్యవర్గ సభ్యులుగా చిర్ర తిరుపతి, కోలపూరి స్వామి, కోలపూరి అనిల్, గజ్జల రవి, పోచయ్య, జిల్లాల రవి, కోలపూరి లచ్చయ్య, తాండ్ర ఆశయ్య, కోలపూరి హనుమంతు, చిర్ర వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా పెద్దెల్లి శంకర్, కోలాపూరి చంద్రయ్య, కోలాపూరి రాజయ్య, తడగొండ వెంకటి, చిర్ర ఆంజనేయులు, చిర్ర రవి (రమేష్), కోలాపూరి రవి, చిర్ర తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

నవతెలంగాణ-హుజురాబాద్: పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఏనుగు మైపాల్ రెడ్డి మాట్లాడుతూ .. ఓటు ఒక ఆయుధం లాంటిదన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం యువత ఓటు హక్కును విధిగా వినియోగించుకొని ప్రభుత్వ పాలనలో భాగస్వాములు కావాలని, మంచి నాయకులను మన దేశానికి ఇవ్వాలని ఓటు హక్కు గురించి వివరించారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు మేకల నవీన్ కుమార్, అన్నపురం తిరుపతి, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భద్రయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రులు ప్రజలకు సమాధానం చెప్పాలి

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



నవతెలంగాణ-కరీంనగర్: ఏసీడీ బిల్లులపై కరీంనగర్ ఎస్ఈ కార్యాలయం ముందు నగర కాంగ్రెస్ చేపట్టిన నిరాహార దీక్షలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రెండు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఉంటే అందులో సదరన్ పవర్ డిస్ట్రిభూషన్‌కు లేని అదనపు డిపాజిట్ బిల్లు విధానం కేవలం నార్తర్న్ పవర్ డిస్ట్రిభూషన్‌లో మాత్రమే వసూలు చేయడంలో మీ ఆంతర్యం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణ మంత్రులు దీనిపై ఎందుకు మౌనం వహిస్తున్నారని అన్నారు. ఏ కంపెనీ ఎంత బకాయి ఉందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కమీషన్ల కోసమే యాదాద్రి పవర్ ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. దీని వల్ల తెలంగాణ ప్రజలపై నలభై వేల కోట్ల రుణ భారం పడుతుందన్నారు. దీక్షలో పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో సహా అందరికి నిమ్మరసం ఇచ్చి జీవన్ రెడ్డి దీక్ష విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్, సమద్ నవాబ్, లింగంపల్లి బాబు, చర్ల పద్మ, గుండాటీ శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, దండి రవీందర్, గడ్డం విలాస్ రెడ్డి, బాలబద్రి శంకర్, ఎం డి చాంద్, మామిడి సత్యనారాయణ రెడ్డి, పొరండ్ల రమేష్, మేకల నర్సయ్య, దన్న సింగ్, మెతుకు కాంతయ్య, షబానా మహమ్మద్, సలిమొద్దిన్, నాగుల సతీష్, ఊరడిలత, వంగళ విద్యాసాగర్, కీర్తి కుమార్, ఎజ్రా, విక్టర్, అష్రాఫ్, జాఫర్,ఖాదీ ,హనీఫ్, సోహెల్ ,సిరాజుద్దీన్, ఎంహెచ్ జోహార్ ,ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



మాట్లాడుతున్న సీడీపీఓ కస్తూరి

నవతెలంగాణ-చొప్పదండి: మండల కేంద్రంలోని ఐకేపీ భవనం లో అంతర్జాతీయ బాలికల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. బేటి బచావో, బేటి పడావో, అంతర్జాతీ య బాలికల దినోత్సవం, బాల్య వివాహాలు, బాలిక చదువు, పౌష్టికా హారం గురించి మహిళలకు వివరిం చారు. గృహహింస, స్త్రీలపై జరుగు తున్న అత్యాచారాలు, వర్క్ ప్లేస్‌లో జరిగే ఇబ్బందుల గురించి సఖి సెంటర్లో అందించే సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ కస్తూరి, ఏపీఎం నర్మద, సఖి అడ్మిన్ లక్ష్మి, సూపర్వైజర్ రమాదేవి, ఐకేపీసీసీలు, ఏడబ్ల్యూటీలు, మండల, గ్రామ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

ఖాసింపేట సర్పంచ్‌కి అరుదైన గౌరవం



సర్పంచ్‌కి సన్మానం చేస్తున్న జిల్లా కలెక్టర్, సీపీ

నవతెలంగాణ-గన్నేరువరం: జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ అధ్యక్షతన ఆడిటోరియంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆయా మండలాల నుంచి ఒక్కో సర్పంచ్ రాగా గ్రామ అభివృద్ధి, స్వచ్ఛభారత్ మిషన్ తదితర అంశాలపై జిల్లాలో పదిమంది సర్పంచులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఖాసింపేట గ్రామ సర్పంచ్ గంప మల్లేశ్వరి వెంకన్నకు కలెక్టర్ ఆర్.వి కర్ణన్, సీపీ సత్యనారాయణ అభినందించి శాలువాతో సన్మానం చేశారు. గ్రామాభివృద్ధితో పాటు స్వచ్ఛ భారత్‌లో భాగంగా తడి, పొడి చెత్త, డంపింగ్ యార్డు, రైతు వేదిక, వారసంత, స్మశాన వాటిక, పల్లెప్రకృతి వనం, గ్రామంలో వందశాతం ఇంకుడు గుంతలు, మరుదొడ్లు, అక్షరాస్యత తదితర అంశాలపై ముందుండటం వల్ల ఉత్తమ సర్పంచ్‌గా జిల్లాల్లో చోటు లభించటం పట్ల మండల అధికారులు, నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో 'నేషనల్ ఓటర్స్ డే'

'ఓటు ప్రాముఖ్యత' అంశంపై సదస్సు



మాట్లాడుతున్న డాక్టర్ గడ్డం శ్రీధర్

నవతెలంగాణ-తిమ్మాపూర్: మండలంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ (జాతీయ సేవా పథకం) యూనిట్ ఆధ్వర్యంలో '13వ నేషనల్ ఓటర్స్ డే ' సందర్భంగా ఓటు ప్రాముఖ్యత అంశంపై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈఈఈ హెచ్.వో.డి డాక్టర్ గడ్డం శ్రీధర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విశ్వ ప్రకాష్ బాబు విద్యార్థులతో మాట్లాడుతూ.. ఓటు పవిత్రమైందన్నారు. మన రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కుతో దేశాన్ని పరిపాలించే నాయకులను ఎన్నుకునేందుకు అవకాశం దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు విని యోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ జువ్వాడి సాగర్ రావు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత నాయకులని, అభివృద్ధి దిక్సూచికలని తెలిపారు. అనంతరం ఓటు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఓ.డి లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ టెక్నికల్ ఆఫీసర్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

నవతెలంగాణ-తిమ్మాపూర్: తెలంగాణ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్, కేంద్ర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ లోని కార్యాలయంలో ఈఎన్సీ అనిల్ కుమార్, డీఎస్సీ అనిత, ఈఈ శారద, చందర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు కె.రాజారెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకట రత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి అసద్, చంద్రశేఖర్, అసోసియేట్ ప్రెసిడెంట్ గంగయ్య ,ట్రెజరెర్ సిరాజ్ పాషా, మల్లేశం, రాష్ట్ర నాయకులు రవి, సదశివ, ఉమాశంకర్ పాల్గొన్నారు.

'కంటివెలుగు'పై అవగాహన



కాట్నపెల్లిలో కంటి వెలుగుపై అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-చొప్పదండి: మండలంలోని కాట్నపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రవి శంకర్ ఆదేశాల మేరకు రెండో విడత కంటివెలుగు కార్యక్రమంపై బుధవారం బీఆర్ఎస్ నాయకులు భక్తు విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కడారి వెంకటేష్ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయులకు సెలవుల రద్దు సరికాదు

నవతెలంగాణ-కరీంనగర్: ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల సందర్భంగా ఉపాధ్యాయులకు సెలవులు రద్దు చేస్తూ విద్యాశాఖ ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని, వెంటనే ఉపసంవరించాలని డీటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు యాంసాని ఉమారాణి, ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి డిమాండ్ చేశారు. సమస్యలు ఉన్నప్పుడు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి కానీ అవేమీ పట్టించుకోకుండా ఉద్యమం చేయకుండా అడ్డుకోవడానికి ఇలాంటి చర్యలకు పూనుకోవడం మానుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వివిధ అవసరాల కోసం సెలవులు వాడుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని, అలాంటి రాజ్యాంగ హక్కులను నిరాకరించే విధానాలు మానుకొని, సెలవుల రద్దు ఉత్తర్వులను వెంటనే ఉపసంవరించుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

నేడే ముషార...

ఆల్ ఇండియా ముషారాను విజయవంతం చేయండి

సుడా డైరెక్టర్, ముషారాను కన్వీనర్ షేక్ యూసుఫ్



నవతెలంగాణ-కరీంనగర్: ఈనెల 26న జరగబోయే ఆల్ ఇండియా ముషారను విజయవంతం చేయాలని సుడా డైరెక్టర్, ముషరాను కన్వీనర్ షేక్ యూసుఫ్ అన్నారు. బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షేక్ యూసఫ్ మాట్లాడుతూ..జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా కరీంనగర్‌లో ఆల్ ఇండియా ముషరాను కండక్ట్ చేస్తున్నామన్నారు. ఈ ప్రోగ్రాం ఒక పార్టీకి, ఒక కులానికో, మతానికో చెందిన పోగ్రామ్ కాదని ప్రజలు గుర్తించాలన్నారు. కొందరు మా కమ్యూనిటీ వాళ్లే మా కమ్యూనిటీ పరువును, మమ్ములను అందరి ముందు కించపరిచేలా నన్ను గానీ ఆల్ ఇండియా ముషార కమిటీ సభ్యులందరినీ కించపరుస్తున్నారని తెలిపారు. ఏదో మేము ప్రోటోకాల్ మిస్ అయిందని ప్రోటోకాల్ ప్రకారం ఫ్లెక్సీలో ఫోటోలు పెట్టలేదని అందర్నీ కన్ఫ్యూజ్ చేస్తున్నారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సులేమాన్ తవ్వకలి, మహమ్మద్ ఆసిఫ్, ఎంఏ కరీం, ఉలాన్ అహ్మద్, బియ్యబని, సయ్యద్ వాజిద్, అబ్దుల్ గఫార్, మీరాజుద్దీన్, టాబ్రీజ్ ఖానా, మొహమ్మద్ సలీం, పిస్తా అహ్మద్ ఫారుఫీ తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్



నవతెలంగాణ-కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం నిజమైన దళిత పేదలకు అందాలంటే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ కోరారు. బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తిప్పారపు సురేష్ మాట్లాడుతూ..గత బడ్జెట్లో పెట్టిన 17వేల కోట్ల రూపాయలను దళిత బంధు కోసం ఖర్చు చేయాలని, రాజకీయాల జోక్యం లేకుండా పారదర్శకంగా దళిత బంధు లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో నియోజక వర్గానికి 500 మంది లబ్ధిదారులకు దళిత బంధు ఇస్తామని ప్రకటించిందని, ప్రస్తుతం కేవలం 200 మందికి మాత్రమే దళితబంధు ఇస్తాననడం సరైంది కాదని అన్నారు. ప్రతి నియోజక వర్గానికి 1500 మందికి దళిత బంధు ఇవ్వాలని, ఈ బడ్జెట్లో 17 వేల కోట్ల రూపాయలు దళిత బంధు కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని మొదటి విడత దళిత బంధు లబ్దిదారులకు రెండో విడత నిధులను ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి పైలెట్ నియోజక వర్గం హుజురాబాద్‌లో ఇంకా చాలా మంది దళితులకు దళిత బంధు అందలేదని తెలిపారు. వెంటనే రెండో విడత దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొంపల్లి సాగర్, కవ్వంపెల్లి అజయ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, కేవీపీఎస్ నగర కార్యదర్శి గాజుల కనకరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లాపూర్ ప్రభాకర్, వడ్లూరు కిషోర్, కండె రాజు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-పెగడపల్లి

పెగడపల్లి మండల పరిధిలోని నంచర్ల, ల్యాగలమర్రి గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణులకు సీమంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంవంతులు అవుతారని. బాలింతలు ఎలాంటి పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు ఉమారాణి, జయప్రద, ఏఎన్ఎం కళావతి, ఆశావర్కర్‌లు లక్ష్మీ, మంగ, సులోచన, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంటల శ్రీనివాస్, ఆయాలు రాజ్యలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



నంచర్లలో బాలింతకు శ్రీమంతం చేస్తున్న టీచర్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వెల్గటూర్

మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమారు హాజరై శైలేందర్‌రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మెరుగు మురళిగౌడ్, కొంగల జగదీశ్వర్‌రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు పుధారి రమేష్, సీనియర్ నాయకులు గొల్ల తిరుపతి, సత్యనారయణ రావ్, మెరుగు నరేష్, నల్లాల తిరుపతి, గాజుల విజయ్, సోమిసెట్టి రమేష్, ,పోలోజు శ్రీనివాస్, వినెంక శ్రీనివాస్, వెంకటస్వామి, రాకేష్, జితేందర్, హరీష్ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న నాయకులు

సమీకృత భవన సముదాయంలో ..
అసమీకృతంగా జిల్లా కార్యాలయాలు

- అరకొర కార్యాలయాలతో ప్రజలకు ఇబ్బందులు
- ఐడీఓసీ లక్ష్యం నెరవేరినట్లేనా.?
- కొన్ని కార్యాలయాలలో ఫర్నిచర్ కొరత

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

"లక్ష్యం గొప్పగా ఉంటే ఆచరణ కూడా అదే విధంగా ఉండాలనేది' నానుడి. జగిత్యాల జిల్లాగా ఏర్పడినప్పటి నుంచి జిల్లా కార్యాలయాలు పట్టణంలోని పలు ప్రాంతాల్లో అద్దె భవనాలు, ఎస్సారెస్పీ క్యాంపులోని పలు పురాతన, ఇరుకైన, శిథిలావస్థలోని పలు భవనాలలో అరకొర వసతుల నడుమ విధులను నిర్వహించారు. జిల్లాకు ఐడీఓసీ భవనం మంజూరు అధునాతన హంగు హర్బా టాలంటూ విస్తృత ప్రచారం వెరసి సముదాయ నిర్మాణాన్ని ఎస్ఆర్ఎస్‌పీకి చెందిన స్థలంలో 2017 డిసెంబర్ 11న రూ. 3689.00 లక్షల అంచనా వ్యయంతో అప్పటి మంత్రి ఈటల రాజేందర్ శంకుస్థాపన చేశారు.

జిప్లస్ టు పద్ధతిలో 19300 చదరపు అడుగుల విస్తీర్ణంలో సముదాయాన్ని నిర్మించారు. దీనిని 7 డిసెంబరు 2022 సీఎం కేసీఆర్ ప్రారంభించారు. అధికారుల సమాచారం మేరకు జిల్లాలో సుమారు 76 జిల్లా స్థాయి కార్యాలయాలు ఉన్నాయి. కానీ అందులో 33 శాఖలకు మాత్రమే ఆ సముదాయంలో గదులను కేటాయించారు. మిగతా వాటిలో ఎస్సారెస్పీలో 14, బయట 15 కార్యాలయాల్లో కార్యకలపాలు సాగుతున్నాయి.

కార్యాలయాల సమాచారం ఎక్కడ..?

ఐడీఓసీలో 33 బయట 43 కార్యాలయాలు ఉన్నాయి. నూతన భవన సముదాయంలో 3 అంతస్తులలో 33 కార్యాలయాలు పని చేస్తుండగా వాటికి సంబంధించి



కలెక్టరేట్‌లోని లోపాలి భాగం

సమాచారం తెలిపే పలకలు ఆంగ్ల భాషలో ఉండడంతో ప్రజలు అర్థం కాక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ సమాచారం తెలుగులో కూడా ఏర్పాటు చేస్తే బాగుండేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

గ్రౌండ్ ఫ్లోర్‌లో నాలుగు శాఖలకు, మొదటి అంతస్తులో 18 శాఖలకు, రెండవ అంతస్తులో 11 శాఖలకు కార్యాలయాలను కేటాయించారు. ఇక మిగితా 43 శాఖల కార్యాలయాలు ఎక్కడెక్కడ కలవో కనీస సమాచారం లేదు. కార్యాలయాల సమాచారాన్ని నూతన సముదాయ భవనంలో, జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిస్తే బాగుండేదని జిల్లా ప్రజలు కోరుచున్నారు. జి ప్లస్ టు కాకుండా జిప్లస్ త్రీ నిర్మాణం చేసిన అన్ని శాఖల సముదాయంలోనే కార్యాలయ స్థలం సరిపోయేదేమో అనే భావన ఉంది. అదే విధంగా ఎస్సారెస్పీ క్యాంప్ ప్రభుత్వ భవనాలలోని కొన్ని కార్యాలయాలను పోలీస్‌శాఖ వారు బలవంతంగా ఖాళీ చేయించి నట్లు విశ్వసనీయ సమాచారం.

ఒకే గదిలో పలు కార్యాలయాలు..

అలాగే సముదాయంలోని ఒక్క గదిలోనే పలు శాఖలకు కార్యాలయాలు కేటాయించారు. మరికొన్ని



దారిపై నిలిచిన వాహనాలు

విభాగాలకు ఫర్నిచర్ వంటి మౌలిక సదుపాయాలు కేటాయింపు జరగకపోవడంతో కొత్త ఇంటిలో పాత పొయ్యి అన్నట్లుగా పాత ఫర్నిచర్, ఇతరులతో పలు శాఖలు విధి నిర్వహణలో నిమగ్నమయ్యాయి.

సమాచార లేమి..

జిల్లా వెబ్‌సైట్‌ను 16 జనవరి 2023 నాడు నవీనీకరించారు. అందులో 67 శాఖల సమాచారం సూచిస్తుంది. నూతన భవన సముదాయం బయట ఉన్న శాఖల సమాచారం ఏది అందులో ఆగుపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు అన్ని కార్యాలయం సమాచారం అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

సముదాయం బయటనే 43 శాఖలు..

పోలీసు, రోడ్లు, భవనాలు, నీటిపారుదల, రోడ్డు రవాణా, బీఎస్ఎన్ఎల్, అగ్నిమాపక శాఖ, క్వాలిటీ కంట్రోల్, రవాణా గ్రామీణ నీటి పారుదల, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి వంటి శాఖలతోపాటు మొత్తం 43 శాఖలు నూతన భవన సముదాయం బయటనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వీటిలోని కొన్ని శాఖలు ఈ



కలెక్టరేట్ ప్రాంగణంలో వేసిన చెత్తచెదారం

సముదాయంలోనికి రావాల్సి ఉన్న గదుల కొరతతో వేరే ప్రాంతాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నాయి.

ఆవరణలోనే చెత్త..

నూతన భవన సముదాయం పక్కనే వివిధ కార్యాలయంలకు సంబంధించిన చెత్తను పారవేస్తున్నారు. అంతేకాకుండా కార్యాలయాల లోపల మాత్రమే శుభ్రంగా ఉంచుతున్నారు. సముదాయంలోని ఆవరణలో మెట్ల మార్గంలో అపరిశుభ్రత తాండవిస్తుంది.

శాశ్వత పార్కింగ్ పరిష్కారం ఎప్పుడు ?

జిల్లా సముదాయానికి అధికారులు, ప్రజలు ప్రతి రోజు వస్తుంటారు. వారి వాహనాలకు శాశ్వత పార్కింగ్ సౌకర్యం లేదు.తాత్కాలికంగా సముదాయం పక్కనే వాహనాలను నిలపటంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. మరి కొంతమంది సముదాయం కుడి, ఎడమ వైపున గల ఖాళీ స్థలంలో పార్కింగ్ చేస్తున్నారు. అందు వల్ల పార్కింగ్ కోసం శాశ్వతంగా స్థలాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు కోరు తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుచున్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-మెట్‌పల్లిరూరల్

మెట్‌పల్లి మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో సర్పంచ్ సుగుణ రాజేశ్వర్ ఆధ్వర్యంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మారు సాయిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వందన, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.



శిబిరం ప్రారంభిస్తున్న ఎంపీపీ

ఘనంగా మహబూబ్ వర్ధంతి

నవతెలంగాణ-కోరుట్ల

బీడీ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన మహబూబ్ అలీ సేవలు చిరస్మరణీయమని ఏఐటీయూసీ అనుబంధ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు అన్నారు. మహబూబ్ అలీ 24వ వర్ధంతి సందర్భంగా కథలాపూర్ మండలంలోని సిరి కొండ గ్రామంలో ఆయన స్తూపం ఎదుట జెండా ఎగురవేసి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, రైతు సంఘం నేతలు కొండ రాజయ్య, కార్మిక రంగ నేతలు చెన్నవేని దశరథం, అందే రామయ్య, కొక్కుల గంగాధర్, ఎండి రహీం, సమీ



మాట్లాడుతున్న నాయకులు

కళాశాలలో ఫర్నిచర్ దహనంపై ఫిర్యాదు

నవతెలంగాణ-మెట్‌పల్లి

మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన సైన్స్ ఫెర్ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన ప్రాజెక్టుకు సంబంధించిన పరికరాలను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా అర్ధరాత్రి ప్రభుత్వ కళాశాలలోకి ప్రవేశించి, కళాశాలలో ఎడ్యుకేషన్ సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించేందుకు సిద్ధం చేసిన కొన్ని ప్రాజెక్టులను దహనం చేశారు. అక్రమంగా ప్రభుత్వా కళాశాలలోకి ప్రవేశించి ఆస్తికి నష్టం కలిగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-మేడిపల్లి

మెడిపెల్లి మండలం కొండాపూర్ గ్రామంలో దుబాయ్‌లోని అద్నాన్ కార్ వాష్ కంపెనీ ఎండి బొల్లి కుమార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అభిలాష్, అద్నాన్ కంపనీ సిబ్బంది పాకల్ల రాజు,గణేష్, సాయిరాం, ప్రశాంత్, వంశీ, రమేష్, రాకేష్, మధు, సురేష్, రమేష్, శివ, గంగమలయ్య, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డుపైనే వాహనం

నవతెలంగాణ- మేడిపల్లి

మేడిపల్లి మండల కేంద్రంలోని వైన్ షాపుల నిర్వాహకులు రోడ్డుపైనే వాహనం నిలిపి మద్యం సీసాలను షాపుల్లోకి తరలిస్తున్నారు. దీంతో రోడ్డుపై వెళ్లే వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో పలు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. మండల స్థాయి ఉన్నతాధికారులు ప్రతినిత్యం అటు దారిగా వెళుతున్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నట్టు పలు ఆరోపణలు వెలువెతుతున్నాయి. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రోడ్డుపై నిలిపిన వాహనం

ఐటీబీపీఎఫ్ జవాన్‌కు గాయాలు

నవతెలంగాణ-వెల్గటూర్

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాన్వాయ్ వెంట అభిమానులు బైక్ ఫాలో అవుతున్న క్రమంలో జరిగిన ఘటనలో కిషన్‌రావుపేట్ గ్రామానికి చెందిన నీలం సాగర్, శ్రీనుకు తీవ్ర గాయలయ్యాయి. ఐటీబీపీఎఫ్ జవాన్‌గా పని చేస్తున్న సాగర్ బావ శ్రీనుతో కలిసి పైడిపెల్లి గ్రామంలోనిఅత్తగారింటికి వెళ్లి తిరిగి వస్తుండగా కిషన్‌రావుపేట్ స్టేజి సమీపంలో రాయల్ ఎంఫిల్డ్‌పై వస్తున్న ముక్కట్రావుపేట్ గ్రామనికి చెందిన కుస రాజుకుమారు వారి ఢీకొన్నాడు. దీంతో సాగర్, శ్రీనులకు కాలు విరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సాగర్ ఐటీబిపిఎఫ్ జార్ఖండ్‌లో విధులు నిర్వర్తించి మూడురోజుల క్రితం ఇంటికి వచ్చాడు. ఈ ప్రమాదం జరగడం విధుల్లోకి తీసుకుంటారో లేదోనని కుటుంబికులు ఆందోళన చెందుతున్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-మల్యాల

మల్యాల మండలంలోని సర్వాపూర్ గ్రామంలో చొప్పదండి ఎమ్మెల్యే శంకర్ పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. గ్రామానికి మొత్తం నిధులకు కలిపి దాదాపు రూ.35 లక్షల నిధులతో పనులు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం నేడు మన కళ్ళ ముందు కనబడతుందన్నారు. దాన్ని అమలు చేయడంలో తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ చిత్తశుద్ధితో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధిలో ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామ్మోహన్‌రావు, స్థానిక సర్పంచ్ ఆకుల గంగమ్మ, ఎంపీటీసీ రమేష్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2023 క్యాలెండర్, డైరీలను కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు మెట్‌పల్లిలోని బిఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరిం చారు. విశ్రాంతి ఉద్యోగుల సంఘ సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కోరుట్ల పట్టణంలో కొన్ని రోజుల క్రితమే స్థలం ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సి పల్ చైర్‌పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ, సంఘ అధ్యక్షుడు రేగుల భూమానందం, వన తడుపుల మురళి ,ఉయ్యాల నరసయ్య, ప్రకాష్‌రాజ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

- ఏఎంసీ చైర్మెన్ పత్తిపాక వెంకటేశ్

నవతెలంగాణ-వెల్గటూర్

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ధర్మపురి పర్యటన ముగించుకొని తిరిగి హైదరాబాద్ వెళ్తున్న సందర్భంలో వెల్గటూర్ మండలం ముక్కట్రావ్‌పేటకి చెందిన కూస రాజ్‌కుమార్ పవన్ కళ్యాణ్ కాన్వాయ్‌ని ఫాలో అవుతున్నప్పుడు ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిషన్ రావుపేట వద్ద ప్రమాదానికి గురై మృతి చెందాడు. బుధవారం రాజ్‌కుమార్ కుటుంబాన్ని వెల్గటూర్ వ్యవసాయా మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ కుటుంబానికి సానుభూతి తెలిపి, రాజ్‌కుమార్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి మృతుడి కుటుంబానికి రూ.20 లక్షలు, క్షతగాత్రుల కుటుంబాలను (జక్కుల అంజి,శ్రీనివాస్,సాగర్ల) కాళ్ళు చేతులు విరిగిన వారిని ఆదుకునీ వారికి ఒక్కొకరికి రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.



మురుగు కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్ గ్రామంలోని వడ్డెర కాలనీలో మురుగు కాలువ నిర్మాణానికి సర్పంచ్ సోమ ప్రభాకర్ బుధవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి, వీడీసీ చైర్మన్ బూరంసంజీవ్, పంచాయతీ కార్యదర్శి రాజన్న, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల మండలం యూసఫ్‌నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చొప్పరి గంగాధర్, కోటగిరి అంజయ్యగౌడ్ కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు బుధవారం పరామర్శించారు. వారితో పాటు యూసఫ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

హిమ్మత్‌రావుపేటలో కంటి వెలుగు

నవతెలంగాణ- కొడిమ్యాల

మండలంలోని హిమ్మత్రావుపేటలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పునుగోటి కృష్ణారావు బుధవారం ప్రారంభించారు. శాశ్వతంగా చూపు కోల్పోతున్న లక్షలాది మందికి కంటి వైద్య శిబిరం ఉపయోగపడుతుందని, ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, ఎంపీటీసీ జగన్మోహన్‌రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, గ్రామ కార్య దర్శి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పసునూరిలో కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండల కేంద్రంలోని పసునూరు గ్రామంలో మండల ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మాలోత్ లచ్చనాయక్ బుధవారం ప్రారంభించారు. గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు అందజేశారు. అర్హులైన లబ్ధిదారులకు కంటి ఆపరేషన్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందారం ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్ పాల్గొన్నారు.

ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎస్బిఐ వెంకటేశ్వర్లు ఎంపిక

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయప్రతినిధి



అంత్యంత ధైరసాహసాలు ప్రదర్శిస్తూ సమర్ధవంతమైన సేవలందించిన ందుకు కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకటించిన ఇండియన్ ప్రెసిండెంట్ పోలీస్ మెడల్ (ఐపియం)నకు కరీంనగర్ ఎస్‌బీఐగా పనిచేస్తున్న గాండ్ల వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డునకు రాష్ట్రం నుండి 12 మంది సీనియర్ అధికారులు ఎంపిక కాగా ఇందులో వెంకటేశ్వర్లు ఉండటం విశేషం.ఎస్‌బీఐ జి వెంకటేశ్వర్లు 1996లో ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరారు. తొలుత అప్పటి వరంగల్ జిల్లా మొగులపల్లిలో బాధ్యతలు చేపట్టారు. అనం తరం కోనారావుపేట, ఎల్లారెడ్డిపేట, ధర్మారం, సారంగాపూర్, కోరుట్లలో పనిచేశారు. 2012లో సీఐగా ఉద్యోగోన్నతి పొంది వరంగల్ ఉమ్మడి జిల్లాలోని డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా, పర్కాల, గోదావరఖని టూటౌన్‌లతోపాటు ఏసీబీ విభాగంలో పని చేశారు. వరంగల్ జిల్లాలోని ఇంతేజార్ గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ కరీంనగర్ కమీషనరేట్ కు బదిలీపై ఎస్‌బీఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన ఇప్పటి వరకు పోలీస్ శాఖలో సమర్థవంతంగా పని చేస్తూ శాఖపరంగా 15 ప్రశంసాపత్రాలు,- 150కి పై గా రివార్డులు, అవార్డులను అందుకున్నారు. 2012లో ఉత్తమ పోలీసు సేవాపతకానికి ఎంపికయ్యారు. సర్వీసులో చేరినప్పటి నుండి శాఖాపరంగా సమర్ధవంతమైన విధులను నిర్వహించడంతోపాటు పలు ప్రజాహిత కార్యక్రమాలనూ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు, గోదావరి వరదల్లో చిక్కుకున్న బాధితులను రక్షించేందుకు సహాయ చర్యలు చేపట్టి బాధిత ప్రజలను రక్షించారు. అసాంఘిక శక్తుల కార్యకలాపాల నియంత్రణ చర్యల్లో కూడా కీలకపాత్ర పోషించారు. ఆయన ఇండియన్ ప్రెసిడెంట్ పోలీసు మెడల్‌కు ఎంపిక కావడం పట్ల పోలీసుకమిషనర్ వి.సత్యనారాయణ సహా జిల్లా పోలీసులు అభినందనలు తెలిపారు.

ఏసీడీ చార్జీలను రద్దు చేయాలి

- టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

పేదల నడ్డి విరుస్తున్న ఏసీడీ చార్జీలు రద్దు చేయాలని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసలే పెరిగిన నిత్యవసర సరుకుల రేట్లతో పేద మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఏసీడీ చార్జీల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని వివరించారు. పోయిన సంవత్సరమే విద్యుత్ ఛార్జీలను పెంచిన ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు ఏసీడీ చార్జీల పేరుతో డబ్బులు దండుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామాల్లో రెండు నెలలకు ఒకసారి వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు ప్రతినెలా కరెంట్ బిల్లును కొడుతున్నారని, గ్రామాల్లో ఒకప్పుడు రెండు నెలలు కలిసి వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు ఓకే నెలలో రెండు నెలల కంటే ఎక్కువగా కరెంట్ బిల్లు వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2004 నుండి 2009 వరకు ఒక్కసారి కూడా కరెంటు బిల్లును పెంచలేదని, పైగా రైతులకు 9 గంటల ఉచిత కరెంటు ఇచ్చిందని అన్నారు. ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సభలో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తే దేశం మొత్తం ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారని, కానీ మన రాష్ట్రంలో ఇప్పటివరకు అధికారంలో ఉన్న ఎందుకు మూడుసార్లు కరెంట్ బిల్లులు పెంచారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్కిడి నర్సక్క. ఇబ్రహీంపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూదిగామ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సాయన్న జేసీబీ శంకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జువ్వాడి కృష్ణారావు

నక్కల పిట్టల కులస్తులకు కులధ్రువీకరణ పత్రాలు పంపిణీ

నవతెలంగాణ-మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలోని 22వ వార్డు రేగుంటలో నక్కల పిట్టల కులస్తులకు బుధవారం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కుల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నక్కల పిట్టల కులస్తులను ఎస్టీలో చేర్చినట్టు తెలిపారు. దింతో అభివృద్ధికి నోచుకోని వారు భవిష్యత్తులో ఈ రిజర్వేషన్ వల్ల అభివృద్ధి చెందుతారని తెలిపారు. వీరి పిల్లలు భవిష్యత్‌లో అందరిలాగా విద్యా, ఉద్యోగాల్లో ముందుకెళ్లే అవకాశం ఉండన్నారు. ఇన్నాళ్లు ఏ ప్రభుత్వం కూడా పిట్టల కులస్తులకు సర్టిఫికేట్ ఇవ్వలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నడుమెట్ల సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ రణవేనీ సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్ బంగారు కల కిషోర్,జియ, చర్లపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు



పెగడపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



కోరుట్ల మున్సిపాలిటీలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-మెట్‌పల్లిరూరల్

మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, సర్పంచ్ జరుపుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చిలివేరి విజయ్, సెక్రటరీ నిజామోద్దీన్, రాజేందర్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద యువ ఓటర్స్‌తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేమురి లత సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ పద్మ, పంచాయతీ కార్యదర్శి నారాయయణ, వీఆర్ఏలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: మెట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటరు దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నడిమట్ల సత్య నారాయణ పలువురు సీనియర్ ఓటర్లను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తుకు ఓటు హక్కు ఆయుధమని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ రాష్ట్ర అధ్యక్షు రాలు నజీమా బేగం, ప్రిన్సిపాల్ ,సీనియర్ ఓటర్ రిటర్ ఉపాధ్యాయులు గంద్ర ఆనందు ,నాయకులు ఎండి షాకీర్ ఆర్ఫీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెగడపల్లి: పెగడపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలతో పాటు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ దినోత్సవం బుధవారం నిర్వమించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభా సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో పుల్లయ్య ,ఎంపీవో మహేందర్, డీటీ శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కోరుట్ల : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

:పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశా లలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ప్రజా స్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల కరస్పాం డెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ హరిప్రియ అంజయ్యగౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, అధ్యా పకులు నాగరాజు, వేణు, సాయిరాం, భూమరెడ్డి, రాజేంద్ర ప్రసాద్,రాజేందర్, నాగ భూషణం,గణేష్, నవ్య శ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి పట్టణంలో..



ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీలో...

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ముత్తారం మండలం ఇప్పలపల్లిలో ఘటన


రామయ్య మృతదేహం

నవతెలంగాణ-ముత్తారం : అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఇప్పలపల్లి ఏలువాక రామయ్య (45) అనే రైతు ఆత్మహత్య చేసుకున్నట్టు ముత్తారం ఎస్ఐ బేతి రాములు తెలిపారు. పోలీసులకు మృతుని భార్య ఏలువాక లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ముత్తారం మండలం ఇప్పలపల్లి శివారులో రామయ్యకు మూడు ఎకరాల భూమి ఉంది. ఆ భూమితోపాటు పక్కనే ఉన్న గాండ్ల రాయమల్లుకు చెందిన ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పంటలు సాగుచేశారు. దిగుబడి సరిగా రాక 8లక్షల రూపాయల వరకు అప్పు పెరిగింది. దీంతో మనస్తాపంచెంది బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ బేతి రాములు తెలిపారు.

అస్తవ్యస్తంగా కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్

- సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య

ముగిసిన పాదయాత్ర..


ముగింపు సభలో నాయకులు

నవతెలంగాణ - గోదావరిఖని : రామగుండం కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ అస్తవ్యస్తంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్ర ఐదురోజులపాటు సాగింది. బుధవారం రాత్రి నగరంలోని ప్రధాన చౌరస్తాలో ముగింపు సభ నిర్వహించారు. పాదయాత్ర బృందానికి పూలమాలలు వేసి సన్మానించారు. పాదయాత్ర బృంద రథసారథి, పార్టీ జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, పాదయాత్ర బృంద సభ్యులు ఎ.మహేశ్వరి మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో రోడ్లు సరిగ్గా లేవన్నారు. డ్రైనేజీ రోడ్ల మధ్యలో నుంచి వేసి ఆ గుంతలు పూడ్చడం మరిచిపోయారన్నారు. దీనివల్ల ఆ ఏరియాల్లో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్స్‌కు వెళ్లాలంటే కనీసం అంబులెన్స్ వచ్చే సౌకర్యం కూడా లేదన్నారు. నడవడానికి కూడా వీలు లేకుండా ఉన్న రోడ్ల మధ్యలో నడవాల్సిన వస్తుందని అన్నారు. డ్రైనేజీలు లేక మురుగు నీరంతా ఇండ్లముందు నిలిచి ఆరోగ్యాలు పాడౌతున్న కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎందుకు కార్పొరేషన్‌కు పన్నులు కట్టాలని ప్రశ్నించారు. మహిళా సమాఖ్యా భవనాలు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక ప్రజలు కష్టాలు పడుతున్నారన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టుకొనడానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీలు ఇవ్వడం వరకే ప్రజాప్రతినిధులు పరిమితమౌతున్నారని, ప్రజలు భవిష్యత్తులో సీపీఐ(ఎం) చేసే పోరాటాల్లో పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాదయాత్ర బృంద సభ్యులు వేల్పుల కుమారస్వామి, లావణ్య, భిక్షపతి, పీర్ మహ్మద్‌లపాటు నాగమణి, ఓదెలు, రమణ, మధులత, ఎ.స్వరూప, సమ్మక్క, లలిత, లక్ష్మీ నారాయణ, ఉపేందర్, కిషన్ నాయక్, రాదా కష్ణ, శ్రీను, సది, శ్రీశైలం, లచ్చయ్య, సందీప్, సురేష్ తదితరులున్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ - పెద్దపల్లి : జిల్లాలో విద్యార్థులు మాదక ద్రవ్యాలు వాడకుండా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై డీసీపీ సీహెచ్ రూపేష్‌తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన డ్రగ్ అడిక్షన్ కేసులు వివరాలను ఆరా తీశారు. జిల్లాలో మైనర్ విద్యార్థులను డ్రగ్స్, గంజాయి సరఫరా కొరకు వినియోగి స్తున్నట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. జిల్లాలో మండలాల వారీగా మైనర్లు పాల్గొన్న మాదక ద్రవ్యాల కేసుల సంపూర్ణ వివరాలు శనివారం నాటికి సిద్ధం చేయాలని, కేసుల వారీగా సమీక్ష నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఉన్న పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రహరీ క్లబ్స్, వాటి పని తీరుపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. విద్యాలయాలకు వంద గజాల దూరం వరకు మద్యం షాపులు ఉండొద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్కూళ్ల సమీపంలోని కిరాణా, పాన్ షాపులను తనిఖీ చేయాలని, అక్కడ సిగరెట్, పొగాకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకం ఉన్న పిల్లలను బాధితులుగా పరిగణించి వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని, దీని కోసం జిల్లాలో అందుబాటులో ఉన్న సైకలాజిస్ట్ సేవలు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 18సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల వారికి సిగరెట్లు, 21 వయస్సులోపు గల వారికి మద్యం విక్రయించడానికి వీలు లేదని, జిల్లాలో ఉన్న మద్యం షాపులు, పాన్ డబ్బాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సీసీ కెమేరాల వివరాలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 500 పైగా మెడికల్ షాపులలో హెచ్ డ్రగ్స్ అమ్మకాలు డిజిటల్ విధానం ద్వారా మాత్రమే జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అవసరమైన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను పోలీస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం, జువెనైల్ యాక్ట్ గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిరౌఫ్ ఖాన్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా అబ్కారీశాఖ డీపీఈఓఆర్ మహిపాల్ రెడ్డి, జెడ్పీ డిప్యూటీ సీఈవో జి.వెంకట చైతన్య, డ్రగ్ ఇన్స్పెక్టర్ టి. చందన, సైకియాట్రిక్ సాత్విక్ మైత్రి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పశుమిత్రలతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఎడ్ల రమేష్



మాట్లాడుతున్న ఎడ్ల రమేష్

నవతెలంగాణ - పెద్దపల్లి

రాష్ట్ర ప్రభుత్వం పశుమిత్రలతో వెట్టిచాకిరీ చేయించుకుంటుందని పశు మిత్రల యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఎడ్ల రమేష్ విమర్శించారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర పశు మిత్రల యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో పల్లెర్ల ప్రియాంక అధ్యక్షతన జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఎడ్ల.రమేష్ పాల్గొని మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాలుగా గ్రామాలలో పశువులకు (ఆవులు, బర్రెలు, మేకలు, కోళ్లు) ఆరోగ్య సేవలు అందిస్తున్న పశుమిత్రులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి వేతనం కానీ పారితోషికం గాని ఏమీ ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటుందని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్యకరమైన పశుసంపద అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో పశు మిత్ర లు ముఖ్యపాత్ర వహిస్తున్నారని అన్నారు. పశువులకు అంటు వ్యాధులు రాకుండా రైతులకు సలహాలు సూచనలు ఇస్తున్న పశు మిత్రల శ్రమను గుర్తించి వారికి వేతనాలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పశు మిత్రల సమస్యలు పరిష్కరించాలని ఫిబ్రవరి 1న చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని, జిల్లాలోని పశు మిత్రలందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా పల్లెర్ల ప్రియాంక, కో కన్వీనర్‌గా ఆరెళ్ల మమత, కమిటీ సభ్యులుగా నవ్య, అనూష, ఎల్ సరిత, ఆస్మా, ఉమాదేవి, స్వప్న, శిరీష, నిరోషా, శ్రీలత, రజిత, రాజమణి, శశికళ, సంధ్య, రాజేశ్వరి, మౌనిక, తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి.జ్యోతి, పశు మిత్రలు పాల్గొన్నారు.

ఓటర్ల చేతిలో దేశ భవిష్యత్తు..

పెద్దపల్లి జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - పెద్దపల్లి : దేశ భవిష్యత్తు ఓటర్ల చేతిలో ఉంటుందని, దీనిని అందరు గుర్తుంచుకొని ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదుగురు సీనియర్ సిటీజన్‌లకు కలెక్టర్ సన్మానం చేశారు. జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు సక్రమ మార్గంలో దేశ భవిష్యత్తు దృష్ట్యా ఉపయోగించాలని సూచిస్తూ ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో వెంకట మాధవ రావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవోకేవై ప్రసాద్, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎలక్షన్ డిటి ప్రవీణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - ముత్తారం : ముత్తారం జీజేసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, మానవ హారంగా ఏర్పడి ముత్తారం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రతిజ్ఞ నిర్వహించారు. గ్రామ చౌరస్తాలో మానవ హారంగా నిలబెట్టి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఫైండ్ల శంకర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఇన్‌చార్జి జీఎల్ఎన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గోదావరిఖని : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం టి జంక్షన్ వద్ద ఓటరు ప్రతిజ్ఞ చేశారు. నగర పాలక సంస్థ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. నగర పాలక సంస్థ కమిషనర్ బి.సుమన్ రావు, తహసీల్దార్ జాహీద్ పాషా, ఉపన్యాసకులు విశ్వనాథ్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.


మేడిపల్లి గ్రామానికి పూర్వ వైభవం తీసుకువస్తా

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ - గోదావరిఖని : మేడిపల్లి గ్రామానికి పూర్వ వైభవం తీసుకువస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం 3వ డివిజన్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో 35లక్షల సింగరేణి సంస్థ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పాలకులు నిర్లక్ష్యంతోనే మేడిపల్లి గ్రామం అధ్వానంగా తయారైందని ఆరోపించారు. తాను ఎమ్మెలేగా గెలిచిన నాటి నుంచి మేడిపల్లి గ్రామం అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, దొంత శ్రీనివాస్, నాయకులు కేశవరావు, మల్లికార్జున్, లక్ష్మణ్ రావు, కుమ్మరి శారద, వెంకట రామారావు, రంగు దుర్గాప్రసాద్, అన్వేష్, రావికంటి అంజయ్య, పూసాల శ్రీనివాస్, మసువట్ల రాజు , బాబు గౌడ్, చంద్రయ్య, రవీందర్ రెడ్డి, నీలం వెంకటస్వామి, కంది చంద్రయ్య, స్వప్న, విజయ తదితరులున్నారు.

లక్ష్య సాధనకు అధికారుల కృషి

పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ పుట్ట మధూకర్



నవతెలంగాణ - పెద్దపల్లి : ప్రభుత్వ లక్ష్యసాధనకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం జెడ్పీ చైర్మెన్ ఆధ్యక్షతన పెద్దపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో 1వ, 2వ, 4వ, 7వ స్థాయి సంఘం సమావేశాలను నిర్వహించి ఫైనాన్స్, ప్లానింగ్, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, పనులపై చర్చించారు. జిల్లా ప్రజాపరిషత్ ద్వారా అందిన నిధులు, వాటి వినియోగం, గ్రామాలలో చేపట్టిన పనులపై చైర్మెన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరగకుండా జాగ్రత్త వహించాలని, రీసైక్లింగ్ చేసే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత రైస్ మిల్లులలో ఆకస్మిక తనిఖీలు చేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ జిల్లా పౌరసరఫరాల శాఖను ఆదేశించారు. జిల్లాలో రైతు వేదికల నిర్మాణంలో మిగిలిన పనుల బిల్లులపై జస్టిఫై చేసి సంబంధిత ఏ.బీ ప్రొఫార్మాలో పొందుపరిచి జిల్లా పంచాయతీ అధికారి నివేదిక సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖను జడ్పీ చైర్మెన్ ఆదేశించారు. జిల్లాలో స్థానిక సంస్థల పరిధిలో ఉన్న ఆసుపత్రులలో సకాలంలో వైద్యులు విధులకు హాజరుకావాలని సమయపాలన పాటించాలని, ఆస్పత్రి సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని జడ్పీ చైర్మన్ ఆదేశించారు. మంథని పట్టణంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కావడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ మరమ్మతు పనులు పూర్తి చేసి ఇబ్బందులకు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జడ్పీ చైర్మన్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్ , జడ్పీటిసిలు రాంమూర్తి, తిరుపతి రెడ్డి, స్వర్ణలత,

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - పెద్దపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలో సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి-శ్రీనివాస్, జెడ్పీటీసీ బండారి రామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మెన్‌లు దాసరి చంద్రారెడ్డి, మాదిరెడ్డి నరసింహా రెడ్డి, యూత్ మండలాధ్యక్షుడు కొయ్యడ విక్రం, సర్పంచ్ ఆడెపు వెంకటేష్ పాల్గొన్నారు.

సమస్యలపై మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ - గోదావరిఖని : సింగరేణి రిటైర్డు కార్మికుల, తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు సింగరేణి రిటైర్డ్ కార్మికులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి అందించిన వారిలో చిట్యాల యాకూబ్, ననుపూరి రాజమల్లు, దొంతర వేణి మల్లయ్య, తదితరులున్నారు.

నిరుపేద విద్యార్థినికి ఎమ్మెల్యే చేయూత

నవతెలంగాణ - గోదావరిఖని : నిరుపేద విద్యార్థిని చదువు కోసం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేయూత అందించారు. గోదావరిఖని విద్యానగర్‌లో నివాసం ఉండే పేద కుటుంబానికి చెందిన సలిగంటి సదానందం కూతురు కావేరి ప్రొఫెసర్ జయశంకర్ అగ్రకల్చర్ యూనివర్సిటీలో సీటు వచ్చింది. అడ్మిషన్ ఫీజు కోసం డబ్బుల అవసరం కాగా స్పందించిన ఎమ్మెల్యే రూ.20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, తదితరులున్నారు.

సమాజ సేవ ప్రతీ ఒక్కరి బాధ్యత

సమాజ సేవ ప్రతీ ఒక్కరి బాధ్యత అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం గోదావరిఖనిలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లయన్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది గవర్నర్ నారాయణరెడ్డి, ముకుందరెడ్డి, తూముల రాజేశ్వరరావు, చెరుకు బుచ్చిరెడ్డి, ఏలేశ్వరం చంద్రమౌళి, కిషన్ రావు, బాలసాని స్వామి గౌడ్, బంక రామస్వామి, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ - గోదావరిఖని : రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్‌లో కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పర్యవేక్షణలో జరుగుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్, డాక్టర్ చేరాలు హెచ్ఓ సమ్మయ్య తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-ముత్తారం : ముత్తారం మండలం ఖమ్మంపల్లిలో నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ దేవాలయం నిర్మాణంకు డాక్టర్ కొండ్ల అశోక్ రూ.1.20లక్షలు విరాళాన్ని అందజేశారు. బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. విరాళం అందించిన దాత కొండ్ల అశోక్‌కు సర్పంచ్ సముద్రాల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

'పథకాలను రజకులకు అందేలా చూస్తాం'

నవతెలంగాణ - గోదావరిఖని : రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఉన్న రజకులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి రజకుల సమస్యలు పరిష్కరించడానికి, ముందుండి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను రజకులకు అందేలా చేయడమే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి (టిఆర్ఆర్ఎస్) లక్ష్యమని కార్పొరేషన్ అధ్యక్షులు కాసర్ల సురేష్ అన్నారు. టిఆర్ఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి మునిగంటి సంపత్ ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని లేబర్ కోర్టు చౌరస్తా ఐలమ్మ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అధ్యక్షులు కాసర్ల సురేష్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కళామండలి అధ్యక్షులు ఎజ్జ రాజయ్య, రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజేశం, జిల్లా అధ్యక్షురాలు మడికొండ ఓదక్క, జిల్లా యూత్ ప్రచార కార్యదర్శి ఓరుగంటి రాంచందర్, రామగుండం కార్పొరేషన్ బెలా అధ్యక్షులు కోడిపుంజుల మధు, కార్పొరేషన్ కళామండలి అధ్యక్షులు జలిగపు రాజు, కార్పొరేషన్ ఉపాధ్యక్షులు గుండ్రాతి మల్లయ్య, కార్పొరేషన్ యూత్ ప్రధాన కార్యదర్శి దేవరాజ్ రాకేష్, కార్యదర్శి పైడిపల్లి నర్సింగ్, వర్కింగ్ సెక్రటరీ రామడుగుల రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కల్లెపల్లి బక్కయ్య దుబ్బాసి రేణుక, కార్పొరేషన్ కార్యవర్గ సభ్యులు మునిగంటి నరేష్, జూల మోహన్ తదితరులున్నారు.

సింగరేణి జోలికొస్తే ఊరుకునేది లేదు

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ - గోదావరిఖని : తెలంగాణ కొంగుబంగారమైనా సింగరేణి సంస్థ ఉనికిని నిర్వీర్యం చేసేందుకే.. తెలంగాణ వనరులను చేజిక్కించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంఎండిఆర్ -15 కుట్రపూరిత యాక్ట్ ను రూపొందించిందని.. సింగరేణి జోలికొస్తే ఊరుకోం... రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు. బుధవారం ఆర్జీ-1 పరిధిలోని జీడీకే1 సీఎస్‌పీ వద్ద బొగ్గు బాయి బాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణకు ఆయువు పట్టు అయిన సింగరేణి ఉసురు తీసేందుకు కేంద్రం కుట్రపన్నుతోందని, మోడీ సర్కారు సింగరేణికి సంబంధించిన నాలుగు బ్లాకుల వేలంను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గనిర్దేశంలో సింగరేణి సంస్థ లాభాల్లో గొప్పగా సాధించిందన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు గండ్ర దామోదర్ రావు, జాహిద్ పాషా, గుండు శ్రావణ్, సుభాష్, జలపతి తిరుపతి రెడ్డి, జనగామ మల్లయ్య, వెంకటేష్, పుట్ట రమేష్, వడ్డేపల్లి శంకర్, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, కవిత సరోజినీ, నాయకులున్నారు.

స్క్రాప్ వాహనాలు వేలం

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం : రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో అన్నోన్ ప్రాపర్టీ కింద పరిగణించబడిన 196స్క్రాప్ వాహనాలకు ఈ నెల 30న వేలం వేయనున్నట్లు ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. పాల్గొనాలనుకునే వారు ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు, ఇతర వివరాల పత్రాలు వెంట తీసుకొని రావాలని మరిన్ని వివరాలకు 8712656616, 94940 26036కు సంప్రదించాలని సూచించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ చోరీ

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం : ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధి మల్యాపూర్ గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ నుంచి కొంతమంది గుర్తు తెలియని దొంగలు కాపర్ వైర్‌ను ఎత్తుకెళ్లారు. ఈ మేరకు పోలీసులకు ఎన్‌పిడిసిఎల్ ఏఈ బుధవారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన వ్యవసాయబావులకు విద్యుత్ అందించే 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగలు పగలగొట్టి అందులో నుండి సుమారు రూ.40వేలు విలువచేసే కాపర్ వైర్‌ను ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

SUMMONS
IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT SIRCILLA.
O.S.No. 92 of 2020

Between:-
Veshala Anjaiah ...Plaintiff.
And
To
Renikindhi Srinivas ...Defendant
To
Renikindhi Srinivas s/o Vittal, C/o. Renikindhi Vittal, Opp: SBI, Main Road, Gambhiraopet proper and mandal, District: Rajanna Sircilla

Take summon that the above named plaintiff filed the above suit against you and above suit is posted on: 03-02-2023 at 10-30 A.M. for your appearance.

So, you have to appear personally or through advocate **on 03-02-2023 at 10-30 A.M.** before the above said court in the above suit vide O.S.No. 92 of 2020, failing which above said matter will be decided in your absence as per law.

"By order of the court"
Sd/-
CH. VENKATAIAH
Advocate for plaintiff

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT:: KARIMNAGAR
A.R.B. NO. 638 OF 2021

Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Metpally. .....Disputant
AND
Dasari Raja Bosu, & OTHERS ...Opponents
TO
2. Gundeti Narendra, S/o.Rajabosu, Age: 35 years, Occ: Clerk, Emp No. 96320, O/o. Bank Of Baroda, Metpally Branch, R/o H.No.256, APHB Colony, Dist. Karimnagar.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 15 FEB 2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex- parte.

Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT:: KARIMNAGAR
A.R.B. NO. 316 OF 2022

Between
SHRIRAM CHITS PVT. LTD, Branch; Karimnagar 1. .....Disputant
AND
Potharaju sravanthi, & OTHERS ......Opponents
TO
5. **Devishetti Radha Kishan Rao, S/o.Yella Rao,** Age: 55 years, Occ: The Tahasildar Office, Emp.No.1546289, Tahasildar Office, Dist. Rajanna Sircilla, R/o H.No.2-146/2, VIL: Regulapally, Mdi.Bejjanki, Dist. Siddipet.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 15 FEB 2023** for your appearance. On that day you have you appear in person at 11-00 A.M. before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT:: KARIMNAGAR
A.R.B. NO. 12 OF 2022

Between
SHRIRAM CHITS PVT. LTD, BranchKarimnagar -1. .....Disputant
AND
Lavudya Raji, & OTHERS ....Opponents
TO
2. Mogili Surender, S/o.Sailu, Age: 42 Yrs, Occ: Police Constable, Emp. No.1509137, O/O SI Of Police, Karimnagar Traffic, Dist. Karimnagar, R/o H.No.4-52/1, Rekurthi, Dist. Karimnagar.
5. Banothu Ramesh, S/o.Ramji, Age: 32 Yrs, Occ: Business, R/o H.No.5-38/A, Vil.Chandra Nayak Thanda, Mdl. Akkannapeta, Dist. Siddipet.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 15 FEB 2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex- parte.

Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT:: KARIMNAGAR
A.R.B. NO. 1446 OF 2021

Between
SHRIRAM CHITS PVT. LTD, Branch: Karimnagar-I .....Disputant
AND
Karengala Ravi Kumar, & OTHERS ......Opponents
TO
3. Gashikanti Mahender, S/o.Mallaiah, Age: 49 years, Occ: Record Asisstant, Emp.No.1503168, O/o. Executive Engineer, Division -3, R/o H.No.1-44, Kothirampoor, Dist. Karimnagar.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, the above dispute is **posted on 15 FEB 2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT:: KARIMNAGAR
A.R.B. NO. 158 OF 2022

Between
SHRIRAM CHITS PVT. LTD, Branch:Karimnagar 1. .....Disputant
AND
K.Suryanarayana, & OTHERS ....Opponents
TO
1. Kandukuri Suryanarayana, S/o.Brahmaiah, Age: 46 Yrs, Occ: Business, R/o H.No.3-7-321, Vavilalapally, Dist. Karimnagar.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same. The above dispute is **posted on 15 FEB 2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT:: KARIMNAGAR
A.R.B. NO. 1035 OF 2020

Between
SHRIRAM CHITS PVT. LTD, Branch; Karimnagar-1 ..Disputant
AND
P.Naveen Kumar's & OTHERS .. .Opponents
TO
1. Peddapalli Naveen Kumar, S/o. Satyanarayana, Age: 36 years, Occ: Business, R/o H.No.9-6- 215, Ramnagar, Dist. Karimnagar.
3.Doragari Raj Kumar, S/o.Komuraiah, Age:48 years, Occ: Police Constable, Emp.No.15002542, O/o. Commisisoner office, Karimnagar, R/o Q.No.236, Police Head Quarters, Srinagar Colony, Godavarikhani, Dist. Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same. The above dispute is **posted on 15 FEB 2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above otherwise the case will be decided ex- parte.

Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT:: KARIMNAGAR
A.R.B. NO. 1101 OF 2020

Between
SHRIRAM CHITS PVT. LTD, Branch Karimnagar-I ...Disputant
AND
Pydipelli Naresh Goud & OTHERS ..Opponents
TO
4. Bandi Chandra Hari, S/o.Agaiah, Age: 55 years, Occ: School Asisstant, O/o. ZPHS, NTPC, Dist. Peddapally, R/o H.No.A-2/80, PTS, Jyothinagar, Somannapalle, Ramagundam, Dist. Peddapally.
5. Nadigoju Ramesh, S/o.Narayana, Age: 39 years, Occ: Business, R/o H.No.9-5-23/1, Sapthagiri Colony, Dist. Karimnagar.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same. The above dispute is **posted on 15 FEB 2023,** for your appearance. On that day you have you appear in person **at 11-00** A.M. before the Deputy Registrar referred above other-wise the case will be decided ex parte

Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT:: KARIMNAGAR
A.R.B. NO. 891 OF 2020

Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Godavarikhani. .....Disputant
AND
Kotha Rajaiah, & OTHERS ...Opponents
TO
3. Sunkari Rajesham, S/o.Mallaiah, Age: 49 years, Occ: General Mazdoor, Emp.No.1233020, O/o. The SCCL Limited, R/o H.No.7-2- 533/322, Ganga Nagar, Godavarikhani, Dist. Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 15 FEB 2023** for your appearance. On that day you have you appear in person **at 11-00 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex- parte.

Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR

నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వినతి



నవతెలంగాణ - మంథని : మంథని నియోజకవర్గంలోని ఉప్పట్ల (ఖాసిపేట)లిఫ్ట్ ఇరిగేషన్, వల్లెంకుంట లిఫ్ట్ ఇరిగేషన్, పలిమెల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారికి మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిల్ల శ్రీధర్‌బాబు వినతిపత్రం అందజేసి కోరారు. కాసీపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా దాదాపుగా మండలంలోని 2500 ఎకరాల వరకు సాగు నీరు అందేదన్నారు. ఇటీవల గోదావరి వరదలతో లిఫ్ట్ చాలా వరకు దెబ్బతిని పనిచేయడం లేదని తెలిపారు. నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ లిఫ్ట యథావిధిగా పనిచేయడానికి మరమ్మతులకు దాదాపు రూ.60 లక్షల వరకు ఖర్చు అవుతుందని వెంటనే నిధులు కేటాయించలని కోరారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని వల్లేంకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పథకం గత 2019లో మొదలై 2020 వరకు సగం మాత్రమే పూర్తి అయ్యిందని, నిధులు కేటాయించి పూర్తిచేయాలని కోరారు. పలిమెల మండలం పలిమెల లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతు చేయాలని అన్నారు.

రాజన్న భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లో స్పెషల్ అభిషేకం

- 10లోపు 'మహా' జాతర ఏర్పాట్లను పూర్తిచేస్తాం
- రూ.3.70 కోట్లతో పకడ్బందీగా పనులు
- తాగునీటి వసతి, పారిశుధ్యం నిర్వహణకు పెద్దపీట
- రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్

నవతెలంగాణ - వేములవాడ

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 17 నుండి 19వ తేదీ వరకు జరగనున్న మహా శివరాత్రి జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు, జాతరకు రాలేని భక్తుల సౌకర్యార్థం ఈ ఏడాది కొత్తగా పోస్టల్, ఆర్టీసీ సహకారంతో 'ఆన్‌లైన్‌లో అభిషేకం' కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్ తెలిపారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా రాజన్న ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం కమిషనర్ పరిశీలించారు. ఈ క్రమంలో ఆలయ ప్రాంగణం, గుడి చెరువు పార్కింగ్, అన్నదాన సత్రం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆలయ ఈవో గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. రూ.3.70 కోట్లతో జరుగుతున్న ఏర్పాట్లలో భాగంగా భక్తులకు ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్లు, చలువ పందిళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. భక్తులకు ఎవరికి ఏ అవసరం, ఇబ్బందులు ఉన్నా తమను నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న కమిషనర్ రాజన్నను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ ఇన్‌చార్జి ఈవో కృష్ణప్రసాద్, ఏఈవోలు జయకుమారి, హరికిషన్, శ్రీనివాస్, ప్రతాప నవీన్, పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్, మూర్తి, శ్రీరాములు, తిరుపతిరావు, రాజశేఖర్, నటరాజ్, తదితరులు ఉన్నారు.



పార్కింగ్ ప్రదేశంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్

ఎన్నాళ్లు రోడ్లమీద బతకాలే..

అర్హత ఉన్నా అడ్డుకోవడం సరికాదు

డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల ఆవేదన



మాట్లాడుతున్న లబ్దిదారులు

నవతెలంగాణ - మంథని : అనేక ఏండ్లుగా ఆర్థిక స్థోమత లేక పొట్టకూటి కోసం రోడ్లమీద ఉంటున్నామని. ఇంకా ఎన్నాళ్లు అలా బతుకాలని డబుల్‌బెడ్ రూం ఇండ్ల లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మంథనిలోని పోచమ్మవాడలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల సముదాయాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇటీవల ప్రారంభించారన్నారు. లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, అనర్హులకు ఇండ్లు కేటాయించారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులకు వినతిపత్రాలు అందించిన నేపత్యంలో ఇండ్ల పంపిణీ నిలిచిపోయిందన్నారు. 40ఏండ్లుగా తాము శ్రీపాదరావుకు, శ్రీధర్‌బాబుకు ఓట్లు ఎలా వేశామో అదే రీతిలో 2014లో పుట్ట మధుకు ఓట్లు వేసి గెలిపించామన్నారు. ఎనిమిది ఏండ్ల క్రితం ప్రభుత్వం అందించిన డబుల్ బెడ్ రూం పథకంలో లబ్దిదారులుగా ఎంపిక చేశారని తెలిపారు. లబ్దిదారుల్లో ఎంతో మంది వికలాంగులు ఉన్నారని, అలాగే కూలీకి పోతనే పూట గడిచే వాళ్లు ఉన్నారని అలాంటి వాళ్లు మీకు అనర్హులుగా కన్పిస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్దిదారుల జాబితాలో అనర్హులు ఉంటే చూపించాలే కానీ అర్హులను అరిగోస పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. మాకు ఆస్తులు, అంతస్తులు ఉన్నాయని చూపిస్తే తామే స్వచ్ఛందంగా తప్పుకుంటామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీకి అడ్డు రావద్దని వారు స్పష్టం చేశారు.

అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

నవతెలంగాణ - బోయినిపల్లి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బోయినిపల్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ అధ్యక్షతన చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నాలుగేండ్లుగా మండలానికి మంజూరైన నిధులు, పనుల ప్రతిపాదనలు, పూర్తి, పెండింగ్ పనులు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో మాజీ డీసీఎంస్ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఆజ్జు, రైతుబంధు అధ్యక్షుడు కొనుకటి లచ్చిరెడ్డి, ఏఈ యాదగిరి, స్రవంతి, ఇరిగేషన్ ఈఈ నరేష్, ఏఈ శ్రీకాంత్‌రెడ్డి, ఉప కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, ఎంపీడీఓ నల్లా రాజేందర్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ - గంభీరావుపేట



గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో లోతు వాగు ద్వారా రైతులు పొలాల్లోకి, వీరాంజనేయ స్వామి గుడికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకవెళ్లడంతో తక్షణమే 65 లక్షల నిధులను మంజూరు చేశారు. బుధవారం టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు బ్రిడ్జి పనులకు భూమిపూజ చేశారు. పనులను త్వరతగతిన పూర్తి చేయాలని, అలసత్వం వహించరాదని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొలుముల అంజమ్మ, జెడ్పీటీసీ కోరిమిశెట్టి విజయలక్ష్మణ్, ఎంపీపీ వంగ కరుణసురేందర్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఎంపీటీసీ అంజిరెడ్డి పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు అవగాహన

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్దిదారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు బుధవారం అవగాహన కల్పించారు. తహసీల్దార్ జయంత్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన వారికే ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఏమైనా సందేహాలు, అభ్యంతరాలు వుంటే తమకు తెలుపాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి రేణుకకిషన్, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సర్పంచ్ మధుకర్, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ కదిరె భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థుల బహుమతులకు విరాళం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని గుండారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల బహుమతుల కోసం గ్రామానికి చెందిన లకావత్ లక్ష్మిరాజం బుధవారం 5వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మిరాజంను ప్రధానోపాధ్యాయుడు గనాధి శ్రీనివాస్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ భూక్య శ్రీనివాస్, తల్లిదండ్రులు అభినందించారు. నాయకుడు పసుల భాస్కర్ పాల్గొన్నారు.

వేములవాడలో 'విజేత' ఆర్థో హాస్పిటల్ ప్రారంభం

నవతెలంగాణ - వేములవాడ



ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైద్యులు, ప్రజాప్రతినిధులు

వేములవాడ పట్టణం రెండవ బైపాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన 'విజేత' ఆర్థో హాస్పిటల్‌ను బుధవారం సిరిసిల్ల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, రాష్ట్ర టెక్స్ టైల్ అండ్ పవర్ లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్‌మోహన్‌రావు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా, అత్యాధునిక సౌకర్యాలతో ఎంతో అనుభవజ్ఞులైన డాక్టర్లతో వేములవాడ ప్రాంతంలోనే 24 గంటల పాటు అత్యవసర సేవలు అందించేలా ఏర్పాటు చేసిన ఆసుపత్రి సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫీర్ మహమ్మద్, కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాసరావు, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, ఇప్పపూల అజయ్, మారం కుమార్, నాయకులు పుల్కం రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు పొలాస నరేందర్, నామాల లక్ష్మీరాజాం, బీజేపీ నాయకుడు కుమ్మరి శంకర్, వైద్యులు మహేష్‌రావు, మనోహర్, హరికృష్ణ, రవీందర్, నిర్వాహకులు గూడూరి మధు, ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజన్నను దర్శించుకున్న టీఎస్ఎంఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

నవతెలంగాణ-వేములవాడ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని బుధవారం రాష్ట్ర వైద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేయగా, ప్రోటోకాల్ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట ఆలయ పర్యవేక్షకుడు అల్లీ శంకర్, ఆలయ ఇన్‌స్పెక్టర్ సంకేపల్లి పవన్ కుమార్ ఉన్నారు.

'కొత్త రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి'

నవతెలంగాణ - ముస్తాబాద్ : కొత్త రేషన్‌కార్డులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని బీజేపీ సిరిసిల్ల జిల్లా సహాయ కార్యదర్శి భాద నరేష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. దాదాపు 8 సంవత్సరాల నుండి ఇప్పటివరకు రేషన్ కార్డులు మంజూరు చేయకుండా, కొత్తగా పేర్లు చేర్చకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

మాటల ప్రభుత్వానికి స్వస్తి పలకాలి

కాంగ్రెస్ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు సత్యనారాయణ, ఆది శ్రీనివాస్



మాట్లాడుతున్న అధ్యక్షులు

నవతెలంగాణ - ఇల్లంతకుంట

చేత కాని మాటల ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు కవ్వంపెల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ , 30పడకల ఆసుపత్రి, రోడ్లు, డబల్ బెడ్ రూం ఇండ్లు, రుణమాఫీ చేస్తానని ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కంటే ఎక్కువగా స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు ఎక్కువ అభివృద్ధి చెందారన్నారు. గుంట భూమి లేని నాయకులు కూడా కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించారు తప్ప పేద ప్రజలకు ఒరిగిందియేమి లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ నెల 30నుండి మండలంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో పర్యటిస్తామని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా ఐరెడ్డి మహేందర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఆనందరెడ్డి, మల్లారెడ్డి, వెంకట్, జమాల్, నరేష్, వినయ్, విజయ్, బాలయ్య, బాలపోచయ్య, రమేష్, లింగం, మంజూరలి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ ఏరియా ఆస్పత్రిలో మోకాలి మార్పిడి చికిత్స విజయవంతం

నవతెలంగాణ - వేములవాడ



మోకాలి శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారితో డాక్టర్ మహేష్‌రావు, వైద్యులు

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఒకేరోజు 4 మోకాలి శస్త్ర చికిత్సలు విజయవంతం చేసినట్టు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్‌రావు తెలిపారు. బుధవారం ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వివరాలు వెల్లడించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో ఆస్పత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో వేములవాడ మండలం ఫాజల్ నగర్ గ్రామానికి చెందిన చిందం వీరవ్వ, మెట్‌పల్లి మండలం మసాయిపేట్ గ్రామానికి చెందిన కట్టే పెద్ద లక్ష్మి, కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన జుంబారాతి చిన్న నరసయ్య, కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన ఇస్లావత్ చంద్రు మోకాలు సంబంధించిన జబ్బుతో బాధ బాధపడుతూ ఏరియా ఆస్పత్రికి వచ్చారన్నారు. వారిని పరీక్షించి వైద్య పరీక్షలు నిర్వహించి మోకాలు కీలు మార్పిడి చికిత్స అవసరమని గుర్తించామని, దీంతో ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్సను పూర్తిగా ప్రభుత్వం సహకారంతో ఉచితంగా చేసినట్టు చెప్పారు. ఈ శస్త్రచికిత్సలో వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శశి, డాక్టర్ తిరుపతి, డాక్టర్ వెంకట్, స్టాఫ్ నర్స్ భాగ్యలక్ష్మి, అరుణ్ సాయి, కావ్య, ఓటి సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేసినట్టు ఆయన తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పించండి

దేవాదాయ శాఖ కమిషనర్‌ను కోరిన పట్టణ యువకులు

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని పట్టణానికి చెందిన గడప కిశోర్‌రావు, నామాల శేఖర్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్‌ను కోరారు. మహా శివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి బుధవారం ఆలయానికి వచ్చిన కమిషనర్‌ను వారు కలిసి ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు. తాగునీరు, మరుగుదొడ్లు, స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు, బేబీ ఫీడింగ్ రూమ్స్, వృద్ధులకు, చంటి బిడ్డల తల్లులకు, వికలాంగులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. వీఐపి దర్శనాలకు తగు సమయం కేటాయించి, సామాన్య భక్తులకు ఇబ్బందులు తొలగించాలని కోరారు.

బోర్ మోటార్ ప్రారంభం

నవతెలంగాణ - మంథని : మంథని రెండవ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ బుధవారం పర్యటించారు. పలు సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం 3వ వార్డు అంబేద్కర్ నగర్‌లోని బోర్‌కు బిగించిన మోటార్‌ను ప్రారంభించారు. ఆమె వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి బానయ్య పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎంపీడీవో



నవతెలంగాణ - ఎలిగేడు : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి సందర్శించారు. ప్రజలకు మరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 142 మందికి కంటి పరీక్షలు చేసి 23 మందికి కళ్లద్దాలను అందజేశారని చెప్పారు. మెడికల్ ఆఫీసర్ నిస్సి క్రిస్టినా, ఎంపీఓ అనిల్‌రెడ్డి, ఎలిగేడు సర్పంచ్ బూర్ల సింధుజ, ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, ఏపీఎం సుధాకర్, సీసీలు ఆనంద్, జ్యోతి, మల్లేశం, జీపీ కార్యదర్శి సౌమ్య, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మన్, వీవోఏలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీని పరామర్శించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ హేమ భర్త, బీఆర్ఎస్ మండల నాయకుడు దేవేందర్ మంగళవారం గుండెపోటుతో మృతిచెందాడు. వైస్ ఎంపీపీ, కుటుంబ సభ్యులను ఎల్లారెడ్డిపేట ఎంపీపీ రేణుక, జెడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో చైర్మన్ కృష్ణరెడ్డి బుధవారం పరామర్శించారు. వారివెంట సెస్ డైరెక్టర్ మల్లేశం, మండల నాయకులు గొర్రె రంజిత్, కొమురయ్య, ప్రశాంత్, చిరంజీవి, తదితరులు ఉన్నారు.

జాతీయ ఓటర్ దినోత్సవం



ఓదెల : ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ - ఓదెల : ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రేణుకాదేవి అధ్యక్షతన బుధవారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య, ఎంపీఓ వాజిద్, మండల పరిషత్ కార్యాలయ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - మంథని : మంథని పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో కలిసి పట్టణంలో జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వీరబ్రహ్మాచారి మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్‌కు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, తహసీల్దార్ బండి ప్రకాష్, జెడ్పీటీసీ తగరం సుమలతశంకర్‌లాల్, కళాశాల ప్రిన్సిపాల్ ఎండి.తాహిర్ హుస్సేన్, వార్డు కౌన్సిలర్లు, రెవెన్యూ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఇల్లంతకుంట : జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఆయా గ్రామాల్లో నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు కోసం గ్రామ బూత్ స్థాయి అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - జూలపల్లి : జూలపల్లి మండలంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించి, నూతన ఓటర్లకు ఓటర్ కార్డులను పంచారు. సీనియర్ మహిళా ఓటర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, వైస్ ఎంపీపీ మొగ్గురం రమేష్, సర్పంచ్ దారబోయిన నర్సింగ్‌యాదవ్, తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో వేణుగోపాలరావు, డిప్యూటీ తహసీల్దార్ అబుబకర్, ఆర్ఐ సదయ్య పాల్గొన్నారు.



జూలపల్లి : సీనియర్ ఓటర్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో భారత ఎన్నికల కమిషన్ విడుదల చేసిన 'మై భారత్ హు' గేయాన్ని విద్యార్థినీ, విద్యార్థులు వినిపించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2, ఎస్వీవిఏపి యూనిట్, చరిత్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ టి.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి డాక్టర్ రమాదేవి, స్వీప్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసులు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ వి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ ఓటర్‌కు సన్మానం

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బిఎల్‌ఓలో ఆధ్వర్యంలో రిటైర్డ్ టీచర్, సీనియర్ ఓటరు తాటికొండ సత్తయ్యను సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ.వి ప్రమోద్‌రెడ్డి, బీఎల్‌ఓలు రజిత, మీనా, నాగజ్యోతి, నాగరాణి పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన

నవతెలంగాణ - గంభీరావుపేట



శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న టెస్కాబ్ చైర్మన్

ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. బుధవారం గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో నాబార్డ్ వాటర్ షెడ్డు అభివృద్ధి పథకం అధ్యర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా ఆయన ప్రారంభించి మాట్లాడారు. సుమారు 10 రకాల వైద్య పరీక్షలు చేసి అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సర్పంచ్ బాలరాజు, జెడ్పీటీసీ విజయ, ఎంపీపీ వంగ కరుణ, ఉప సర్పంచ్ దేవరెడ్డి, ఎంపీటీసీ అంజిరెడ్డి, డాక్టర్లు పెంచాలయ్య, చీకోటి సంతోష్, యాదగిరి, శంకర్ సత్యనారాయణ స్వామి, రమేష్, ప్రదీప్, బాబు శ్రీనివాస్, సురేందర్ బాబు, లక్ష్మణ్, వంశీధర్, శోభారాణి, చింతోజు భాస్కర్ పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన గంభీరావుపేట మండల సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావుకు రైతులు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. అనంతరం సెస్ డైరెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించటానికి తానెప్పుడు ముందుంటనని తెలిపారు.

లబ్దిదారులకు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ - వీర్నపల్లి :



వీర్నపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎంపిపి మాలోతు భూలా ప్రజాప్రతినిధులతో కలిసి కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు అరుణ్ కుమార్, రేణుక, సెస్ డైరెక్టర్ మల్లేశం, తహశీల్దార్ తాఫజుల్ హుసేన్, ఎంపీడీఓ నరేష్, డీటీ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ ప్రవీణ్, ఉపసర్పంచ్ తిరుపతి, నాయకులు హన్మండ్లు, సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎస్ చెక్కు పంపిణీ

వీర్నపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో సర్పంచ్ పాటి దినకర్ పంపిణీ చేసి మాట్లాడారు. సెస్ డైరెక్టర్ మల్లేశం, ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవి, కో ఆప్షన్ ఉస్మాన్, మండల ప్రధాన కార్యదర్శి రఫీ, నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య కోరారు. బుధవారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గుండాటి రామ్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షుడు చిన్ని బాబు పాల్గొన్నారు.

అంబేద్కర్ మాల సంఘ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో బుధవారం అంబేద్కర్ మాల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా బత్తుల నారాయణ, ఉపాధ్యక్షుడిగా ఏలూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం నరేష్, క్యాషియర్ బెస్త దేవచంద్రం, సలహాదారులు మ్యాదరి మురళి, కొత్త నర్సయ్య, దిమ్మాటి నర్సయ్య, బత్తుల రాజనర్సు ఎన్నికయ్యారు. వారిని పూలమాలలతో సత్కరించారు. సంఘం సభ్యులు నీరటి భాను, బత్తుల పరశురాములు, దొంత నర్సవ్వ, జంగం లింగవ్వ, బత్తుల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బాలిక మిస్సింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బలేరావు ఐశ్వర్య అదృశ్యమైందని ఎస్ఐ శేఖర్ తెలిపారు. ఎస్ఐ వివరాలమేరకు బాలిక తల్లి బలేరావు కమల బుధవారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసింది. 14ఏండ్ల తన మూడవ కూతురు బలేరావు ఐశ్వర్య గొల్లపల్లిలో సూపర్ మార్కెట్‌లో మూడు నెలల నుంచి పనిచేస్తుందని అన్నారు. మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో ఐశ్వర్య రోజులాగే సూపర్ మార్కెట్‌లో పనిచేయడానికి వెళ్లి తిరిగి సాయంత్రం 4 గంటలకు ఇంటికి వచ్చి తన స్నేహితురాలి ఇంటికి వెళ్లుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లింది. అప్పటి నుండి తన కూతురు ఇంటికి తిరిగి రాలేదన్నారు. చుట్టు పక్కల, తెలిసిన ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

కుక్కల దాడిలో 12 మేకలు మృతి



పరిశీలిస్తున్న శ్రీనివాస్

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపే మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలో మంగళవారం రాత్రి కుక్కల దాడిలో 12 మేకలు మృతిచెందా యి. బాధితులను ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల యాదవ సంఘం అధ్యక్షుడు మెండే శ్రీనివాస్ బుధవారం పరామ ర్శించారు. బాధితులను ప్రభుత్వం ద్వారా ఆదుకోవడానికి కృషి చేస్తామన్నారు. వీర్నపల్లి మండలంలోని మద్దిమల్లకు చెందిన కేశవేణి ఎల్లయ్య యాదవ్, ప్యాట్ల ఎల్లయ్య యాదవ్, దయ్యాల మల్లయ్య యాదవ్ జీవాలను పెంచుకుంటు జీవిస్తున్నారు. అల్మాస్‌పూర్ గ్రామశివారులో ఉన్న జీవాల మందపై కుక్కలు దాడి చేయడంతో 12 జీవాలు మృతిచెందినట్లు బాధితులు తెలిపారన్నారు. 60వేల రూపాయలు నష్టం జరిగిందని బాధితులు రోదిస్తూ తెలిపారన్నారు. ఆయన వెంట గౌరవ అధ్యక్షుడు మందటి దేవేందర్ యాదవ్, మండల ఇన్‌చార్జి పోతుల భాస్కర్ యాదవ్, లంబ మల్లేశం యాదవ్ ఉన్నారు.

కాంగ్రెస్ కొండాపూర్ కమిటీ ఎన్నిక


నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలంలోని కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాంతరాజు, ఉపాధ్యక్షుడిగా పెండ్యాల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వట్టిమల్ల రాజేశం, కార్యదర్శిగా ఎక్రమొద్దిన్, కోశాధికారిగా శ్రీనివాస్‌రెడ్డి, 15 మంది సభ్యులతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెదగారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, నాయకులు వెలుముల రామిరెడ్డి, దిటి నరసింహులు, వుచ్చిడి బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండలం అడవి పదిర, సీతారాం నాయక్ తండా గ్రామాల్లో చేపట్టిన మన ఊరు - మన బడి పనులను ఎంపీడీఓ నరేష్ బుధవారం పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఆయనవెంట సర్పంచులు ఎడ్ల లక్ష్మిరాజం, రవి, నాయకుడు జోగినిపల్లి మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం

సైంధవ్‌గా వెంకటేష్



అగ్ర కథానాయకుడు వెంకటేష్ తన ల్యాండ్‌మార్క్ 75వ చిత్రం కోసం 'హిట్' సిరీస్‌తో విజయాల్ని అందించిన డైరెక్టర్ శైలేశ్ కొలనుతో చేతులు కలిపారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పై వెంకట్ బోయనపల్లి ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ బుధవారం టైటిల్ పోస్టర్, గ్లింప్స్ ద్వారా ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి 'సైంధవ్' అనే పవర్ ఫుల్ టైటిల్ ఖరారు చేశారు. వెంకటేష్ పవర్ ఫుల్ లుక్‌లో చేతిలో తుపాకీ పట్టుకుని టెర్రిఫిక్‌గా కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో ఒక కారు, పేలుడును కనిపిస్తోంది. టైటిల్ పోస్టర్ 'సైంధవ్'లో యాక్షన్ ఎక్కువగా ఉంటుందని, వెంకటేష్ ఇంటెన్స్ పాత్రలో నటిస్తున్నారని చెప్పకనే చెబుతోంది.

వెంకటేష్ ఒక మెడిసన్ వయాల్ ఉన్న కూల్ బాక్స్‌తో చంద్రప్రస్థ అనే ఓడరేవు ప్రాంతంలోకి ఎంటరై, అక్కడ కంటైనర్ నుంచి తుపాకీని బయటకు తీస్తాడు. చివరగా గూండాల గ్యాంగ్‌ని ఉద్దేశించి.. 'నేనిక్కడే ఉంటాన్రా... ఎక్కడికి వెళ్ళను... రమ్మను...' అంటూ హెచ్చరించడం గ్లింప్స్‌లో ప్రజెంట్ చేశారు.

గ్లింప్స్ సినిమా స్వభావం, దాని టోన్, ఇందులో వెంకటేష్ ఎలాంటి పాత్ర చేయబోతున్నారో చూపించింది. త్వరలోనే షూటింగ్‌ని ప్రారంభిస్తామని కూడా మేకర్స్ ప్రకటించారు. గ్లింప్స్ వీడియోకి అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించిన సంతోష్ నారాయణన్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు.

ఈ సినిమా నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ నుండి ప్రొడక్షన్ నెం 2.గా రానుంది. 'శ్యామ్ సింగరాయ్'తో నిర్మాణంలో విజయవంతంగా అడుగు పెట్టింది. అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునే భారీ స్థాయిలో ఈ చిత్రం రూపొందుతుంది. ఇది వెంకటేష్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా ఉండనుందని మేకర్స్ తెలిపారు.

ప్రముఖ నటీనటులు, అత్యున్నత సాంకేతిక నిపుణులు ఈ చిత్రం కోసం పని చేస్తున్నారు. ఎస్ మణికందన్ కెమెరామెన్‌గా, గ్యారీ బిహెచ్ ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్న ఈ చిత్రానికి కిషోర్ తాళ్లూరు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.